

**పేదలకు భూ పంపిణీ.. భూములపై సర్వ హక్కుల కల్పన..**

కొత్తగా భూముల అసైన్‌మెంట్ భూమి లేని దళిత,బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు.. ఇప్పటికే అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్ (LPS) భూములు పొందిన వారికి వాటిపై సర్వ హక్కులు కల్పించే భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీ.. నేడు ఏలూరు జిల్లా నూజివీడులో లాంఛనంగా అందించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి.. దళితుల ఆత్మ గౌరవం నిలబెడుతూ శ్మశాన వాటికలకు భూమి కేటాయింపు..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త





**పేదలకు భూ పంపిణీ.. భూములపై సర్వ హక్కుల కల్పన..**

20 ఏళ్లు పైబడ్డ అసైన్డ్ (DKT) భూములను, గ్రామ సర్వీసు ఇనామ్ భూములను, ఎస్సీ కార్పొరేషన్ (LPS) పంపిణీ చేసిన భూములను సెక్షన్ 22-A నుండి తొలగించి ఈ భూములను సర్వ హక్కులతో క్రయ విక్రయాలకు, రుణాలు పొందడానికి, తనఖా పెట్టుకోవడానికి, బహుమతిగా ఇవ్వడానికి, వారసత్వపు ఆస్తిగా అందించడానికి, వాళ్లకు ఆస్తిగా ఇస్తూ వెసులుబాటు కల్పించిన జగనన్న ప్రభుత్వం..



epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, , RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 287, పేజీలు : 10+4 వెల : 6.50


రెవెన్యూ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి..
భూమి లేని పేదలకు భూమిని అందిస్తూ.. భూములపై సర్వ హక్కులు కల్పిస్తూ..
పేద రైతుల చిరకాల భూ సమస్యలకు చరమ గీతం పాడుతూ..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

## రాష్ట్రవ్యాప్తంగా 20,24,709 మంది పేదలకు లబ్ధి చేకూరుస్తూ.. 35,44,866 ఎకరాల్లో

# పేదలకు భూ పంపిణీ.. భూములపై సర్వ హక్కుల కల్పన..

కొత్తగా భూముల అసైన్‌మెంట్ - భూమి లేని దళిత, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు.. ఇప్పటికే అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్ (LPS) భూములు పొందిన వారికి వాటిపై సర్వ హక్కులు కల్పించే భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీ.. నేడు ఏలూరు జిల్లా నూజివీడులో లాంఛనంగా అందించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి.. దళితుల ఆత్మ గౌరవం నిలబెడుతూ దళిత శ్మశాన వాటికలకు భూమి కేటాయింపు..

1. కొత్తగా 42,307 మంది పేదలకు 46,463 ఎకరాల అసైన్డ్ భూముల పంపిణీ..

2. గతంలో ఎన్నడూ లేని విధంగా 9,064 ఎకరాల లంక భూముల్లో 17,768 మందికి అసైన్డ్/లీజు పట్టాలు..

3. అసైన్‌మెంట్ చేసి 20 సం॥ పూర్తయిన 15,21,160 మంది రైతులకు 27,41,698 ఎకరాల అసైన్డ్ భూములపై సంపూర్ణ భూ హక్కులు..

4. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా 22-A నిషేధిత జాబితాలో చేర్చిన 1,61,584 మంది రైతులకు చెందిన 1,58,113 ఎకరాల గ్రామ సర్వీస్ ఇనామ్ భూములపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ 22-A నుండి తొలగింపు..

5. 1,563 గ్రామ సచివాలయాల పరిధిలో దళితుల శ్మశాన వాటికలకు 951 ఎకరాల భూమి కేటాయింపు..

6. ల్యాండ్ పర్చేజ్ స్కీం (LPS) క్రింద ఎస్సీ కార్పొరేషన్ పంపిణీ చేసిన 22,837 ఎకరాల భూములపై 22,346 మందికి సర్వ హక్కులు.. వాళ్ల రుణాలు మాఫీ చేస్తూ..

7. దేశంలోనే మొదటి సారిగా అనేక రకాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశ్యంతో "వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష" క్రింద వందేళ్ల తర్వాత చేపట్టిన భూముల రీ సర్వే ద్వారా 17,460 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటి వరకు రెండు విడతల్లో 4 వేల గ్రామాల్లోని 42.6 లక్షల ఎకరాల్లో రీసర్వే పూర్తి.. 17.53 లక్షల మంది రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ.. 4.8 లక్షల మ్యూటేషన్లు.. 10.21 లక్షల కొత్త ల్యాండ్ సబ్ డివిజన్ల ఏర్పాటు.. 45 వేల సరిహద్దు వివాదాల పరిష్కారం.. రీసర్వే పూర్తయిన 4 వేల గ్రామాల్లో ఆ గ్రామ సచివాలయంలోనే రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం.. ఈరోజు 2వ విడత 2 వేల గ్రామాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం..



8. 20 ఏళ్లు పైబడ్డ (2003 కంటే ముందు) అసైన్డ్ (DKT) భూములను, గ్రామ సర్వీసు ఇనామ్ భూములను, LPS క్రింద ఎస్సీ కార్పొరేషన్ పంపిణీ చేసిన భూములను అన్నింటిని సెక్షన్ 22-A నుండి తొలగించి ఈ భూములను సర్వ హక్కులతో క్రయ విక్రయాలకు, రుణాలు పొందడానికి, తనఖా పెట్టుకోవడానికి, బహుమతిగా ఇవ్వడానికి, వారసత్వపు ఆస్తిగా అందించడానికి, వాళ్లకు ఆస్తిగా ఇస్తూ వెసులుబాటు కల్పించిన జగనన్న ప్రభుత్వం..

## జగనన్న ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసిన భూ పంపిణీ, భూ హక్కు కల్పన కార్యక్రమాలు..

9. రాష్ట్రవ్యాప్తంగా 71,800 ఎకరాల భూమి సేకరించి 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేద అక్కచెల్లెమ్మలకు వారి పేర్ల మీదే 30.65 లక్షల ఇళ్ల పట్టాలు ఉచితంగా పంపిణీ.. 22 లక్షల ఇళ్ల నిర్మాణం..

10. 1,30,368 మంది గిరిజనులకు లబ్ధి చేకూరుస్తూ 2,87,710 ఎకరాల్లో అటవీ (RoFR) పట్టాలు.. 26,287 మంది గిరిజనులకు లబ్ధి చేకూరుస్తూ 39,272 ఎకరాలకు DKT పట్టాలు జారీ..

11. 2,06,315 ఎకరాల చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం ద్వారా 1,07,134 మంది రైతన్నలకు లబ్ధి..

12. 22,042 మందికి లబ్ధి చేకూరుస్తూ, గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా నిషేధిత 22-A జాబితాలో చేరిన 33,494 ఎకరాల షరతులు గల పట్టాలను నిషేధిత 22-A జాబితా నుండి తొలగించి సర్వహక్కుల కల్పన..

**జగనన్న ప్రభుత్వ విప్లవాత్మక చర్యలతో దశాబ్దాల భూ సమస్యలకు చరమగీతం - నూతన శకం ఆరంభం**

శ్రీ. ధర్మాన ప్రసాద రావు, రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "పేదలకు భూ పంపిణీ.. భూములపై సర్వ హక్కుల కల్పన" కార్యక్రమాన్ని 17 నవంబర్, 2023 నాడు ఉదయం 10 గంటలకు ఏలూరు జిల్లా నూజివీడులో ప్రారంభిస్తారు.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గురువారం జకార్తాలో వియత్నాం రక్షణమంత్రి జనరల్ ఫాన్‌వాన్ జియంగ్‌తో భేటీ అయిన భారత్ రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

# అభివృద్ధిలో ఉత్తరాంధ్ర మున్ముందుకు

≫ లందరూ ఏ మాత్రం ఏమరుపాటు వహించకుండా 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

**'చంద్రబాబు,గజపతి ఏం ఉద్ధరించారు?'**

ఓట్లు దండుకోవడం తప్ప చంద్రబాబు నాయుడు, అశోక్ గజపతి రాజు ఉత్తరాంధ్రా ప్రాంతానికి చేసిందేమీ లేదని, పాలకులుగా వాళ్ళు ఉద్ధరించింది ఏమీ లేదని విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం రాజాం నియోజకవర్గ పరిధిలో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. అంతకు మునుపు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రాలో వెనుకబడిన వర్గాలను చంద్రబాబు నాయుడు చిన్నచూపు చూశారని విమర్శించారు. క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన అశోక్ గజపతి రాజును కేంద్ర మంత్రిగా చేశారని, బీసీ సామాజిక వర్గానికి చెందిన కిమిడి మృణాళినిని మంత్రి పదవి నుంచి తొలగించి అగ్ర కులానికి చెందిన బొబ్బిలి రాజుకి కట్టబెట్టారని దుయ్యబట్టారు. కానీ జగన్ సీఎం అయ్యాక సామాజిక న్యాయాన్ని అనుసరించి ఉత్తరాంధ్రాకు చెందిన పాముల పుష్పశ్రీ వాణి, పీడిక రాజన్నదొర, ధర్మాన కృష్ణదాస్, బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు లాంటి వారిని మంత్రులుగా చేశారని మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గత పాలకులు, వారికి వత్తాసు పలికిన నాయకులు ఉత్తరాంధ్రాకు వచ్చి కబుర్లతో కాలక్షేపం చేసి పేపరు ప్రకటనలకే పరిమితమయ్యారని ఆక్షేపించారు. కానీ జగన్ సీఎం అయిన తర్వాత ఉత్తరాంధ్రా అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. విశాఖను పరిపాలనా రాజధాని చెయ్యడం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని, తద్వారా ఉపాధి అవకాశాలు పెరగాలని జగన్ సంకల్పించారన్నారు. అలాగే భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేసిన, చేస్తున్న ఘనత కూడా జగన్‌కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా ఉద్దానంలోని కిడ్నీ బాధితులను ఆదుకోవడంలోను, ఉత్తరాంధ్రాలో మూలపేట పోర్టు, గిరిజన విశ్వ విద్యాలయం, వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్న ఘనత కూడా జగన్‌కే దక్కుతుందన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారుడి ఇంటి ముంగిటకే వైసీపీ ప్రభుత్వం అందచేస్తోందన్నారు.

వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఇదే తరహాలో 2024లో జరగబోయే ఎన్నికల్లో కూడా ఆశీర్వదించి వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు రావాలని, జగన్‌ని మరోసారి సీఎం చెయ్యాలని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల పరిశీలకుడు వై.వి సుబ్బారెడ్డి విజయనగరం ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పేదలకు 7.4 లక్షల ఇళ్లు

≫ జిపిఎస్, ప్రాససింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.దాదాపు 63 లే అవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్లు వివరించారు.విశాఖలో ఇచ్చిన 1.24 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభానికి సిద్దమవుతున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ల నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సిఎం జగన్ ఆదేశించారు.అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ల్యాండ్ సర్వేని పూర్తిచేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు.సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు,సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఈ మాసాంతానికి కల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్ల పట్టాలపై స్పష్టత కోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారుసమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు కీలకంగా మురుగునీటి పారుదల వ్యవస్థ, మంచినీటి సదుపాయం.అందుబాటులో విద్యా,వైద్యవంటి సౌకర్యాలు అత్యావసరం ఏర్పాటు కావాలన్నారు. ఇటుకల తయారీ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లును వ్యయమవుతుందన్నారు. మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33, 406కోట్లు అంచనా అవుతుందన్నారు రాష్ట్రంలో పేదలకు కోర్టు కేసుల కార ణంగా ఇళ్ల స్థలాల పంపిణీ నిలిచిపోయిన చోట ప్రత్నామయ ఏర్పాట్లు యుద్ధప్రతిపాదిక ఏర్పాటు చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.వారికి నివేశన స్థలాలకోసం ప్రత్యేకంగా భూములు గుర్తించాలన్నారు. వారికి పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్లనిర్మాణం చేపట్టాలన్నారు. సిఆర్‌డిఎ పరిధిలో పేదలకు ఇళ్లు రానివ్వకూడదని కొన్ని దుష్టశక్తులు జట్టుకట్టి అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు.ఈ విషయంలోనే కాదు పేదల సంక్షేమాన్ని అందించే పథకాలకు ఇబ్బందులు కలిగించాలని చూస్తున్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ శాఖామంత్రి జోగిరమేష్,, ఎపి స్టేట్ హౌసింగ్ బోర్డు కార్పోరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి,గృహనిర్మాణశాఖ ఎస్పీసీఎస్ అజయ్‌జైన్, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదిన్,,టిడ్కో ఎండి సిహెచ్ శ్రీధర్,గనులు భూగర్భశాఖ డైరెక్టర్ వీజీ వెంకటండ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో చెలగాటమా?

≫ చేస్తు న్నాయన్నారు. కేంద్ర ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకు ఇస్తున్న 60శాతం ఫీజు ఏ లెక్క లోనూ చూపకుండా మీరే విద్యాదీవెన ఇస్తున్నట్టు చేస్తున్న ప్రచారం ప్రజల్ని మోసగించటమే అని పేర్కొన్నారు. కొత్తగా విద్యా దీవెన డబ్బులను విద్యార్థి, వాళ్ల తల్లి జాయింట్ అకౌంట్‌లో వేస్తామంటూ మెలిక పెట్టటం, విద్యార్థులను మరింత ఇబ్బందులు గురిచేసే ప్రహసనం అన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన అంటూ పేర్లు పెట్టి, విపరీతంగా ప్రచారం చేసుకోవటం తప్పించి, జరిగిన మేలు శూన్యం అన్నారు. మొండివైఖరి, ప్రచారార్భాటాలు మాని తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ పాతబకాయిలు, ప్రస్తుత విద్యాసంవత్సరం ఫీజులు చెల్లించాలని కోరుతున్నట్టు లోకేష్ సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# టిటిడిలో చోటు ఎలా ఇస్తారు?

≫ డిఫెన్స్ సర్వీసులకు వెళ్లిపోయారన్నారు. డిఫెన్స్ సర్వీసు అనగానే ధర్మారెడ్డి ఏదో పెద్ద వీరసైనికుడు అనుకోకండని, డిఫెన్స్ విభాగంలో అతని పని ఆర్మీ కంటోన్మెంట్స్ ఎక్కడుంటే అక్కడ వాటిలో పనిచేసే వారని అన్నారు. ఇదే ధర్మారెడ్డి తిరిగి జగన్ సిఎం కాగానే, రాష్ట్రంపై వాలిపోయారన్నారు..ఢిల్లీలో ఉన్న ధర్మారెడ్డిని డిప్యూటేషన్‌పై ఎపికి పంపాలని జగన్ మోడీకి లేఖరాశారన్నారు.. దానికి సమాధానంగా మోడీ ఎపిలో చాలామంది ఐఎఎస్ అధికారులుంటే ధర్మా రెడ్డి ఎందుకని ప్రశ్నించారని, దానికి జగన్‌రెడ్డి అతను మా మనిషి, మాకుకావాల్సిన మనిషి అనిచెప్పి ధర్మారెడ్డిని తీసుకొచ్చి టిటిడి విభాగంలో పెట్టారన్నారు.

**జగన్‌రెడ్డికి తాడేపల్లిలో సజ్జల ఎంతో ..తిరుపతిలో ధర్మారెడ్డి అంతే..**

ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమలలో ధర్మారెడ్డిని నియమించటం ఎంతవరకు సబబో సిఎం చెప్పాలన్నారు. ఐఎఎస్ అధికారులు పనిచేయాల్సిన స్థానంలో డిఫెన్స్‌లో పనిచేసే ధర్మారెడ్డిని నియమంచటం సాటి సివిల్ సర్వీస్ అధికారులు స్పందించరా? అని అన్నారు. తిరుపతికి చెందిన నవీన్‌రెడ్డి వెంకటేశ్వరస్వామి ఆస్తులు, భూములు కాపాడటానికి ఎన్నోసార్లు న్యాయస్థానాల్లో పోరాడారని, అలాంటి నవీన్‌రెడ్డి.. ధర్మారెడ్డి నియామకంపై ఎపి హైకోర్టులో పిల్ వేశారన్నారు. దానిపై జస్టిస్ పి.కృష్ణమోహన్ ధర్మారెడ్డి అర్హుడేనని, అతను టిటిడి అధికారిగా కొనసాగవచ్చని చెప్పారన్నారు. అదలా ఉంటే.. తిరుమల తిరుపతి దేవస్థానం అటెండర్‌గా.. జగన్‌సేవలో తరించే ఆయన తిరుపతి గుమాస్తాగా ధర్మారెడ్డి పనిచేస్తున్నారని ఆనం పేర్కొన్నారు. తాడేపల్లిలో సజ్జల ఎంతో, తిరుమలలో ధర్మారెడ్డి అంత.. అని వ్యాఖ్యానించారు.

ఢిల్లీకి చెందిన దీన్‌దయాళ్ తల్వార్ 14 సెక్షన్ల కింద ధర్మారెడ్డిపై పెట్టి కేసుల గురించి, న్యాయస్థానం ధర్మారెడ్డికి నోటీసులు ఇచ్చిన విషయం జగన్‌రెడ్డికి తెలుసా? లేదా? అని అన్నారు. అన్నీ తెలిసి అనర్హుడిని ఎలా టిటిడిలో కొనసాగిస్తారని ఆయన ప్రశ్నించారు. ధర్మారెడ్డిపై ఢిల్లీకి చెందిన దీన్‌దయాళ్ తల్వార్ ఒక కేసు పెట్టారని, ధర్మారెడ్డి తనను మోసగించారని, లంచం అడిగారని కేసు పెట్టారన్నారు.. దానిలో భాగంగా ధర్మారెడినడపై తల్వార్ 14 సెక్షన్ల కింద కేసు పెట్టటం జరిగిందని, దానిపై విచారించిన న్యాయస్థానం, ధర్మారెడ్డి తప్పుచేశాడు. అనటానికి ఆధారాలున్నాయని అతనికి తక్షణమే నోటీసులు పంపాలని ఆదేశించిందన్నారు. ఈ కేసు విచారణ జనవరిలో జరగనుందని అన్నారు. ధర్మారెడ్డిపై నమోదైన కేసులు విచారణ తేలేవరకు, తీర్పు వచ్చేదాకా ఆయన్ని టిటిడి నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తుడా సొమ్ముతో చేయాల్సిన అభివృద్ధి పనులకు టిటిడి సొమ్ము వినియోగిస్తారా అంటూ ఆనం సూటిప్రశ్న వేశారు. తనకుమారుని రాజకీయ భవిష్యత్ కోసం కరుణాకర్‌రెడ్డి, వెంకటేశ్వరస్వామి సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలనుకున్న ప్రాంతంలో భూమన అభినయ్‌రెడ్డికి భూమి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. స్కామ్‌లుచేసి, కేసుల్లో ఇరుక్కుని,కోటీశ్వరులైపోయి జగన్‌రెడ్డి మిత్రులైతే టిటిడి సభ్యులు అయిపోతారా? అంటూ నిలదీశారు. పొట్టి సారాయిరెడ్డి ఆలియాస్ ఏ2 విజయ సాయి రెడ్డి అల్లుడైన పినాక శరత్‌రెడ్డిని టిటిడి బోర్డు సభ్యుడిగాఎలా నియమించారన్నారు. ఆయన ఢిల్లీలో లిక్కర్ స్కామ్‌లో బాగా సంపాదించాడని, ఆయన్ని టిటిడి సభ్యునిగా నియమించారా? అంటూ ప్రశ్నించారు. డాక్టర్ కేతన్ దేశాయ్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో సభ్యుడిగా ఉండి అవినీతికి పాల్పడ్డారని, గతంలో రాష్ట్రపతి ప్రతిభాభారతి అతనిపైచర్యలు తీసుకున్నారని, ఆయనపై సిఐబి విచారణలు కూడ జరిగాయన్నారు. అలాంటి వ్యక్తిని జగన్ టిటిడి బోర్డు సభ్యుడిగా నియమించారన్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే తిరుమల క్షేత్రం కేంద్రంగా జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించి తప్పుచేసిన వారిని కచ్చితంగా న్యాయస్థానాల్లో నిలబెడుతుందని ఆనం తెలిపారు.

| SINGAM KUIL VIOLET THURSDAY DrawDate on:16/11/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:213 | DAY - KUIL SERIES Dr No:213 |
| 1st Prize Rs.100000/- 187654 | 1st Prize Rs.100000/- 821427 |
| 2nd Prize Rs.7000/- 91544 | 2nd Prize Rs.7000/- 55923 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18069 40830 45097 53718 68666 | 00254 17536 33881 36329 40262 |
| 71303 74927 81490 91639 99565 | 46776 52299 58525 77573 85743 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1421 2148 4429 5185 5497 7306 8387 | 1987 3175 4205 4689 5121 5155 7360 |
| 8607 9272 9285 | 7540 7720 8840 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0409 4482 6472 6557 6636 6994 8177 | 1602 1719 2350 2929 3520 4012 4283 |
| 9009 9283 9416 | 4450 5742 8585 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1327 2676 4485 5877 7416 9090 | 0196 1498 2586 4737 5993 7355 9167 |
| 0096 1483 2925 4553 5938 7515 9131 | 0266 1612 2882 4832 6121 7646 9348 |
| 0176 1743 2982 4597 6203 7695 9184 | 0310 1656 2894 4929 6171 7813 9354 |
| 0259 1781 3086 4677 6391 7777 9333 | 0520 1667 3094 4951 6285 7884 9359 |
| 0271 2013 3305 4693 6408 7865 9402 | 0629 1713 3279 5037 6306 7888 9608 |
| 0295 2063 3412 4760 6615 8095 9552 | 0789 1744 3317 5085 6377 7947 9704 |
| 0307 2065 3441 4821 6620 8127 9582 | 0973 1836 3399 5111 6508 7980 9721 |
| 0398 2167 3504 4933 6950 8456 9633 | 0975 1949 3704 5123 6585 8016 9743 |
| 0426 2223 3547 4985 7160 8491 9740 | 1104 2076 3877 5152 6590 8463 9820 |
| 0538 2319 3652 5145 7191 8495 9982 | 1108 2078 3946 5199 6599 8496 9901 |
| 0553 2331 4023 5304 7274 8533 | 1182 2126 4075 5241 6742 8860 |
| 0616 2377 4042 5442 7328 8649 | 1249 2148 4136 5247 6761 8885 |
| 0752 2432 4046 5685 7336 8814 | 1393 2185 4277 5653 6970 8925 |
| 0960 2619 4314 5845 7381 8988 | 1417 2253 4448 5944 7247 9076 |
| 1182 2628 4446 5876 7405 9006 | 1460 2306 4722 5955 7261 9090 |

| ROSA DEAR PLATINUM THURSDAY DrawDate on:16/11/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:213 | DAY - DEAR SERIES Dr No:213 |
| 1st Prize Rs.100000/- 334255 | 1st Prize Rs.100000/- 935976 |
| 2nd Prize Rs.7000/- 27145 | 2nd Prize Rs.7000/- 46249 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04556 11314 28947 31375 33169 | 00468 10332 11438 23810 43420 |
| 42233 83222 90278 93035 97891 | 45904 51538 62823 77458 91452 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0985 2214 2615 3634 4430 6590 7473 | 0475 2743 3484 5140 5893 6896 8131 |
| 7775 7958 8228 | 8269 9069 9515 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0365 2111 2834 3579 5570 6550 6875 | 1188 1437 2250 2874 3447 6387 6535 |
| 7650 8513 9487 | 6866 8429 9150 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0078 1626 2888 4106 5988 7550 9091 | 0013 1371 3295 4182 5316 6804 8539 |
| 0098 1806 2966 4228 5992 7608 9119 | 0082 1781 3591 4214 5336 7000 8651 |
| 0260 1886 2990 4280 6044 7705 9126 | 0093 1879 3618 4246 5378 7301 8795 |
| 0422 1985 3310 4410 6063 7717 9268 | 0334 1932 3651 4262 5401 7330 8965 |
| 0607 2035 3338 4598 6208 8031 9521 | 0530 2251 3729 4412 5411 7560 9471 |
| 0640 2158 3356 4738 6405 8164 9605 | 0599 2254 3753 4461 5619 7659 9575 |
| 0662 2198 3374 4950 6547 8237 9695 | 0651 2262 3815 4495 6032 7662 9723 |
| 0695 2324 3379 5085 6697 8489 9803 | 0764 2330 3884 4523 6168 7706 9800 |
| 0703 2412 3464 5448 6860 8639 9907 | 0781 2696 3979 4585 6334 7850 9953 |
| 0977 2430 3588 5488 7050 8813 9928 | 0857 2734 3993 4680 6393 8064 9974 |
| 1340 2433 3595 5571 7150 8884 | 0956 2875 4095 4782 6508 8078 |
| 1380 2513 3663 5682 7186 8913 | 1138 2987 4116 4823 6513 8205 |
| 1424 2680 3868 5686 7307 8925 | 1148 3197 4139 5167 6648 8218 |
| 1474 2732 3870 5893 7311 9005 | 1218 3271 4174 5269 6703 8383 |
| 1490 2785 4008 5982 7373 9016 | 1278 3273 4178 5278 6793 8478 |

| THANGAM VAIRAM GAME THURSDAY DrawDate on:16/11/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:213 | DAY - VAIRAM SERIES Dr No:72 |
| 1st Prize Rs.100000/- 323343 | 1st Prize Rs.50000/- 532780 |
| 2nd Prize Rs.7000/- 60456 | 2nd Prize Rs.7000/- 81263 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04095 12884 41672 52310 63784 | 22143 31188 32228 43901 58334 |
| 77796 80813 89292 93858 97761 | 61801 64059 72812 85396 98916 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0874 0904 1928 2296 3056 3768 4033 | 0095 0816 1524 1777 1895 2418 2464 |
| 7091 7762 9165 | 3740 3890 9465 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0120 1851 4193 5690 5983 6003 6152 | 0370 2303 2959 6122 6377 6850 7077 |
| 7297 7337 9266 | 7579 7733 8925 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0346 1703 3523 4982 6570 7493 8565 | 0030 1562 3105 4949 6045 7812 9123 |
| 0414 1906 3625 5033 6624 7699 8685 | 0131 1601 3120 5002 6179 7830 9242 |
| 0519 1907 3704 5049 6635 7712 8761 | 0281 1636 3185 5015 6296 7865 9260 |
| 0683 1923 3747 5153 6663 7862 8777 | 0345 1722 3388 5016 6437 7924 9419 |
| 0769 1987 3879 5592 6701 7871 9168 | 0357 1973 3523 5063 6557 7973 9583 |
| 0775 2257 3895 5657 6756 7897 9545 | 0415 2012 3741 5105 6686 8091 9669 |
| 0795 2732 3901 5937 6822 7910 9873 | 0663 2025 3873 5198 6962 8098 9715 |
| 0806 2762 3946 6005 6941 7916 9897 | 1046 2136 4228 5246 7020 8164 9726 |
| 0905 2835 4019 6059 7001 7980 9936 | 1053 2343 4268 5335 7242 8471 9966 |
| 0920 3032 4023 6183 7004 8072 9960 | 1232 2384 4441 5429 7426 8571 9991 |
| 1092 3184 4293 6195 7097 8092 | 1241 2517 4479 5521 7554 8623 |
| 1254 3216 4406 6228 7132 8096 | 1272 2551 4683 5551 7567 8641 |
| 1386 3238 4668 6232 7284 8280 | 1293 2658 4831 5813 7619 8677 |
| 1409 3381 4683 6236 7419 8298 | 1391 2722 4855 5970 7671 8842 |
| 1612 3426 4787 6431 7470 8318 | 1561 3045 4911 6035 7723 8944 |

| NALLANERAM MANI GAME THURSDAY DrawDate on:16/11/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:213 | DAY - MANI SERIES Dr No:72 |
| 1st Prize Rs.50000/- 612609 | 1st Prize Rs.50000/- 379389 |
| 2nd Prize Rs.7000/- 32525 | 2nd Prize Rs.7000/- 27430 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07284 10882 22139 26788 35542 | 02914 08906 19650 36923 38506 |
| 37143 40545 50540 52813 75699 | 40201 80784 81673 87304 90385 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0876 1549 2069 4448 4630 5431 6164 | 0798 1308 1627 2270 2333 2471 2535 |
| 7217 8900 9694 | 4912 8682 8864 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 4552 5132 5330 5352 7008 7222 7316 | 0121 0828 1211 3635 3779 5196 5325 |
| 7465 8378 9205 | 5838 6691 9691 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0431 1155 2547 3878 5928 7751 9105 | 0038 0961 2384 3553 5158 7292 8747 |
| 0499 1312 2572 3949 6298 7756 9139 | 0088 1058 2395 3980 5203 7798 8851 |
| 0551 1367 2582 4018 6361 7962 9274 | 0182 1102 2423 3991 5324 7821 8960 |
| 0563 1487 2610 4025 6430 7987 9410 | 0262 1295 2474 4029 5371 7863 9162 |
| 0630 1737 2663 4304 6453 8206 9425 | 0386 1333 2614 4123 5399 8015 9293 |
| 0652 1847 2705 4516 6598 8239 9449 | 0425 1424 2786 4126 5587 8120 9321 |
| 0815 1910 2864 4761 6734 8368 9541 | 0442 1445 3007 4231 5962 8314 9484 |
| 0826 1947 3035 4902 6929 8419 9601 | 0499 1711 3072 4467 6024 8373 9547 |
| 0844 1978 3077 4919 6950 8449 9857 | 0507 1745 3143 4698 6035 8421 9554 |
| 0861 2040 3329 4955 7127 8462 9994 | 0644 1826 3146 4783 6330 8495 9871 |
| 0867 2105 3344 5023 7313 8532 | 0656 1898 3176 4851 6341 8527 |
| 0874 2155 3401 5106 7472 8859 | 0658 1944 3187 4877 6780 8542 |
| 0933 2179 3415 5344 7494 8887 | 0735 2121 3267 4908 7035 8560 |
| 1041 2210 3726 5375 7538 8936 | 0919 2240 3440 4976 7046 8584 |
| 1137 2301 3842 5744 7717 9012 | 0952 2370 3518 5156 7258 8603 |

| KUMARAN VISHNU FIRE THURSDAY DrawDate on:16/11/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:213 | DAY - VISHNU SERIES Dr No:213 |
| 1st Prize Rs.50000/- 265956 | 1st Prize Rs.50000/- 552131 |
| 2nd Prize Rs.7000/- 44441 | 2nd Prize Rs.7000/- 73525 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18821 24264 29635 54151 57475 | 02381 07538 27188 30091 65134 |
| 60254 66244 80332 81556 94238 | 66596 72314 76565 85735 89864 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1382 2319 2446 4907 5903 6248 6317 | 0548 0801 0821 1493 3160 3574 3585 |
| 6866 7193 9377 | 4934 7666 7689 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0052 0096 1052 2001 3323 3519 5657 | 0363 1203 2967 5453 5806 6505 7635 |
| 8076 8147 8748 | 8916 9399 9945 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 2179 3039 4433 6173 7600 9007 | 0010 1675 3866 5441 6647 8066 9052 |
| 0088 2182 3278 4546 6175 7624 9109 | 0121 1975 3894 5531 6775 8134 9125 |
| 0201 2332 3299 4677 6382 7787 9390 | 0160 2092 4114 5568 6781 8186 9151 |
| 0240 2348 3381 4874 6466 7880 9444 | 0198 2209 4168 5581 6865 8301 9257 |
| 0423 2384 3400 4936 6583 8149 9632 | 0276 2358 4207 5709 6960 8302 9272 |
| 0503 2439 3565 5057 6626 8302 9643 | 0318 2570 4335 5818 6999 8337 9281 |
| 0770 2445 3592 5075 6890 8470 9657 | 0492 2703 4476 5837 7181 8444 9429 |
| 0919 2453 3595 5101 6966 8573 9773 | 0645 2806 4617 6022 7190 8474 9720 |
| 0949 2494 3695 5180 6996 8598 9871 | 0841 3171 4692 6101 7257 8546 9896 |
| 1114 2523 3724 5343 7169 8677 9918 | 0886 3304 4717 6130 7429 8608 9922 |
| 1228 2646 3766 5457 7323 8679 | 1043 3560 4751 6205 7477 8693 |
| 1409 2668 3779 5728 7328 8737 | 1104 3571 4814 6331 7508 8730 |
| 1525 2685 3889 5837 7354 8791 | 1374 3595 4857 6435 7798 8843 |
| 1940 2988 4049 6117 7386 8885 | 1413 3610 5059 6593 7999 8861 |
| 1982 3000 4303 6172 7455 8894 | 1422 3619 5417 6636 8036 8866 |

| SWARNALAXMI LION SILVER THURSDAY DrawDate on:16/11/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:213 | DAY - LION SERIES Dr No:72 |
| 1st Prize Rs.50000/- 468357 | 1st Prize Rs.50000/- 178854 |
| 2nd Prize Rs.7000/- 35192 | 2nd Prize Rs.7000/- 89671 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12951 23459 38496 41794 53728 | 15846 25357 39956 45690 46204 |
| 63647 69235 74924 97495 99789 | 56912 61485 75932 84623 96747 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1109 1454 1583 2343 3026 4000 4499 | 0590 1226 1492 4560 5258 5379 6859 |
| 4739 6157 8206 | 9399 9500 9999 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0423 1131 2244 4517 4931 5285 6441 | 0392 2774 2897 4249 5957 6458 8824 |
| 6928 7380 9600 | 9214 9574 9622 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1440 3105 4849 5957 7076 8644 | 0258 1950 3677 5057 6185 7647 9100 |
| 0037 1462 3150 5060 6136 7351 8846 | 0373 2046 3695 5402 6357 7668 9132 |
| 0126 1529 3395 5183 6212 7533 8891 | 0378 2059 3700 5442 6660 7732 9146 |
| 0186 1561 3514 5242 6264 7559 8892 | 0527 2121 3970 5448 6672 7909 9240 |
| 0199 1602 3550 5251 6437 7560 8898 | 0628 2131 4074 5589 6680 8131 9291 |
| 0400 1676 3577 5403 6528 7589 9018 | 0734 2158 4200 5625 6750 8295 9373 |
| 0406 1897 3601 5449 6559 7857 9359 | 0816 2205 4403 5639 6782 8398 9529 |
| 0754 2051 3781 5480 6594 7880 9737 | 0819 2428 4471 5714 6886 8494 9550 |
| 0953 2092 3953 5785 6721 7975 9742 | 1001 2437 4477 5749 7026 8569 9794 |
| 0962 2269 3998 5792 6866 7993 9766 | 1198 2661 4727 5799 7178 8588 9992 |
| 1037 2416 4197 5812 6874 8023 | 1221 2665 4810 5803 7213 8596 |
| 1082 2767 4379 5837 6919 8038 | 1408 3063 4891 5815 7422 8652 |
| 1101 2966 4411 5879 6948 8574 | 1653 3319 4957 5910 7423 8918 |
| 1320 3025 4456 5930 6964 8601 | 1775 3420 4979 6026 7448 8959 |
| 1397 3032 4669 5932 6965 8614 | 1937 3648 4982 6122 7454 9079 |




గురువారం న్యూఢిల్లీలో 'కాగ్' నిర్వహించిన ఆడిట్ దివస్‌లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# ప్రక్రియకు శ్రీకారం

≫ నిధ్యం ఎలా ఉన్నది అనేది తెలుసుకునేందుకు కులగణనను చేపట్టడం జరిగిందన్నారు. 1872 సంవత్సరంలో మొట్ట మొదటిసారిగా కులగణన ప్రక్రియ ఆరంభమై 1901లో ఊపు వచ్చి కులగణన జరిగిందన్నారు. తదుపరి స్వాతంత్ర్యం అనంతరం 1951 నుండి ప్రతీ సంవత్సరం జనాభా గణన జరుగుతోందని దీనిలో ఎస్సీ,ఎస్టీలు తప్ప మిగిలిన కులాల గణన జరగలేదని ఉద్యమాలు జరిపారన్నారు. కులగణన ప్రక్రియ జరగడం లేదనే ఉద్దేశం కులాల వారీగా అభిమతాన్ని తెలుసుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ చారిత్రాత్మక ప్రక్రియకు శ్రీకారం చుట్టి శాసనసభలో తీర్మానించారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కులగణన ప్రస్తావన వచ్చిందని ఈ సందర్భంగా మంత్రివర్యులు గుర్తు చేశారు. ఈ గణనకై బిసి, ఎస్సీ మైనారిటీ ఎస్టీ ముఖ్య కార్యదర్సులతో కమిటీని నియమించారన్నారు.

సామాన్యుడు సంపన్నుడు సమానంగా జీవించాలని ఆనాడు అంబేద్కర్ ఆశించారన్నారు. ఇటీవల పైలెట్ ప్రాజెక్టు మూడు గ్రామ వార్డులు రెండు వార్డు సచివాలయాల్లో నిర్వహించి ప్ర క్రియను నిశితంగా పరిశీలించారన్నారు. వెనుక బడిన తరగతుల కులాలకు ప్రాతినిధ్యం ఎస్సీ, ఎస్టీలు మాదిరిగా ఉండాలని సంకల్పించి జీవన స్థితిని మార్చడానికి ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకు ఈ సర్వే ఉపకరిస్తుందని తెలిపారు. ఈ సర్వే ఆధారంగా ఆయా కులాల అభ్యున్నతికై జనాభా ప్రాతిపదికన సంఘ నాయకుల సూచ నలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర వ్యాప్త ంగా ఈ ప్రక్రియకు సంబంధించి 5 చోట్ల ప్రాంతీయ సదస్సులు నిర్వహించి అనుభవజ్ఞులు కుల పెద్దలు నాయకుల అభిప్రాయాలను క్రోడికరించడం జరుగుతుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
చవితి ఉ.11.03, పూర్వాషాఢ రా.1.17,
వ.ఉ.11.29-1.01,
దు.ఉ.8.29-9.13
2) మ.12.14-1.00, విశాఖ కార్తె
శుభసమయం ఉ.9.30-10.10
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

# బహిరంగ చర్చకు సిద్ధం

≫ ఇఒగా తనకు అర్హత లేదని ఆనం ఆరోపణలు చేశారన్నారు. టిటిడి ఇఒగా తన నియామకంపై హైకోర్టులో పిల్ దాఖలుచేస్తే దాన్ని న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తుచేశారు. 2014లో ఢిల్లీ కంటోన్మెంట్ డిఫెన్స్ సిఇఒగా ఉన్నపుడు అక్రమ కట్టడాలు పై చట్టపరంగా చర్యలు తీసుకున్నామని, 2020లో వాళ్లు కోర్టులో ప్రైవేట్ కేసు వేస్తే దానికి సంబంధించి సమన్లు గత ఏడాది జారీచేశారన్నారు. సమన్లు స్క్వాష్ చేయాలని కోర్టులో కేసు వేస్తే దానిపై స్టే విధించారని తెలిపారు. దేవాదాయశాఖ చట్టం 107వ సెక్షన్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో టిటిడి ఇఒగా నియమితులవ్వడానికి జిల్లా కలెక్టర్ లేదా సమాన హోదాలో పనిచేసి ఉండాలని అంటున్నారని, అయితే 1991 బ్యాచ్‌కు చెందిన తాను ప్రిన్సిపల్ సెక్రటరీ హోదా కంటే ఎక్కువ హోదాలో ఉన్న పోస్టులో బాధ్యతలు నిర్వర్తించానని వెల్లడించారు. కలెక్టర్ కంటే ఎక్కువ హోదా అని వివరించారు. తాను టిటిడిలో అవినీతికి పాల్పడుతున్నానని ఆరోపణలు చేస్తున్నారని, అయితే టిటిడిలో తాను బాధ్యతలు చేపట్టిన తరువాత గత నాలుగన్నరేళ్లలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు ద్వారా 4,800 కోట్లు, బంగారం 3,885కిలోల డిపాజిట్లు, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 1,021కోట్లు నిధులు జమఅయ్యాయన్నారు. ఇప్పటి వరకు 550 ఆలయాలు నిర్మించామన్నారు. 3వేలకు పైగా ఆలయాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 176 పురాతన ఆలయాల జీర్ణోద్ధారణ చేపట్టామని వివరించారు. దాతల సహకారంతో తిరుపతిలో 175కోట్ల రూపాయలతో చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి, 140కోట్ల రూపాయలతో తిరుమలలో ఎస్వీమ్యూజియం అభివృద్ధి, 274కోట్లతో స్విమ్స్‌లో 1,200 పడకల ఆస్పత్రిగా అభివృద్ధిచేస్తున్నామని స్పష్టం చేశారు. 197కోట్లతో నాలుగేళ్లలో దశలవారీగా మొత్తం భవనాలను ఆధునీకరిస్తామని చెప్పారు. ఎస్వీబిసిని ప్రజల్లోకి తీసుకెళ్లాని, భక్తులు స్వచ్ఛందంగా 50కోట్లు రూపాయలకు పైగా విరాళాలందించారని ఇఒ చెప్పారు. కేవలం రాజకీయాల సంచలనాల కోసం నిజాయితీ అధికారులపై ఆరోపణలు చేయడం మంచి సంప్రదాయం కాదన్నారు. నిజాయితీ కలిగిన అధికారినని గర్వంగా చెబుతున్నానని, అయితే తనపై చేసిన ఆరోపణలకు ఆనం వెంకటరమణారెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని ఇఒ ధర్మారెడ్డి సవాల్ విసిరారు. అనంతరం గత నాలుగన్నరేళ్లలో టిటిడిలో చేపట్టిన అభివృద్ధి, నిధులు డిపాజిట్లుపై పారదర్శక పాలనపై వివరాలు మీడియాకు తెలియజేశారు.

# హైకోర్టు తీర్పు రిజర్వు

≫ పాటి శ్రీనివాస్‌లు సిఐడి న్యాయవాదికి కౌంటర్ వాదనలు చేసారు. మధ్యంతర.పూర్తి స్థాయి బెయిల్‌కు సంబంధించి పలు అంశాలు న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎన్నికలకు ముందు ఉద్దేశపూర్వకంగా చంద్రబాబును అరెస్ట్ చేసారన్నారు.బెయిల్‌పై విచారణ జరుగుతున్న సందర్భంలో కేసు మూలాల్లోకి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.ఈ కేసుకు సంబంధించి 2018 నుంచి విచారణ జరుగుతుందని సిఐడి తెలిపింద న్నారు. అదే నిజమైతే ఇప్పుడు ఇంత హడావిడిగా ఎందుకు విచారణ చేయాల్సివచ్చిందని ప్రశ్నించారు.కోర్టులో ఇరుపక్షాలు విన్న తరువాత న్యాయమూర్తి ఇక ఆర్గ్యుమెంట్స్ పూర్తయినట్లు స్పష్టం చేసారు.ఈ కేసులో తీర్పు రిజర్వు చేసామని న్యాయమూర్తి ప్రకటించారు.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు నిందితునిగా ఉన్నారు.ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు విజయవాడ ఎసిబి కోర్టు నిరాకరించింది.అనంతర పరిస్థితుల్లో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కంటి శస్త్రచికిత్సతో పాటు,ఇతర అనారోగ్య సమస్యల దృష్ట్యా ఆయనకు హైకోర్టు ఇటీవల మధ్యంతర బెయిల్ ఇచ్చింది.ఈ బెయిల్ గడువు ఈ నెల 24తో ముగియనుంది.దీంతో ఆయన తరుపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. ప్రస్తుతం చంద్రబాబు హైదారాబాద్‌లోని తన నివాసగృహంలో ఉన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఆనందోత్సాహాలతో కాలాన్ని గడుపుతారు. కరస్పాండెన్స్ విషయంలో జాగ్రత్తలు అవసరం.

**వృషభం:** కొద్దిపాటి పెట్టుబడితో అధిక లాభాలు కలిగే తాత్కాలిక వ్యాపారాలపైన దృష్టిని సారిస్తారు.

**మిథునం:** విధానపరమైన ముఖ్యవిషయాలలో రాజీ ధోరణిని కనబరుస్తారు.

**కర్కాటకం:** ఒకానొక సందర్భంలో మంచికి పోయి చెడ్డవారవుతారు. రావలసిన ధనం చేతికందుతుంది.

**సింహం:** ఆదాయ వ్యయాలలో సమతుల్యతను సాధిస్తారు. ఋణభారాన్ని దించుకోగలుగుతారు.

**కన్య:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో మార్పులు, చేర్పులు ఉండవు. వివాదాల జోలికి పోరు.

**తుల:** వైరివర్గాన్ని ఇరకాటంలో పెట్టగలుగుతారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు ఆకర్షిస్తాయి.

**వృశ్చికం:** శుభకార్య ప్రసంగాలను, చర్చలను సాగిస్తారు. పార్ట్‌టైం జాబ్ వర్కులు లభిస్తాయి.

**ధనుస్సు:** మీ పేరుమీద చేసే వ్యాపారాలు మధ్యస్తంగా ఉంటాయి. ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం.

**మకరం:** మార్పురాని వ్యక్తులలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తారు. ఇచ్చిన మాటను నిలుపుకుంటారు.

**కుంభం:** మీరు ఊహించిన విధంగానే నేడు కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**మీనం:** వ్యవహారాలలో స్పష్టత ఏర్పడుతుంది. స్వయం నిర్ణయాలకు ప్రాముఖ్యతనిచ్చి లాభపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-11Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:43 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 287, పేజీలు : 10+4 వెల : 6.50



## ఫైనల్‌కు భారత్-ఆసీస్

వరల్డ్‌కప్ రెండో సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియా విజయం

3 వికెట్ల తేడాతో ఫైనల్‌కు చేరిన ఆసీస్

- 'ఆట'లో

# పేదలకు 7.4 లక్షల ఇళ్లు

● ఇప్పటికే మహిళా లబ్ధిదారులకు అప్పగింత ● వచ్చే ఫిబ్రవరికి మరో 5 లక్షలు నిర్మాణం
● పావలా వడ్డీ రుణాలు మంజూరు ● ప్రభుత్వం ఇచ్చిన ఆస్తిని కాపాడుకోవాలి: సిఎం జగన్



**విజయవాడ, నవంబరు 16, ప్రభాతవార్తప్రతినిధి:.** రాష్ట్రంలో పేద ప్రజలకు చేసిన వాగ్దానానికి అనుగుణంగా ఇప్పటికే మొదటి విడుతలో ఇస్తామన్న ఇళ్లలో భాగంగా 7.43 లక్షల మందికి గృహాలను మహిళా లబ్దిదారులకు అందజేసామన్నారు. జనవరి మాసాంతానికిగాని, ఫిబ్రవరి నెల మొదటి వారం నాటికి మరో 5లక్షలు పూర్తి చేసి ఇస్తామన్నారు. రాష్ట్రంలో నిర్మాణ దశ చివరకు చేరుకున్న ఇళ్లు కాక, మరో మూడు లక్షల వరకు గృహాలు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. వారికి సాధ్యమైతే నిర్దిష్ట వ్యవధిలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందిస్తామన్నారు, ఇళ్ల నిర్మాణ పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్ గృహనిర్మాణ శాఖపై సమీక్షను నిర్వహించారు. జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు, జగనన్న ఇళ్ల నిర్మాణం, టీడ్కో ఇళ్లపై ఆయన అధికారులను వివిధంశాలపై సమాచారాన్ని తీసుకున్నారు. ఆ అంశాల్లో అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు. అధికారులు అందించిన నివేదికలను అనుసరించి ఆయన ఇళ్ళ నిర్మాణంపై మాట్లాడుతూ ఒక రాష్ట్ర చరిత్రలో ఒక పర్యాయంగా ఇన్ని ఇళ్ల నిర్మాణం చేసి అందించడం రికార్డు అన్నారు.

ఇప్పటి వరకు ఇళ్ల నిర్మాణం కోసం 12,72,143 మంది అక్కచెల్లెమ్మలకు పావలా వడ్డీకే రూ. 36వేల చొప్పున రుణాలను అందించామన్నారు. రూ. 4, 483 కోట్ల రుణాలు అక్కచెల్లెమ్మలు అందుకున్నాం న్నారు. వారందరికి పావలా వడ్డీ రుణాలపై చెల్లించాల్సిన మిగిలిన వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరించనుందన్నారు. ఇప్పటి వరకు తీసుకున్న రుణాలపై వడ్డీ డబ్బు విడుదలకు సన్నద్ధం కావాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు. జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను, అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం, పారిశుధ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిఎం జగన్ అన్నారు. ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు. కాలనీలంటే ఇళ్ల సుముహంగా ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్లుగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు. ఇవి ముమ్ముందు గ్రామాలు, నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందే దిశలో చర్యలుండాలన్నారు. ప్రతి కాలనీలో విద్యాసంస్థ. విలేజీ క్లినిక్, బస్‌బేలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు. ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి ≫2

'స్కిల్' కేసు: చంద్రబాబు పిటిషన్‌పై

# హైకోర్టు తీర్పు రిజర్వు



## బెయిలు పిటిషన్‌పై వాదనలు పూర్తి

**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం వాదనలు ముగిసాయి. ఆ వెంటనే ఈ కేసులో తీర్పును రిజర్వు చేసినట్లు హైకోర్టు ధర్మాసనం ప్రకటించింది. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌లో నిన్న వాదనలు విన్న తరువాత విచారణను ఈరోజుకు వాయిదా వేసింది. అంతకు ముందు చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపై హైకోర్టుకు ఆయన న్యాయవాదులు వైద్యుల నివేదిక అందించారు. ఈ నివేదికలో చంద్రబాబు గుండె విస్తరించదనే సమాచారంతో పాటు, ఇతర ఆరోగ్య సమస్యలపై పలు సూచనలు చేసింది. ఈ నేపథ్యంలో నేడు ఈ కేసు విచారణ సందర్భంగా సిఐడి తరపున అదనపు అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చంద్రబాబు ఆరోగ్యంపై వైద్యులు ఇచ్చిన నివేదికలపై అనుమానాలను వ్యక్తం చేసారు. వైద్య నివేదికలోని అంశాలను బట్టి పరిశీలిస్తే చంద్రబాబు ఆరోగ్య స్థితిపై అసంబద్ధత కన్పిస్తోందన్నారు.

ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అనుమానిత వ్యాధులుంటే చికిత్సలకు సూచించాలి గాని అందుకు భిన్నమైన వెసులుబాటును వైద్యులు కల్పించాలని ప్రయత్నించడమేమిటని వాధించారు. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్ధలూథ్రా, మాజీ ఏజీ దమ్మాల ≫2





గురువారం విజయనగరం జిల్లా రాజాంలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగసభలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు. సభకు హాజరైన అశేష ప్రజానీకం

# అభివృద్ధిలో ఉత్తరాంధ్ర ముమ్మందుకు

గత నాలుగేళ్లుగా నిరంతర కృషిచేస్తున్న సిఎం జగన్

బిసి, ఎస్సీ, ఎస్టీలకు ఎన్నో వినూత్న పథకాలు

విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**రాజాం (విజయనగరం జిల్లా), నవంబరు 16 ప్రభాతవార్త:** రాజాం నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా గురువారం స్థానిక శాసనసభ్యులు కంబాల జోగులు అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో ఉత్తరాంధ్ర జిల్లాలో గల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గంలో గల ప్రజలు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ప్రసంగిస్తూ ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచించి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ విద్య, వైద్యం మరియు పారిశ్రామికంగా అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం 50శాతం రిజర్వేషన్ కల్పించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారి స్థితిగతులను మెరుగుపర్చడానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా చేయూతనందిస్తున్న జగనన్న ప్రభుత్వం అని అన్నారు. రాజాం నియోజకవర్గ ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మరియు స్థానిక శాసనసభ్యుడు కంబాల జోగులకు అండగా నిలవాలని కోరుతూ 2024 ఎన్నికల్లో 175 నియోజవర్గాలలో గెలుపూ లక్ష్యంగా ప్రతి ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలన్నీ ఏకమై పచ్చ మీడియా ద్వారా దృశ్య ప్రచారాలకు తెర లేపుతాయని వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనాఉందని ప్రజ ≫2

# ఫీజులు బకాయి పెట్టి విద్యార్థులతో చెలగాటమా?

రూ. 1,650 కోట్లు తక్షణమే విడుదల చేయాలి

పరీక్షలు నిర్వహించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కళాశాలలు

సిఎం జగన్‌కు నారా లోకేష్ బహిరంగ లేఖ



**అమరావతి, నవంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.1650 కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ టిడిపి జాతీయ ప్రధాన ప్రధానకార్యదర్శి నారా లోకేష్ సిఎం జగన్‌కు బహిరంగ లేఖ రాశారు. లేఖ సారాంశం ఇలా ఉంది.. విద్యాసంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవటంతో వారి భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.1650కోట్లు పెండింగ్‌లో ఉంచటంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలు రాయనీయటం లేదన్నారు. చదువు పూర్తయిన విద్యార్థులకు మార్కుల లిస్టులు, ఇతర సర్టిఫికెట్ల జారీని నిలిపి వేశాయన్నారు. పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలకు మార్కుల లిస్టులు, ఇతర సర్టిఫికెట్లు లేకా నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులకు పరీక్షలకు దూరం అవుతున్నారన్నారు. లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలు దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలన్నారు. 2020-21 బకాయి రూ.600 కోట్లను చెల్లించేది లేదని తేల్చేసిన మీ సర్కారు, 2022-23లో నాలుగో టర్మ్ ఫీజులు రూ.600 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు.

నాలుగేళ్లుగా పిజి కోర్సుల బకాయిలు రూ.450 కోట్లు పెండింగ్‌లో ఉందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పిజి కోర్సులకు ఫీజులుచెల్లించగా, మీరువచ్చాక నిలిపేశారని తెలిపారు. విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న మీరు ఈనాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాది సకాలంలో విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ చేయలేదన్నారు. ఫీజులు చెల్లించాలనంటూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలోఉన్నారని పేర్కొన్నారు.. ఫీజులుకట్టలేదని కొన్నికాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి ≫2



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి వేణుగోపాల కృష్ణ

# కులగణనతో చరిత్రాత్మక ప్రక్రియకు శ్రీకారం

పదేళ్లకోసారి జరిపిస్తాం: మంత్రి చెల్లుబోయిన వేణు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 16, ప్రభాతవార్త:** జనాభా గణన మాదిరిగానే కుల గణన కూడా 10 సంవత్సరాలకు ఒకసారి జరగాలని ముఖ్యమంత్రి సంకల్పించి కులగణనకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర వెనుకబడిన తరగతులు సమాచార పౌర సంబంధాలు సినిమాటో గ్రఫీ మంత్రి సిహెచ్ వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో మంత్రి పాత్రికేయులతోమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా5600 పైచిలుకు వరకు కులాలు, ఉపకులాలు ఉన్నాయని, కులాల ఆకాంక్ష మేరకు వారికి ప్రాతి ≫2

# ధర్మారెడ్డికి టిటిడిలో చోటు ఎలా ఇస్తారు?

ఢిల్లీకి చెందిన దీనదయాళ్ తల్వార్ 14 సెక్షన్ల కింద కేసులు

జనవరిలో కేసు విచారణ, తేలేదాకా టిటిడినుంచి తప్పించాలి

అనర్హుడిని టిటిడిలో ఎలా కొనసాగిస్తారు?

మీడియాతో టిడిపి అగ్రనేత ఆనం వెంకట రమణా రెడ్డి



ఆనం వెంకట రమణారెడ్డి

**అమరావతి, నవంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** పరమ పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి, ధర్మారెడ్డి కలిసి తమ వ్యాపార దోపిడీ కేంద్రంగా మార్చారని టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ధ్వజమెత్తారు. తిరుమల ఇఒ ధర్మారెడ్డిని ఇటీవలే సిఎం ఎఫ్ఎసి (ఫుల్ అడిషనల్ చార్జి) ధర్మారెడ్డిగా మార్చారన్నారు. ఢిల్లీలో ఇండియన్ డిఫెన్స్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ధర్మారెడ్డిని, జగన్‌రెడ్డి ఏరికోరి రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. అసలు ఆయనకు టిటిడి అధికారిగా పనిచేసే అర్హతా ఉందా? అని ఆనం ప్రశ్నించారు. గురువారం టిడిపి జాతీయ కార్యాయలంలో ఆనం మీడియాతో మాట్లాడారు.. గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి సిఎం అయ్యాక, ధర్మారెడ్డిని తీసుకొచ్చి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో నియమించారన్నారు.. అది మొదలు రాజశేఖర్‌రెడ్డి బతికున్నంత వరకు ఆయన అక్కడే కొనసాగారన్నారు. రాజశేఖర్‌రెడ్డి మృతి చెందిన సంవత్సరానికి ధర్మారెడ్డి తిరిగి ≫2



# ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం

టిటిడిని ఎంతో అభివృద్ధి చేశా..

దేవుని చెంత నిజాయితీగా విధులు

మచ్చలేని నాలుగేళ్ల పాలన

- టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంలో నిజాయితీ అధికారిగా సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిపై తెలుగుదేశంపార్టీ అధికారప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి చేసిన తీవ్ర ఆరోపణల్ని ఇఒ ఖండించారు. నిజాయితీగా పనిచేసే అధికారులపై రాజకీయాల కోసం ఆరోపణలు చేయడం మంచిదికాదన్నారు. అవాస్తవాలతో వ్యక్తిగత ఆరోపణలు చేయడం బాధాకరమని, వాస్తవాలు తెలుసుకుని ఉంటే బాగుండేదని అన్నారు. తనపై ఆనం చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధమని ధర్మారెడ్డి సవాల్ విసిరారు. గురువారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిటిడి నేత ఆనం వెంకట రమణారెడ్డి ధర్మారెడ్డిపైచేసిన పలు ఆరోపణలపై తీవ్రంగా ఖండించారు. తనపై 14 సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదైందని, ≫2

# రాజధాని రైతుల కౌలు చెల్లింపుపై హైకోర్టు తీర్పు రిజర్వు

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు సకాలంలో కౌలు చెల్లించకపోవడంపై దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. రైతుల తరపున సీనియర్ న్యాయవాది మురళీధర్ వాదనలు వినిపించారు. అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య, రాజధాని రైతు పరిరక్షణ సమితి పిటిషన్లు దాఖలు చేసాయి. ఇరు వైపులా వాదనలు పూర్తి రాజధాని పూర్తి కావడంతో న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేసారు. రైతుల సొసైటీల పేరుతో పిటిషన్లు దాఖలు చేయడంపై సీఆర్డీఏ తరపు న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేసారు. రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన చిన్న, సహకార రైతుల సంఖ్య, వివరాలను రైతుల తరపు న్యాయవాదిని న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. 28,720మంది రైతులు 34,396. 96 ఎకరాలు ఇచ్చారని న్యాయవాది తెలిపారు.

**ప్రభుత్వ జీవోలు అంత గోప్యంగా ఉంచాల్సిన అవసరమేంటీ**

ప్రభుత్వ జీవోలపై గోప్యతపై హైకోర్టులో పలువురు పిటిషన్లు దాఖలు చేసారు. పిటిషన్లుప విచారణ జరపాలని న్యాయవాదులు ఉమేష్ చంద్ర. అంబటి సుధాకర్, బాలాజీ, శ్రీక్షాంత్‌లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. 2021లో వేసిన పిటిషన్‌పై ఇంకా విచారణ జరుగుతోందని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. 70శాతం జీవోలను వెబ్‌సైట్‌లో ఉంచటం లేదని న్యాయవాది ఉమేష్‌చంద్ర కోర్టుకు తెలిపారు.. దీనిపై స్పందించిన ధర్మాసనం జీవోలద్వారా హక్కులు సంక్రమిస్తాయి. ఆ హక్కులను మీరెలా కాలరాస్తారని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. పిటిషన్‌పై విచారణ చేపట్టాలని న్యాయవాదులుకోరడంతో వచ్చేబుధ వారం విచారణ చేపడతామని న్యాయస్థానం తెలిపింది.

# వాయుగుండం.. రెండు రోజులు వర్షసూచన

7లో

వార్త


పశుత్వం నుండి రావటం, మానవత్వంతో జీవించడం, దివ్యత్వంతో అంతమొందటమే మానవ లక్షణం.

-సత్యసాయి బాబా

# భద్రత కంటే రాబడే ముఖ్యమా?

మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలే మృత్యువు మార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడో, లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడో అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించడం, ఆ తర్వాత మరిచిపోవడమో, లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. పాలకపెద్దలు ప్రమాదాల నివారణ విషయంలో ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా, చట్టాల్లో మార్పులు తెచ్చినా ప్రమాదాలు తగ్గడం లేదుకదా అంతకంతకు పెరుగుతున్నాయి. తాజాగా జమ్మూకాశ్మీర్‌లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏకంగా ముప్పైఎనిమిది మంది మరణించారు. మరో ఇరవై మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులైనవారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాభైఎనిమిది ప్రయాణీకులతో బయల్దేరిన ఈబస్సు బటోడ్-కిష్త్వాడ్ జాతీయ రహదారిపై డోడా జిల్లాలో ఉదయం పన్నెండుగంటల సమయంలో ప్రమాదానికి గురైంది. బస్సు సామర్థ్యం కన్న ఎక్కువ ప్రయాణీకులను నింపి వెళుతున్న ఈ బస్సు రోడ్డు బాగాలేని కారణంగా యూటర్న్ తీసుకుంటున్న సమయంలో అదుపుతప్పి మూడువందల అడుగుల లోతులోని లోయలోపడిపోయింది. దేశంలో రక్తసిక్తంకాని రోజులు లేవని చెప్పొచ్చు. రహదారి భద్రతలో వేగం కన్నా ప్రాణం మిన్న అనే ప్రధాన సూత్రాన్నిపెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాదాల నివారణకు అనేకచర్యలు చేపడుతున్నాయి. కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నారు. మరొకపక్క గంటకు 200కిలోమీటర్లపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలను తయారు చేస్తున్నారు. వాటి భద్రతకు సంబంధించి ఎన్నో జాగ్రత్తలు రూపొందిస్తున్నారు. మరొకపక్క ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. నిబంధనలను అతిక్రమించినవారికి భారీగా జరిమానాలు విధిస్తున్నారు. దేశవ్యాప్తంగా చూసినా జరిమానాల రూపంలోనే కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి జమ అవుతున్నాయి. అయినా ప్రమాదాల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నా భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. ప్రపంచ వ్యాప్తంగా యేటా రహదారి ప్రమాదాల్లో దాదాపు పధ్నాలుగు లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లుఅంచనా. ఇందులో భారతదేశంలో లక్షాయాభైవేల వరకు అసువులు బాస్తున్నారు. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లో ఉన్నది కేవలం రెండు శాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల మరణాల్లో పదకొండు శాతం భారత్‌లోనే జరగడం ఆందోళనే కాదు ఆవేదన కలిగిస్తున్నది. ఇక ప్రమాదాల్లో క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంచనాలకే అందడం లేదు. ఆస్తినష్టం కూడా భారీగా జరుగుతున్నది. ఆస్ట్రేలియా, బ్రిటన్, తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలు తీసుకురావడం వల్ల కొంతమేరకు ఈ ప్రమాదాలను నియంత్రించగలుగుతున్నాయి. భారత్‌లో ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. 2014 జూన్‌లో అప్పటి కేంద్రమంత్రి జోగినాథ్‌ముండే రహదారి ప్రమాదంలో మరణించినప్పటి నుంచి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నాలను తీవ్రతరంచేశారు. 2020 నాటికి రహదారి ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించాలంటూ బ్రెసిలియా ఒప్పందంపై భారత్‌సంతకం చేసిన తర్వాతనూతన బిల్లుకు రూపకల్పన జరిగింది. మోటారు వాహనాల సవరణ బిల్లు 2019కి పార్లమెంటు ఆమోద ముద్ర వేసింది. ఈ చట్టంతోనైనా కొంతలోకొంత మార్పువస్తున్నదని ఆశించారు. తగ్గడం అటుంచి పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రమాదాలు వెలుగుచూడకుండా పోలీసురికార్డులకు ఎక్కకుండా కనుమరుగైపోతున్నాయి. ప్రమాదాలు జరిగిన వెంటనే కొందరు దళారులు రంగప్రవేశం చేసి రాజీపథకాన్ని ప్రవేశపెడుతున్నారు. మరణించిన వారు ఎలాగో తిరిగిరారు, డ్రైవర్‌ని కానీ, వాహన యజమానిని కాని ఇబ్బంది పెడితే వచ్చేది ఏమీ లేదని డబ్బును ఎరగాచూపి కేసులు వెలుగు చూడకుండా చేయగలుగుతున్నారు. ప్రమాదాలకుకారణాలు ఎన్నో ఉన్నా మద్యమే కీలకపాత్ర పోషిస్తున్నదనేది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అయినా ఆదాయం ఆశలో మద్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలు పట్టించుకోకపోవడం విచారకరం. తెలుగు రాష్ట్రాల్లో కూడా యేటా పదిహేనువేల మందికిపైగా మరణిస్తుండగా, మరో యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. ఇలాగే కొనసాగితే ఈ సంఖ్య రెట్టింపయ్యే సమయం ఎంతోదూరంలో లేదని చెప్పొచ్చు. భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాలు పడుతున్న మానసికవేదన వర్ణనాతీతం. కుటుంబసభ్యులను కోల్పోయినఅభాగ్యులకు ఏమిచ్చినా మాటలతో ఎంత ఊరట కల్పించినా వారి శోకాన్ని తీర్చలేవు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడం మాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుంకట్టాలి.

మన అదృష్ట, దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మాన మాటలు.



సర్.డబ్ల్యూ. ర్యాలీ

క్షమత, సమత, మమతలతో కూడిన మానవతావాదమే నేటి యుగ ధర్మం.



వాజపేయి

## ప్రజావాక్కు



### కోర్టు ఆదేశాలు బేఖాతరు

**దీపావళి** పండుగ వేళ నిషేధిత రసాయనాల టపాకాయల నిల్వ, విక్రయం, కాల్చడంపై సుప్రీంకోర్టు విధించిన నిషేధాన్ని బేఖాతరు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదు. ఇటీవల కాలంలో దేశంలోని ప్రధాన నగరాలతోపాటు పట్టణాలలో కూడా వాయుకాలుష్య తీవ్రత పెరిగింది. దీంతో సుప్రీంకోర్టు నిషేధిత రసాయనాలు కలిగినటపాసులను కాల్చవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలు గాలికి వదలడం విచారకరం. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు కూడా చిత్తశుద్ధి కనపరచలేదు. పంట వ్యర్థాలు కాల్చడం, పండుగలు వేళ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వాడడం, నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగించడం, ఎన్నికలు, ర్యాలీలు మొదలైన వివిధ సందర్భాల్లో విపరీతంగా టపాసులు కాల్చడం, అడవుల నరికివేత తదితరవిషయాలలో ప్రజలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఇది ఎంత మాత్రం సమంజసంకాదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విచక్షణతో ఓటు వేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలో నవంబర్ 30వ తేదీన జరిగే శాసన సభ ఎన్నికల్లో గెలవడానికి అన్నిరాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. వీరందరూ చేస్తోన్న ప్రచారానికి ప్రజల మద్దతు మాకే ఎక్కువగా ఉందని ఒకరితో మరొకరు పోటీపడుతూ అన్ని పార్టీల అభ్యర్థులు ప్రజలకి డబ్బులిచ్చిప్రచారానికి తీసుకెళ్తున్నారు. పాలకులను ప్రశ్నించే ఓటు అనే ఆయుధాన్ని అమ్ముకోకూడదు. వీరిచ్చే తాయిలాలకు ఆశపడితే మన భవిష్యత్తునూ మనమే అంధకారంలోకి నెట్టేసుకున్నట్లు అవుతుంది. అయిదేళ్ల పాలనలో నిబద్ధత, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ అవినీతి రహిత పాలనను అందించే వారికే పట్టం కడితే అభివృద్ధి సాధ్యం అవుతుంది. కాబట్టి ఓటర్లందరూ విచక్షణగా ఓటు వేస్తేనే సమాజానికి మేలు జరుగుతుంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఓటర్ల జాబితాలో లోసుగులు

**ఓటు హక్కు** అనేది ప్రతిపౌరుని హక్కు. ఇల్లు, వాకిలీ, తిండి తిప్పలు లేనివాళ్లకి కూడా ఓటుహక్కుఉంది. కొందరు రాజకీయ ప్రబుద్ధులు ఓట్లను తొలగిస్తున్నారు. తమకు ఓటు వేసే అవకాశం లేనివాళ్ల ఓట్లు తొలగిస్తున్నారు. కొందరు మరణించిన వారి ఓట్లను వేరే వాళ్లతో వేయించుకుంటున్నారు. కొన్నికోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎన్నికలు నిర్వహించడం దేనికి? ఎన్నికలు సాఫీగా జరిగేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి.

-వి.వివేక్, విశాఖ జిల్లా

### అశ్రద్ధ వహించకూడదు

**ఈ మధ్యకాలంలో** ఉమ్మడి ఆస్తులరిజిస్ట్రేషన్ విషయంలో జరుగుతున్న అన్యాహఘటనలు ఉమ్మడికుటుంబాలలో ఒక ఆందోళనను, అలజడులను రేకెత్తిస్తున్నాయి అనే మాట సత్యదూరం కాదు. ఎందుకంటే ఎక్కువ మంది కుటుంబ సభ్యులు ఉన్న ఉమ్మడి కుటుంబాలలో పొరపాటున నిరక్షరాస్యులు అయిన వృద్ధ తల్లిదండ్రులు ఉన్నారు అంటే ఆ ఇంటి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఎంతోఅప్రమత్తంగా ఉండాల్సిన అవశ్యకత ఎంతైనాఉంది. లేకపోతే వృద్ధులైన తల్లిదండ్రులు నిరక్షరాస్యులు అయితే అదే ఒక గొప్ప బలహీనతగా భావించి నిరక్షరాస్యులు అయిన వృద్ధ తల్లిదండ్రులు ఎదోలా మభ్యపెట్టి, వారిని మాయ చేసి వారిని పక్కదోవ పట్టించి మేము లోను తీసుకోవాలనే సాకుతోనో లేక మీకు పింఛను, రేషన్‌కార్డు ఇస్తామనో వారి నుంచి ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాలపై సంతకాలు తీసుకొని మరీ ఆస్తులనుతమవశం చేసుకొని మిగతావారికిద్రోహం చేస్తున్నారు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### శాంతియుత చర్చలు అవసరం

**ఇటీవల** కాలంలో ప్రపంచంలో ప్రపంచశాంతి కరవైపోతుందా? మూడవప్రపంచయుద్ధం వస్తుందా? అనిపిస్తుంది. దీనికి కారణం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం. ఇలా కొనసాగుతుంది. ఈ మధ్య ఇజ్రాయెల్, పాలస్తీనా దేశాల మధ్య యుద్ధం ఇవన్నీ చూస్తుంటే ప్రపంచ శాంతికి విఘాతం కలిగేసూచనలు కనిపిస్తున్నాయి. అగ్రరాజ్యాలు సంయమనం పాటించి ప్రపంచ శాంతికి కృషి చేయాలి. పగలు, ప్రతీకారాలు పక్కన పెట్టి దేశాల మధ్య అంతరాలు తొలగి విశ్వమానవ సౌభ్రాతృత్వంతో ప్రజలు మెలగాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలి

**పెద్ద పెద్ద** నగరాలలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య జటిలం అవుతుంది. నగరాలలో ట్రాఫిక్ సమస్యను ఎదుర్కోనడానికి మార్గాలు చూడవలసిన అవసరం సంబంధిత అధికారులపై ఉంది. పెద్ద పెద్ద వాహనాలు నగరంలో రాకుండా, నగరం బయటి నుంచే వెళ్లేలా చూడాలి. అవసరమైన ప్రాంతాలలో ఫ్లైఓవర్‌లను నిర్మించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి, వాటికి నిధులు విడుదలై, అవి నిర్మితం అయ్యే విధంగా చూడాలి. ఉదయం, సాయంత్రం వేళలో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. పట్టణాలలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని వారికి తగ్గట్టు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఈ ఎన్నికల్లోనైనా ప్రజలు గెలుస్తారా?

*తెలంగాణరాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో విజేత ఎవరు ప్రజల మనసు గెలిచి అధికారంలోకి వచ్చేది ఎవరు అనేది డిసెంబర్ 3న వెలువడే ఫలితాలే తేల్చబోతున్నాయి. మార్పు కావాలనుకుంటే కాంగ్రెస్‌కి పాలన కొనసాగాలనుకుంటే బిఆర్‌ఎస్‌కి అవకాశం దక్కుతుది. కెసిఆర్ పదేపదే చెబుతున్నట్లుగా ఎన్నికలలో ప్రజలుగెలవాలి. కానీ స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలలో పార్టీలు గెలుస్తూ ప్రజలు ఓడిపోతూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జాతీయ రాజకీయాలను 2024లోక్‌సభ ఎన్నికలను కూడా ప్రభావితం చేసేవి కాబట్టి తెలంగాణతోపాటు మరొక నాలుగు రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలే దేశవ్యాప్తంగా పతాకస్థాయిలో వినపడుతున్నాయి.*



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన మొదటి ఎన్నికలో తెలంగాణరాష్ట్ర ఏర్పాటుఅంశం రెండోసారి జరిగిన ఎన్నికలలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణను మళ్లీ ఆంధ్రపాలకుల చేతిలో పెడదామా అనేది ఎన్నికల అస్త్రాలు అయితే, మూడోసారి జరుగుతున్న ఎన్నికలలో కర్ణాటక కరెంటు చుట్టూ ఎన్నికల ప్రచారం జరుగుతున్నట్లుగా కనిపిస్తుంది. పాలక ప్రతిపక్ష పార్టీల ప్రచార సభలలో కరెంటు కర్ణాటకలో కాంగ్రెస్ పాలనా వైఫల్యాన్ని ఎన్నికలలో ప్రచారం చేయడం ద్వారా కాంగ్రెస్‌ని బలహీనం చేయాలని బిఆర్‌ఎస్ ఎన్నికల వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపిల మధ్య త్రిముఖ పోటీ కనిపిస్తున్నా ప్రధాన పోటీ మాత్రం అధికార బిఆర్‌ఎస్ ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్యనే ఉన్న నేపథ్యంలో గెలుపు కోసం రెండు పార్టీలు తమ రాజకీయ ఎత్తుగడలకి, వ్యూహాలకి పదును పెడుతున్నాయి. ఆరునెలల క్రితం కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఆ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీలు కీలక భూమిక పోషించాయి. గృహజ్యోతి, గృహలక్ష్మి, అన్న భాగ్య యువ నిధి శక్తి లాంటి ఐదు గ్యారంటీలతో కర్ణాటకలో గెలుపుని సొంతం చేసుకున్న కాంగ్రెస్‌పార్టీ అదే తరహాలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కూడా గెలుపు సాధించడానికి రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి చేయూత, గృహజ్యోతి, యువ వికాసం లాంటి ఆరు గ్యారంటీలను ప్రకటించింది. గృహజ్యోతి మహాలక్ష్మి లాంటి గ్యారంటీలు రాష్ట్రంలోని ఒక కోటి 63 లక్షల మహిళా ఓట్లను ఆకర్షించడం ద్వారా గెలుపుకు చేరువ కావాలని కాంగ్రెస్ పార్టీ ఆశిస్తుంది. అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఆరు గ్యారంటీలను డిక్లరేషన్‌లను మేనిఫెస్టోని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా గెలవాలనేది కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడగా కనిపిస్తుంది. నిజానికి ఈ ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీకి ఎన్నికలను ఎదుర్కోవడానికి, ఎన్నికలలో గెలవడానికి సరైన నినాదం అస్త్రం దొరకని నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం అపరిపక్వత అనాలోచిత కామెంట్లు ప్రకటనలే బిఆర్‌ఎస్ తన ఎన్నికల అస్త్రంగా మార్చుకొని ఎన్నికల ప్రచారం చేస్తూ కాంగ్రెస్‌ని ఓడించాలని వ్యూహాత్మకంగా ముందుకెళుతుంది. కెసిఆర్ ఇప్పటివరకు పాల్గొన్న 50కిపైగా బహిరంగ సభలలో కానీ కెటిఆర్, హరీష్‌రావుల ప్రచారంలో కానీ రాహుల్ గాంధీ ధరణి బంగాళాఖాతంలో వేస్తామన్నారు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు వద్దన్నారు, రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అన్నారు అనే మూడు ప్రధాన అంశాలను తెరపైకి తెస్తూ కాంగ్రెస్‌పార్టీని ఇరకాటంలో పెడుతున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కేవలం ఐదుగంటల కరెంటు మాత్రమే ఇస్తుంది. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ హామీలు అమలు కావడం లేదు. కాంగ్రెస్ ఇక్కడ గెలిస్తే మన వేలితో మన కంటినే పొడుచుకున్నట్లు అవుతుందనే ప్రచారాన్ని బిఆర్‌ఎస్ చేస్తుంది. కరెంట్ కావాలా, కాంగ్రెస్ కావాలా, రైతుబంధు కావాలా, రాబందులు



కావాలా, స్కీములు కావాలా, స్కాములు కావాలా అని బిఆర్‌ఎస్ పార్టీ ప్రచారం పదే పదే ప్రస్తావిస్తూ కర్ణాటకలో రైతులకు కరెంటు ఇవ్వడం లేదనే విషయాన్ని బలంగా చెబుతుంటే కర్ణాటకలో పేదలకు వారి గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కాంగ్రెస్‌పార్టీ ఇస్తుంది. మరి తెలంగాణలో మీరెందుకు ఇవ్వడం లేదని కాంగ్రెస్ బిఆర్‌ఎస్‌ని ప్రశ్నించలేకపోతుంది. బిఆర్‌ఎస్ తన ప్రచారం మొత్తాన్ని కర్ణాటక కరెంటు రైతుబంధు చుట్టూ తిప్పుతూ తన దశాబ్ది పాలనావైఫల్యాలు వెలుగులోకి రాకుండా జాగ్రత్తపడుతున్నట్లుగానే కనపడుతుంది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదు గ్యారంటీల హామీలను నిలబెట్టుకోలేకపోతుంది. కర్ణాటక ఒక ఫెయిల్యూర్ మోడల్ అని విమర్శిస్తున్న బిఆర్‌ఎస్ తన వైఫల్యాలు తాను ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని విషయాల మాటేమిటి అనే ప్రశ్నలు ప్రజల నుండి వినపడుతున్నాయి. దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో వైఫల్యం, పరీక్షల నిర్వహణలో వైఫల్యం, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో వైఫల్యం, మేడిగడ్డ ప్రాజెక్టు నాణ్యతాలోపాలపైన ప్రజలలో పెద్దఎత్తున చర్చ జరుగుతున్న మాట వాస్తవం. ప్రభుత్వ పథకాల అమలులో అవినీతి సొంత పార్టీ కార్యకర్తలకే లబ్ధి జరిగింది. ముఖ్యంగా దళితబంధు డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు పథకంలో జరిగిన అవినీతిపై ప్రజల నుండి వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుంది. మొదటి రెండు ఎన్నికలలో సునాయాసంగా విజయం సాధించిన బిఆర్‌ఎస్‌కి మొదటిసారి ప్రతిపక్షాల నుండి బలమైన పోటీ ఎదురవుతుంది. బిఆర్‌ఎస్ పార్టీ ఒక దశాబ్దం పాలన తరువాత సహజంగా ప్రభుత్వ ప్రజావ్యతిరేకత ఏర్పడుతుంది. కానీ ప్రభుత్వ ప్రజావ్యతిరేకత ఈ స్థాయిలో ఉంటుందని బిఆర్‌ఎస్ పార్టీ దానినాయకత్వం ఊహించలేకపోయింది. కాబట్టి గెలుపుపై ఎక్కడో పార్టీలో సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని వర్గాలలో ప్రభుత్వ ప్రజావ్యతిరేకత స్పష్టంగా కనపడుతుంది. కాంగ్రెస్ గెలవాలి గెలుస్తుంది అనేమాటప్రజల నుండి విస్తృతంగా వినపడుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో అలసత్వం పోటీ పరీక్షల నిర్వహణలో వైఫల్యం, పేపర్ లీకేజీలు యువతలో ప్రభుత్వంపైన వ్యతిరేకతను పెంచాయి. ఈ నేపథ్యంలో ఒక కోటి అరవై లక్షలపైగా ఉన్న యువఓటర్లు ఈసారి ఎవరిని గెలిపించబోతున్నారనేది కూడా కీలకంగా మారింది. బిఆర్‌ఎస్ సంస్థాగతంగా బలంగా ఉండటం, అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశమైతే ఎన్నడూలేని విధంగా కాంగ్రెస్ బలంగా సమష్టిగా ఎన్నికలలో పోరాటం చేయడం, పార్టీలోకి చేరికలు ఆ పార్టీ విజయ అవకాశాలను మెరుగుపరుస్తుంది. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్‌కి అనుకూల పవనాలు ఉత్తర తెలంగాణలో బిఆర్‌ఎస్‌కి అనుకూలంగా రాజకీయ వాతావరణం ఉన్నట్లుగా కనిపిస్తుంది. హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాదులో మొత్తం 57 శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ బలహీనత ఆ పార్టీ విజయావకాశాలపై ప్రభావం చూపెడితే కాంగ్రెస్ మూడోసారి అధికారంలోకి రాలేకపోవచ్చు. ఒక ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీ ఓడించగలుగుతుందా అనే విశ్లేషణల మధ్య కాంగ్రెస్‌ని ప్రజలు గెలిపించాలని భావిస్తే ఏశక్తి ఆపలేదు. ఏ సమీకరణాలు పనిచేయవు. 50 స్థానాలలో బిఆర్‌ఎస్ గెలిస్తే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. కానీ అదే 50 స్థానాల్లో కాంగ్రెస్ గెలిస్తే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. కాబట్టి తెలంగాణరాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో విజేత ఎవరు ప్రజల మనసు గెలిచి అధికారంలోకి వచ్చేది ఎవరు అనేది డిసెంబర్ 3న వెలువడే ఫలితాలే తేల్చబోతున్నాయి. మార్పు కావాలనుకుంటే కాంగ్రెస్‌కి పాలన కొనసాగాలనుకుంటే బిఆర్‌ఎస్‌కి అవకాశం దక్కుతుది. కెసిఆర్ పదేపదే చెబుతున్నట్లుగా ఎన్నికలలో ప్రజలుగెలవాలి. కానీ స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలలో పార్టీలు గెలుస్తూ ప్రజలు ఓడిపోతూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జాతీయ రాజకీయాలను 2024లోక్‌సభ ఎన్నికలను కూడా ప్రభావితం చేసేవి కాబట్టి తెలంగాణతోపాటు మరొక నాలుగు రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలే దేశవ్యాప్తంగా పతాకస్థాయిలో వినపడుతున్నాయి. ●

# నిరుద్యోగంపై ఎందుకంత విషప్రచారం?

కైలసాని శివప్రసాద్

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో కెసిఆర్ జైత్రయాత్రకు అడ్డుకట్టు వేసి అధికారం చేజిక్కించుకునేందుకు జాతీయపార్టీలు సామ, ధాన, భేద, దండోపాయాలను ప్రయోగిస్తున్నాయి. రాష్ట్రంలోని నిరుద్యోగుల ద్వారా ఈ ఎన్నికల్లో లబ్ధి పొంది అధికారంలోకి వచ్చేందుకు జాతీయ పార్టీలు కొత్తరకం రాజకీయానికి తెరతీయడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రంలో ముప్పైలక్షలమంది నిరుద్యోగులు ఉన్నట్లు తెలియచేస్తున్నాయి. ముప్పై లక్షల మంది నిరుద్యోగుల కుటుంబాల నుంచి ఇంటికి మూడు ఓట్లు వంతున సుమారు కోటి ఓట్లు తమకు లభిస్తే తద్వారా తాము అధికారంలోకి సులభంగా వస్తామని జాతీయ పార్టీలచర్యలు స్పష్టంగా తెలియచేస్తున్నాయి. రాజకీయ పార్టీలు ఈ ఎన్నికల్లో నిరుద్యోగుల ఓట్లు ఆశించడం, వారి ఓట్ల కొరకు ప్రయత్నించడంలో ఎటువంటి ఆక్షేపణ లేదు. నిర్దిష్టమైన ప్రణాళికతో, స్పష్టమైన హామీలతో రాజకీయ పార్టీలు నిరుద్యోగుల ఓట్ల కొరకు ప్రయత్నించాలి. అందుకు పూర్తి వ్యతిరేకంగా జాతీయ పార్టీలు సత్యదూరమైన సమాచారంతో, అస్పష్టమైన హామీలతో, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో నిరుద్యోగుల ఓట్ల కొరకు ప్రయత్నిస్తుండడం ఏమాత్రం ఆమోదయోగ్యంకాదు. నిరుద్యోగం అత్యంత సున్నితమైన అంశం. స్వతంత్ర భారతావని ఆవిర్భావం నుంచి నేటి వరకు దేశం ఎదుర్కొంటున్న సమస్యలలో అత్యంత ప్రధానమైనది నిరుద్యోగం. దేశ జనాభాలో యువత అత్యధిక శాతం ఉన్నారు. దేశాభివృద్ధిలో ఈ యువతదే ప్రధాన పాత్ర అనడంలో ఎటువంటి సందేహంలేదు. అటువంటి ప్రాధాన్యత కలిగిన యువతలో అధికశాతం దేశవ్యాప్తంగా నిరుద్యోగంతో బాధపడుతున్నారు. విద్యాభ్యాసం పూర్తిఅయిన వెంటనే అర్హతకు తగిన ఉద్యోగం పొంది జీవితంలో స్థిరపడాలనియువత అష్ట కష్టాలుపడి వారిని చదివించిన వారి తల్లిదండ్రులు కోరుకుంటారు. ఉద్యోగాల విషయంలో జరుగుతున్న విషప్రచారం దృష్ట్యా ఉద్యోగాల గురించి వాస్తవ పరిస్థితి తెలుసుకోవాల్సిన అవశ్యకత రాష్ట్ర యువతకు ఏర్పడింది. ఉద్యోగాలలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు అని రెండు రకాలుంటాయి. నిరుద్యోగ యువతలో ప్రతిఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాన్నే ఆశిస్తారు. దాన్ని ఎవరూ తప్పుపట్టాల్సిన అవసరంలేదు. అది వారిహక్కు కూడా. కానీ ఇరవై ఎనిమిదిరాష్ట్రాలు ఎనిమిది కేంద్రపాలిత ప్రాంతాలు, నూటా నలభైరెండు కోట్ల జనాభా ఉన్న సువిశాల భారతదేశంలో కేవలం పన్నెండు కోట్లా ఎనిమిది లక్షల ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాల సర్వీసులలో, నలభై ఏడు లక్షల ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉద్యోగాలు నిర్వహిస్తున్నట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అదే విధంగా నాలుగు కోట్లు జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షలా ఎనభైవేల ఉద్యోగులు ఉన్నట్లు అనేక గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఈ గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యపది శాతం కూడా మించడం లేదు. ప్రస్తుతం ఉన్న ఈఉద్యోగులకు సకాలంలో జీతాలిచ్చేందుకు సంబంధిత ప్రభుత్వాలు అష్టకష్టాలు అనుభవిస్తున్నాయి. ఇటీవల దేశంలోని అన్నిరాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్టు గణనీయంగా పెరిగింది. అదే సమయంలో అభివృద్ధితోపాటు అనేకరకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవలసిన అవశ్యకత ప్రభుత్వాలకు ఏర్పడడంతో ఖర్చుకూడా అమాంతం పెరిగింది. పర్యవసానంగా ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్త ప్రభుత్వ ఉద్యోగాలను పరిమితి సంఖ్యలోనే సృష్టించుకోవలసిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వాలకు ఏర్పడింది. దీని ప్రకారం చదువుకున్న ప్రతి ఒక్కరికిప్రభుత్వ ఉద్యోగంకల్పించడం రాష్ట్రప్రభుత్వాలకు సాధ్యం కాదు అని స్పష్టంగా తెలుస్తుంది. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగాలు రాని ప్రతినిరుద్యోగిఉద్యోగ వయోపరిమితి మించిపోయేవరకు ఎదురుచూడకుండా ప్రైవేట్‌ఉద్యోగం లేదా ఉపాధి లాంటి ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలు చూసుకొని తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం అధికంగా ఉంది. ప్రభుత్వం కూడా ఎన్నోస్వయం ఉపాధిపథకాలను ప్రవేశపెట్టి నిరుద్యోగులను ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్నది. ప్రైవేట్ సెక్టార్‌లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరంలక్షలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతున్నా యి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రాష్ట్రంలోని ప్రైవేట్ రంగంలో సుమారు లక్షలాది ఉద్యోగ నియామకాలు జరిగినట్లు ఇటీవల సంబంధిత అధికారులు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. వాస్తవ పరిస్థి తులను దృష్టిలో ఉంచుకొని నిరుద్యోగులకు ఆచరణ సాధ్యమైన హామీలు ఇవ్వవలసిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపైఉంది. ●

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాలతో బాలలకు భరోసా!

మల్లాడి శ్రీ నగేష్

బాలల హక్కుల వారోత్సవాలు 14 నుంచి 20నవంబర్ వరకు యేటా జరుగుతాయి. ప్రపంచంలో పిల్లల రక్షణ కోసం ఒక పెనుమార్పు ఐక్యరాజ్యసమితి పిల్లల హక్కుల ఒడంబడిక (కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్) పిల్లలహక్కులకు కట్టుబడి ఉంటానని భారతదేశం కూడా దీని మీద సంతకం చేసింది. 1989 నవంబర్ 20 నుంచి ఇది అమలులోకి వచ్చింది. 11 డిసెంబర్ 1992లో భారతదేశం ఈఒప్పందంపై సంతకంచేసింది. ఈ సమావేశాన్ని ఆమోదించిన లేదా అంగీకరించిన దేశాలు అంతర్జాతీయ చట్టానికి కట్టుబడి ఉంటాయి. ప్రతి సంవత్సరం ఆయా దేశాల్లో పిల్లల రక్షణకు తాము తీసుకుంటున్న చర్యలను నివేదిస్తాయి. 196 దేశాలు ఇందులో భాగస్వామయ్యాయి. అయితే చట్టాలు ఎన్నితెచ్చినా, పథకాలు తెస్తున్నా, మార్పులు తెస్తున్నా, భారతదేశ బాల్యానికి ఇంకా విముక్తి జరగడం లేదు. బాల్యం నిత్యం సంక్షోభంలో పడుతూనే ఉంది. అసలు బాలలు ఎంత మంది ఉన్నారు. బడికెళుతున్నవారు ఎంత మంది? బాలకార్మికులు ఎంత మంది? ఉన్నారనే విషయం ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి దేశవ్యాప్తంగా సేకరించే జనాభా లెక్కలప్పుడే తెలుస్తాయి. 2011లో నిర్వహించిన జనాభా లెక్కల తరువాత 2021 నిర్వహించాల్సిన జనాభా లెక్కలు ఈనాటి వరకు నిర్వహించలేదు. కాబట్టి సరైన గణాంకాలు లేవు. పేదరికం, బాలకార్మికత, పిల్లల అక్రమ రవాణా, డ్రాపౌట్స్, పోషకాహారలోపం, సమస్యలతో అప్పటికే అల్లాడుతున్న భారతదేశ పిల్లలకు ఈ కన్వెన్షన్ ఒక ఊరట అయింది. ప్రభుత్వాలు తమ దృష్టిని పిల్లల అంశంపై పెట్టాయి. పిల్లలకు సంబంధించిన అనేక చట్టాలు రూపొందించాయి. ప్రీ- కాన్సెప్షన్, ప్రినేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం, 1994 అనేది భారతదేశంలో ఆడ భ్రూణహత్యలను ఆపడానికి, భారతదేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికి రూపొందించబడిన భారత పార్లమెంటు చట్టం. ఈ చట్టం ప్రినేటల్ లింగ నిర్ధారణను నిషేధించింది. 2000 సంవత్సరంలో వచ్చిన బాలల న్యాయ చట్టం -2005 కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్, ఇంకా 2006 బాల్య వివాహాల నిరోధక చట్టం అలాగే 2009 విద్యాహక్కు చట్టం , బాలలపై లైంగిక వేధింపుల నిరోధకచట్టం (2012), బాలకార్మిక నిషేధ చట్టానికి అవసరమైన సవరణలు, బాలల న్యాయ చట్టానికి (2205,2015) అవసరమైన సవరణలు ఈ కాలంలో జరిగాయి. ప్రభుత్వాలు జిల్లాస్థాయిలో బాలల పరిరక్షణకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, బాలలన్యాయ మండలిలను ఏర్పాటు చేశాయి. అయితే బంధిత బాలకార్మిక వ్యవస్థను, బాలల అక్రమ రవాణాను నిరోధించడానికి 1976 నాటి బంధిత కార్మిక వ్యవస్థ నిషేధం 1956 నాటి ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ యాక్ట్ పటిష్టపరచవలసిన అవసరం ఉంది. కన్వెన్షన్‌లో పిల్లల జీవితంలోని అన్ని అంశాలను కవర్ చేసే 54 ఆర్టికల్స్ ఉన్నాయి.



(ఉదాహరణకు పిల్లలను శారీరకంగా, మానసికంగా వేధింపుల నుండి విముక్తులను చేయడం, పిల్లలకు ఆడుకోవడానికి సురక్షితమైన స్థలాల హక్కు, సాంస్కృతిక హక్కులు, విద్యాహక్కు, తగిన గృహాలు, ఆహారం, నీరు, అత్యున్నత స్థాయి ఆరోగ్య ప్రమాణాలు పొందే హక్కు)ప్రతిచోటా ఉన్న పిల్లలందరికీ పౌర, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను నిర్దేశిస్తుంది. ప్రధానంగా 54 ఆర్టికల్స్‌లో ప్రతిపాదించిన నాలుగు ప్రధాన హక్కుల గురించి ప్రభుత్వాలు దృష్టి సారించాలి. పిల్లలందరూ బడిబయట కాకుండా పాఠశాలల్లో ఉండాలి. జీవించే, అభివృద్ధి సాధించే హక్కు, పిల్లల స్వతఃసిద్ధ ప్రగతిని పునరుద్ధరించడానికి నాణ్యమైన విద్య, పిల్లలను దోపిడీకి అహింసవైపు పోకుండా కాపాడడం, బాలల అభిప్రాయాలను వినడం వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలోనే ఎదగాలని తద్వారా పిల్లల సమగ్రాభివృద్ధి సాధ్యమని మనందరికి తెలుసు. ఈ ప్రధాన లక్ష్యాలలో బాలల వైద్యహక్కు, దాని స్థితిగతుల విశ్లేషణ, ఈ రంగంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు తద్వారా పిల్లల సమగ్రాభివృద్ధికి ఎదురవుతున్న అడ్డంకులు ముందుగా తొలగించేలా ప్రయత్నించాలి. సుమారుగా 15 సంవత్సరాల నుండి దేశంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి పిల్లల హక్కులను కాపాడటానికి ఎంతో కృషి జరుగుతోంది. ఫలితంగా సాధ్యమైనంత మేర పిల్లల భవిష్యత్తును బలపరచడానికి అనగా బాలల మరణాలను తగ్గించడానికి, పౌష్టికాహారంతో బాలల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, బడిబయట ఉన్న బాలలను బడిలో చేర్పించడానికి, ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడి సురక్షిత నీరు, సంపూర్ణ ఆరోగ్యంఅందేలా చేయడానికి కృషి ఇంకా జరగాలి. సుస్థిరాభివృద్ధి లక్ష్యం నాలుగు ప్రకారం 2030 సంవత్సరానికి సమ్మిళిత సమానమైన నాణ్యమైన విద్య అందరికి అందించడం, తద్వారా అందరికీ అభ్యసనా అవకాశాలు అనేది ప్రధానలక్ష్యం. ఈలక్ష్యాలు సాధించడానికిప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు కలిసికట్టుగా కృషి చేయాలి. ఈ లక్ష్యాల దిశగా ప్రస్తుతమున్న పరిస్థితులను విశ్లేషించి సంస్కరణ దిశగా అడుగులు వేయడం, చేపట్టిన కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసే యంత్రాంగాలను ఏర్పరచడం పూర్తి నిబద్ధతతో పాఠశాల విద్యకు కొత్తరూపును తీసుకురావడం ప్రధాన లక్ష్యం. దీనికితోడు దశాబ్దాలు గడుస్తున్నా పాఠశాలల్లో 100 శాతం మంది పిల్లలను బడికి తీసుకురాగలిగినా, విద్యాహక్కు చట్టం ద్వారా తప్పనిసరి ప్రాథమిక విద్యాహక్కు అమలు, ప్రణాళికలు 2010 నుండి అమలు జరుగుతున్నా ప్రాథమిక స్థాయి విద్యార్థులు తరగతి స్థాయి అభ్యసాన సామర్థ్యాలు సాధించలేని స్థితిలోఉన్నారనేది గమనార్హం. ఈమధ్యనే మే 2022లో విడుదలైన నేషనల్ అచీవ్మెంట్ సర్వే నివేదిక 2021 ప్రకారం ప్రతి విద్యార్థి ప్రగతి జాతీయ స్థాయిలో ప్రతి సబ్జెక్టులో పై తరగతికి వెళ్తున్నకొద్దీ పిల్లల విద్యాసామర్థ్యాల శాతం తగ్గినట్లు వెల్లడైంది. ఈసమస్యల నుండి బాలలను రక్షించాలంటే ప్రభుత్వంతోపాటు సమాజం, ప్రభుత్వేతర సంస్థలు కలిసి పనిచేయాలి. గ్రామ, పట్టణ స్థాయిలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పరచి బలోపేతంచేయాలి. పిల్లల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు టీచర్లకు సమగ్ర శిక్షణఅందచేయాలి. స్కూల్ మేనేజ్‌మెంట్లను బలోపేతం చేయాలి. పిల్లలు, తల్లిదండ్రులు, బాలల హక్కుల పరిరక్షణలో అనుసరించాల్సిన వ్యూహాలను, వాటి న్యాయపరమైన అంశాలపై, ప్రభుత్వం అమలు పరుస్తున్న కార్యక్రమాలపై అందరిలో చైతన్యం, అవగాహన కల్పిం చాలి. తద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించడానికి మార్గం సుగమం అవుతుంది. ●

## జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ



పార్వతీపురం, నవంబర్ 16 ప్రభాతవార్త

శ్రీబంగారమ్మ గ్రామ సంఘానికి చెందిన 35 మంది నిరుద్యోగ మహిళా సభ్యులకు జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ కోసం ఎంపిక చేయడం జరిగిందని ఏబీఎస్ సురేష్ తెలియజేశారు. గురువారం పార్వతీపురం మండలం రావికోన పంచాయతీ అడ్డురువలస గ్రామానికి చెందిన మహిళా సభ్యులకు శిక్షణ కోసం ఎన్నుకోవడం జరిగింది వారందరికీ గురువారం నుంచి ఈ నెల 28వ తేదీవరకు శిక్షణ కార్యక్రమాన్ని స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా రీసెట్ వారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్య క్రమంలో 35 మంది శిక్షకులకు వ్యక్తిగత శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్‌లు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలు ముఖ్య అతిథి ఐటిడిఎ ఏపివో మురళీధర్ పాల్గొంటారు. కాబట్టి శిక్షకులు అందరూ తప్పకుండా మంచిగా శిక్షణ తీసుకుని మంచి ఉత్పత్తులను తయారు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి డిఎం మహేంద్ర, వైఎస్సార్‌కెపి ఏడి వై.సత్యంనాయుడు, ఎపిఎంలు, క్లస్టర్ సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి జగన్మోహన్‌రెడ్డిని సీఎం చేయాలి

దత్తిరాజేరు, నవంబర్ 16 ప్రభాతవార్త



రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మరోసారి జగన్మోహ న్‌రెడ్డి సీఎం చేయాలని ఎంపిపి సింహాద్రప్పల నాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. గురువారం పెదమానాపురం గ్రామంలో సర్పంచ్ గొటివాడ దాస్ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద సంక్షేమ అభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆంధ్రరాష్ట్రానికి జగనే ఎందుకు సీఎం కావాలి అనే సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 కోట్లతో పెదమానాపురం దాసరిపేట గ్రామాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అభివృద్ధి చేశారని అన్ని వర్గాల ప్రజలకు పార్టీలు కులమతాలకు అతీతంగా పథకాలు అందించిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అభివృద్ధి చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు. అలాగే మండల పార్టీ కన్వీనర్ రాబాక కృష్ణమూర్తి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ అద్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్ మహదేవ్, ఎంపిటిసి కన్నయ్య, సర్పంచ్ అది ఫణింద్ర వివిధ శాఖాధికారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బడ్జెట్‌కు ఏకగ్రీవం ఆమోదం

గజపతినగరం, నవంబర్ 16 ప్రభాతవార్త



2023-24 సంవత్సరానికి సంబంధించిన సవరణ బడ్జెట్ 2024-25 సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్ గురువారం ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్యసమావేశంలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ పప్పు సుదర్శన్ సమావేశంలో బడ్జెట్ ప్రవేశపెట్టగా, సభ్యులందరూ హర్షద్వానాల నడుమ ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని తెలిపారు. బడ్జెట్ సమగ్ర స్వరూపం ఇలా ఉంది 2023-24 సవరణ బడ్జెట్‌లో ప్రారంభ నిల్వ 1,69,04,239 రూపాయలుగా ఆదాయం 55,90,56,00 రూపాయలుగా చూపారు. అలాగే వ్యయం 56,76,26000 రూపాయలుగా, అంత్య నిల్వ 83,34,239 రూపాయలుగా ఆదాయం 56,40,54000 రూపాయలు అంచనా వేశారు. వ్యయం 56,60,40,000 రూపాయలు కాగా, అంత్య నిల్వ 63,48,239 రూపాయలుగా అంచనా వేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ గార తవుడు, వైస్ ఎంపిపిలు కర్రి శ్రీదేవి, గెద్ద దమయంతి, వ్యవసాయ సలహ మండలి చైర మ్మన్ సామంతుల పైడిరాజు, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, ఎంపిడివో కె.కిశోర్‌కుమార్, ఎంపిటిసిలు సభ్యులు పాల్గొన్నారు.

## 18 సం.లు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు

పార్వతీపురం, నవంబర్ 16 ప్రభాతవార్త




జిల్లాలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క యువతీ, యువకులను ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. డిసెంబర్ 5వ తేదీ లోపుల మొత్తం దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. డిసెంబర్ నెలలో ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులకు బృందం పర్యటన ఉందని, ఓటరు జాబితా తయారీలో లోపాలు గుర్తిస్తే బాద్యులైన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి కళాశాలలో 18 సంవత్సరాలు దాటిన వారి వివరాలు తీసుకుని, ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని తెలిపారు. ఏదైనా కళాశాలలో 18 సంవత్సరాలు దాటిన వారు ఓటరుగా నమోదు చేయకపోతే ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టర్ కేశవనాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.హేమలత, ఎం.లావణ్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, తహశీల్దార్లు హాజరయ్యారు.

## గార్నాయుడును పరామర్శించిన ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల, నవంబరు 16 ప్రభాతవార్త



రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు తండ్రి, గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మద్దిల ముత్యాల నాయుడు (గార్నాయుడు) ను ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) గురువారం పరామర్శించారు. ముత్యాల నాయుడు యోగక్షేమాలను, ఆరోగ్య పరిస్థితుల ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనారోగ్య పరిస్థితుల నుంచి వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నగర పంచాయితీ వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు, నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు,పార్టీ నాయకులు నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి పాల్గొన్నారు.

## వైసిపితోనే సంక్షేమ పాలన సాధ్యం : ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు

### తానే అభ్యర్థినని బడ్డుకొండ ప్రకటన

నెల్లిమర్ల, నవంబరు 16 ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో గురువారం ఎంపీపీ అంబళ్ల సుధారాణి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములునాయుడు దంపతుల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఎంఎల్‌ఏ బడ్డుకొండ లాంచనంగా ఆవిష్కరించారు. అలాగే గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్థిక సదుపాయాలను గురించి ఆయన వివరించారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు అధ్యక్షతనజరిగిన సభలో ఎంఎల్‌ఏ బడ్డుకొండ మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలులో తమ ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు.జగనన్న ఆసరా .జగనన్న చేయూత, .జగనన్న విద్యా దీవెన ,జగనన్న విద్యాకానుక,అమ్మఒడి,జగనన్న గోరుముద్ద, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ తదితర పథకాలు మహత్తర పథకాలని ఆయన వివరించారు. తెలుగుదేశం హాయంలో సంక్షేమ పథకాల ఊసే ఎత్తలేదని అన్నారు. మళ్లీ చంద్రబాబునాయుడు, జనసేన నేత పవన్ కళ్యాణ్ ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసినా ప్రజలు తిప్పికొట్టారని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడు అవినీతి పరుడుఅని, అందుకే జైలు పాలయ్యారని ఆయన విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తానే తిరిగి నెల్లిమర్ల నియోజక వర్గ వైసిపి అభ్యర్థిని అని, అధిష్టానం తన పేరును ఖరారుచేసిందని ఆయన ఈ సభలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు)తో పాటు నియోజక వర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, ఎంపీపీ అంబల్ల సుధారాణి, మండల వైసిపి అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ,జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ,సారికి వైకుంఠంనాయుడు, తుమ్మలపేట పిఎసిఎస్ అధ్యక్షుడు కోట్ల పైడినాయుడు, మాజీ అధ్యక్షుడు గిరిబాబు,రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్‌రేగాన శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మత్స సత్యనారాయణ,అంబళ్ల అప్పలనాయుడు, గొర్లె రమణ, పెనుమత్స సంతోష్‌రాజు, అట్టాడ కనకారావు, రేవళ్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ, అంబళ్ల కిరణ్‌కుమార్, పంచాది శ్రీరాములునాయుడు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,తహసీల్దార్ ధర్మరాజు, ఇఓపిఆర్‌డి సింహాద్రి, పలుశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం టిడిపి-జనసేన సమన్వయ కమిటి సమావేశానికి పరిశీలకుడు హోదాలో రవిశేఖర్ హాజరు

నెల్లిమర్ల, నవంబరు 16 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజక వర్గ పరిశీలకుడుగా హోదాలో సోం పేటలోని ఓ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన తెలుగుదేశం, జనసేన ఉమ్మడి సమన్వయ కమిటి సమావేశానికి హాజరయ్యారు. అక్కడి టిడిపి ఎంఎల్‌ఏ బెందాళం అశోక్‌తో కలిసి ఆ సమావేశంలో రవిశేఖర్ పాల్గొన్నారు. టిడిపి, జనసేన సమన్వయంతో వ్యవహరించి వైసిపిని ఖంగుతినిపించాలని అన్నారు. రవిశేఖర్‌తో పాటు నెల్లిమర్ల నగరపంచాయితీ టిడిపి నాయకుడు అవనాపు సత్యనారాయణ కూడా హాజరయ్యారు.

## సెంచూరియన్‌లో ముగిసిన జాతీయ స్థాయి వర్క్‌షాపు

నెల్లిమర్ల, నవంబరు 16 ప్రభాతవార్త



ఎంచూరియన్ విశ్వవిద్యాల యంలో నిర్వహిం చిన న్యూ డ్రగ్ అండ్ మెటీరియల్ డిస్కవరీ యూజింగ్ బయోవియో డిస్కవరీ అండ్ మెటీరియల్ స్టూడియో అనే జాతీయ వర్క్‌షాపు గురు వారంతో ముగిసింది. పర్యావర ణానికి హాని కలుగకుండా గ్రీన్ టెక్నాలజీని సాధించడంలో డసాల్ట్ రూపొందించిన బయోవియో సాఫ్ట్ వేర్ టెక్నాలజీ సహకారంతో విద్యార్థులు ప్రయోగాలు చేశారు.వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి పర్యవేక్షించారు. ఐక్యూ ఎసి డీన్ ప్రొఫెసర్ ఎస్‌వి రమణారావు, ఈ కార్యక్రమానికి కన్వీనర్లుగా డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డాక్టర్ పౌలమి సిల్, కో కన్వీనర్లుగా సుధీర్ చౌదరి వ్యవహరించారు. ఐక్యూ ఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, సెంచూరియన్ ఆంధ్రప్రదేశ్, భువనేశ్వర్,రాయగడ, బొలంగిర్, పర్లాకిమిడి, నర్సారావుపేట, సీతం ఇంజినీరింగ్ కళాశాల, సెయింట్ ఆన్స్‌ఫార్మా, భాస్కర్ ఫార్మ , పలు ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు,అధ్యాపకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అర్థమయ్యేలా భోదించాలి : పీవో కల్పనకుమారి

సీతంపేట,నవంబర్ 16 ప్రభాతవార్త



గిరిజన విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యా యులు భోదించాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి సూచించారు. గురువారం ఐటిడిఎ పరిధిలోని మల్లి ఏపిఆర్ గురుకుళ పాఠశా లను సందర్శించారు. ఈ సంద ర్భంగా గిరిజన విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారి విద్యాప్రమాణాల స్థాయిని పరిశీలించారు.ఈ సందర్భంగా పీవో కల్పనకుమారి మాట్లాడుతు విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు సరైన ప్రణాళిక రూపొందించాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు.బాగా చదివి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని విద్యార్థులనుద్దేశించి సూచనలు చేసారు.సకాలంలో సిలబస్ పూర్తిచేయాలన్నారు.ఈ పరిశీలనలో పీవోతో పాటు ప్రిన్సిపాల్ ధర్మరాజు,ఉపాధ్యాయులు ఉన్నారు.

## విద్యార్థులకు సూచనలు చేస్తున్న పీవో కల్పనకుమారి

### మెనూ పక్కాగా అమలు చేయాలి

సీతంపేట,నవంబర్ 16 ప్రభాతవార్త



ఐటిడిఎ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుళ పాఠశాలల్లో గిరిజన విద్యార్థుల కు పెట్టే మెనూ తూచ తప్ప కుండా పాటించాలని ఐటిడిఎ ఏపీవో రోస్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఐటిడిఎ పరిధిలోని దోనుబాయి గిరిజనసంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నతపాఠశాలను ప్రత్యేకాధికారి హోదాలో ఏపీవో రోస్‌రెడ్డి పరిశీలించారు.గిరిజన విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాప్రమాణాలు ఏవిధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం వండిపెడుతున్నారా లేదా అని పరిశీలించారు. ఏపీవోతో పాటు పాఠశాల హెచ్ఎం సుబ్బారావు,ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

సీతంపేట,నవంబర్ 16 ప్రభాతవార్త



మండల కేంద్రం సీతంపేట లోని గ్రంథాలయ కేంద్రంలో జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను ఎంతో ఘణంగా నిర్వ హిస్తున్నారు. గురువారం గ్రంథా లయ కేంద్రంలో వారోత్స వాల మూడవరోజు గ్రంథాలయ ఉద్యమనాయకులు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య,ఎస్ఆర్ శ్రీ రంగనాథన్‌ల చిత్రపటానికి రిటైర్డ్ గ్రంథాలయాధికారి శ్రీరాములు పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతు దేశ స్వతంత్ర ఉద్యమంలో గ్రంథాలయాల పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న ప్రతీ ఒక్క ఉద్యమకారునికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బబ్బురు గణేష్‌బాబు,సహాయకుడు రామక్రిష్ణ,పాఠకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కోళ్ళను కలిసి మద్దతు కోరిన పంచాయతీరాజ్ చాంబర్ నేతలు

లక్కవరపుకోట, నవంబర్ 16 ప్రభాతవార్త

నియోజకవర్గ టీటీపీ ఇన్‌చార్జి కోళ్ళ లలితకుమారిని గురువారం లక్కవరపు కోట గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యదర్శి గేదల రాజారావు, విజయనగరం జిల్లా సర్పంచ్‌ల సంఘం అద్యక్షుడు రౌతు స్వామి నాయుడు ఆమె నివాసంలో గురు వారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గేదెల రాజారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల అనుమతి లేకుండా గ్రామ పంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడాన్ని ఖండిస్తూ, తెలుగుదేశంపార్టీ తరపున మద్దతు తెలియజేయమని కోరారు. దీనికి లలిత కుమారి మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతుతో పాటుగా చంద్రబాబునాయుడు తోడుగా ఉంటారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 14,15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయతీలకు వెంటనే ఇవ్వలని అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిదులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు, రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ సభ్యుడు ఇజ్జురోతు ఈశ్వరరావు, విజయనగరం జిల్లా సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు రౌతు స్వామినాయుడు, విజయనగరం జిల్లా పంచాయతీ రాజ్ చాంబర్ సభ్యులు లెంక పల్లి శ్రీనివాసరావు, కూనిశెట్టి గోవిందరావు, కంది అప్పన్న, పలు గ్రామ సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో అన్ని పార్లమెంటు అసెంబ్లీ స్థానాలనూ కైవసం చేసుకుంటాం



గరివిడి, నవంబర్ 16 ప్రభాతవార్త

జిల్లాలో గల పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన బాగస్వామ్య పక్షాలతో కైవసం చేసుకోవడం ఖాయమని జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున దీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలనూ ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్రంలోని జగన్ పాలనకు త్వరలోనే ముగింపు పడనుందని టీడీపీ జిల్లా అద్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. గురువారం సాయంత్రం చీపురుపల్లి టీడీపీ కార్యలయం వద్ద నియోజకవర్గస్థాయి టీడీపీ జనసేన ఆత్మీయం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేనల ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలు, పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఏ ఒక్కరికీ మేలు చేయలేదని విమర్శించారు. కార్మిక, కర్షక, ఉద్యోగి, పెన్షనర్లు, విద్యార్థి, నిరుద్యోగులు, మహిళలు ఇలా అన్ని వర్గాలనూ దగా చేశారని ఆరోపించారు. వైసిపి నాలుగున్నరేళ్ళ పాలనలో అభివృదిధ పూర్తిగా కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతమే ధ్యేయంగా వైసిపి ఓటమే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేద్దామని టీడీపీ, జనసేన శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన చీపురుపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త విసినిగిరి శ్రీనివాసరావు, రౌతు కృష్ణవేణి, యడ్ల సంతోష్, తుమ్మగంటి సూరినాయుడు, రేగిడి లక్ష్మణరావు, సాసుబిల్లి రామునాయుడు, ఎచర్ల లక్ష్మినాయుడు, సిగ తవిటినాయుడు, టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు పైల బలరాం, తాడ్డే సన్యాసినాయుడు, చనమల మహేశ్వరరావు, బలగం వెంకటరావు, ముల్లు రమణ, మహంతి అప్పలనాయుడు, శనపతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

కురుపాం, నవంబర్ 16 ప్రభాతవార్త



రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం జనసేనపార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని కురుపాం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి జోష్యం చెప్పారు. గురువారం కురుపాం నియోజకవర్గం కేంద్రం లో తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింఇ. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగదీశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసమే తెలుగుదేశం జనసేన పార్టీల కలియక జరిగిందని ఆమె తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరాచక పాలన జరుగుతుందని ప్రభుత్వం అవినీతిపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులు, కేసులు బనాయిస్తున్నారన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ది చెబుతారని ఆమె అన్నారు. విజయనగరం జిల్లా జనసేన నాయకులు లోకం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకే తెలుగుదేశం పార్టీతో కలిసి జనసేన పార్టీ రాజకీయ బాగస్వామిగా ముందుకు వెళుతుందని తెలిపారు. కురుపాం నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల పక్షాన తెలుగుదేశం జనసేన పార్టీలు నిలబడి పోరాటాలు చేస్తుందని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఆంధ్రద్రేశ్‌గా మార్చేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ, రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు నాగులచవితి పండుగ

విజయనగరం అర్బన్, నవంబర్ 16 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్దలతో శుక్రవారం నాగుల చవితి పండుగను జరుపుకుంటూ వేకువజాము నుంచే భక్తులు ఆ నాగేంద్రుడుని కాపాడమని కోరుకుంటూ నిర్ణీత సమయంలో పుట్టల వద్దకు వెళ్ళి పుట్టలో పాలు, నువ్వుల ఉండలు, పసుపు, కుంకుమతో పాటు పాలు పోసి మమ్మలను అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండేటట్లు దీవించని ఆ నాగేంద్రుడుని కోరుకుంటారు. మా ఆరోగ్యం, ఆయుష్షు ఉంటే వచ్చే సంవత్సరం అత్యంత భక్తి శ్రద్దలతో నీ పండుగను చేసుకునేందుకు మాకు అన్ని విధాల సహకరించాలి నాగరాజా అంటూ భక్తులు వేడుకుంటూ పండుగను వైభవంగా జరుపుకుంటారు.

## మరుపల్లిలో వై నీడ్స్ జగన్ కార్యక్రమం



గజపతినగరం, నవంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని మరుపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం వై. నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పీటీసీ గార తవుడు గ్రామంలో తొలుత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల డాష్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురువేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అభివృదిధ, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మళ్ళీ అధకిఆరంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గెద్ద దమయంతి, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, జెసిఎస్ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ రెడ్డి పద్మావతి, గద్ద రమేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘోషాసుపత్రిలో బాలింతలకు బేబి కిట్స్ పంపిణీ

విజయనగరం అర్బన్, నవంబర్ 16 ప్రభాతవార్త



సేవ చేసే అవకాశం అందరికీ లభించదు. అలాంటి అవకాశాన్ని విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్రకు దక్కింది. తండ్రి బాటలోనే తానుకూడా నడించేందుకు అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చిన్నశ్రీను సోల్జర్ అనే సేవ సంస్థ ద్వారా పది మందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తూ మంచిని పెంచుదాం, మంచిని పంచుదాం అనే నినాదంతో పది మందికి మెచ్చుకునేలా ముందుకు సాగుతుంది. గురువారం విజయనగరం ఘోషాసుపత్రిలో బాలింతలకు బేబి కిట్లు పంపిణీ చేసి అందరి మన్ననలు పొందారు. అనంతరం ఆమె యాజమాన్యంతో మాట్లాడి ఆసుపత్రి ఆవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జాతీయ ప్రెస్ దినోత్సవ సందర్భంగా ఆమె విలేకర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోటవాసు, జాకీరుహుస్సేన్, శ్రీనివాస్, రామకృష్ణ తదితర సభ్యులు పాల్గొన్నారు.

17-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:10 AM Page 1



# రూ.3కోట్లతో కుమారస్వామి కొండ ఆధునీకరణ

## - పనులను పరిశీలించిన చైర్మన్




కుమారస్వామి కొండపై పనులు పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత అనుబంధ ఆలయాలకు మహర్ధశ వచ్చింది. ఈ నేపధ్యంలో ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కుమారస్వామి తిప్పపైవెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయాన్ని రూ.3కోట్లతో ఆధునీకరిస్తున్నారు. ఈ పనులను గురువారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టర్లను కోరారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో తూర్పు వైపున భక్తకన్నప్ప కొండ, ఉత్తరాన కనకాచలంపై దుర్గమ్మ కొండ, ఈశాన్యంలో సుబ్రమణ్యం స్వామి పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో నవసంధి వినాయకులు, దక్షిణా దక్షిణ కాళిమాత ఆలయం వెలసి భక్తులను ఆధ్యాత్మిక ప్రపంచంలో ఓలలాడజేస్తున్నాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సుమారు20 నెలల క్రితం నియమింపబడ్డ పాలకమండలి సారధ్యంలో పురాతన అనుబంధ దేవాలయాలకు మహర్ధశ వచ్చిందని చెప్పవచ్చు.

**రూ.3కోట్లలో కుమారస్వామి కొండకు అందాలు:**

పట్టణ నడిబొడ్డులో వెలసివిజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయాన్ని భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆధ్యాత్మిక చింతన వెల్లివెరిసేటట్లు తీర్చి దిద్దుటకు నిర్ణయించారు. ఈ నేపధ్యంలో రూ.3కోట్లతో ఆధునీరకరిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఆలయానికి చుట్టు 40 అడుగుల ప్లాట్‌ఫారం ను నిర్మిస్తున్నారు. ఇందుకు గాను కొండపై 83 పిల్లర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఇప్పటికే 41 పిల్లర్లను ఏర్పాటు చేసారు. ఈ పిల్లర్లపై ప్రత్యేక శ్లాబు ఏర్పాటు చేయనున్నారు. ఆడికృత్తిక మహోత్స వాల సందర్భంగా ఆలయానికి కనీసం మూడు నుంచి నాలుగు లక్షల మంది భక్తులు దర్శించు కుంటారు. మొక్కులు తీర్చు కుంటారు. ఈ నేపధ్యంలో కొండపై కుమారస్వామి కొండ దిగువ నారదపుష్కరిణి ఏర్పాటు చేయబడింది ఇక్కడ తలనీలాలు సమర్పించుకొని స్నాన మాచరిస్తున్నారు. అయితే రాబోవు రోజుల్లో ఆలయం పక్కనే కళ్యాణ కట్ట స్నానమాచరించటానికి స్నాన ఘట్టాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే నీటి సదుపాయం కల్పించబడుతుందని చైర్మెన్ వివరించారు. ఈ పనులు మరో నెల రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను సూచించారు.

**వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణం: చైర్మెన్**

శ్రీకాళహస్తీశ్వరాలయం పురాతన ఆలయాల పునర్నిర్మాణం, జీర్ణోద్ధారణకు అవకాశం కల్పిస్తుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. శతాబ్దాల నాటి ప్రసన్న వరదరాజస్వామి ఆలయం శిధిలావస్థలో ఉండగా రూ.7కోట్లతో పునర్నిర్మాణం చేపట్టినట్లు వివరించారు.

పునాదులు పూర్తిచేసుకొని శ్లాబ్ దశకు పనులు వచ్చాయని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. తాను పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత అనుబంధ ఆలయాలన్నింటిని బాగు చేయుటకు చర్యలు తీసుకున్నామన్నారు.

తన హయాంలో గిరిప్రదక్షిణ రోడ్డు రూ.18కోట్లతో చేపట్టామన్నారు. భక్తులకు సదుపాయాలు కల్పించే కైలాసదన్ లో 125గదుల సత్రాలను రూ.12కోట్లతో చేపట్టి పూర్తిచేసామన్నారు.

అక్కడకు రోడ్డు రూ.3కోట్లతో నిర్మించామన్నారు. 8 అనుబంధ ఆలయాలను జీర్ణోద్ధారణ గావించి కుంభాబిషేకం జరిపించినట్లు తెలిపారు.

# తిరుమల సమాచారం

## చంద్రప్రభపై చల్లనితల్లి



**తిరుపతి,నవంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ముగింపుకు చేరుకొంటున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవరోజు గురువారం రాత్రి అలిమేలుమంగ చంద్రప్రభవాహనంపై అధిరోహించి భక్తులను కటాక్షించారు. సాయంత్రం నిత్యకైంకార్యలు ముగించుకున్న ఉత్సవమూర్తి పద్మావతిని విశేషాభరణాలంకృతుల్ని చేసి వాహనంపై అధిరోహింపజేశారు. అమ్మవారు గజ,అశ్వ, కళాబృందాల నడుమ మంగళ వాయిద్యాలతో ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తుల కర్పూర నీరాజనాలు అందుకున్నారు. భక్తులు పద్మావతి దేవీ నమోనమ: అంటూ నామస్మరణలతో తిరుచానూరు మాఢవీధులు భక్తితో నిండిపోయాయి. ఈ వాహనసేవలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు. - ఉదయం సూర్యప్రభపై అలిమేలుమంగ: కార్తీకబ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం పద్మావతిఅమ్మవారు అలిమేలుమంగ సూర్యప్రభను వాహనంగా చేసుకుని వేంచేసి దర్శనమిచ్చారు. ఆలయమాఢవీధుల్లో అమ్మవారు కరుణామయిగా కటాక్షించడం భక్తులకు ఆనందం.

# చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపై అనుమానాలు : సజ్జల



**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపై వచ్చిన వైద్య నివేదికలపై పలు అనుమానాలు ఉన్నాయని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నివేదికలు వైద్యులు ఇచ్చినవా, రాజకీయ వైద్యులు ఇచ్చినవా అనే సందేహం కలుగుతుందన్నారు. ఆయనకు గుండె ఎన్‌లార్జ్ అయిందంటూ స్టంట్ వేయకుండా, అంబులెన్స్ వెంట పెట్టుకుని జనం మధ్య తిరగవచ్చునడం అనడం, క్యాన్సర్ లాంటి వ్యాధులకు పరీక్షలు జరపాలనడం చూస్తుంటే ఓ నాటకంలా ఉందన్నారు. గురువారం ఆయన వైకాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి ప్రజలకు తెటతెల్లమైందన్నారు. ఆయన నేరాలకు సీఐడీ దగ్గర పక్కా ఆధారాలున్నాయన్నారు. ఆయన కేసుల నుంచి తప్పించుకోలేరన్నారు. అటువంటి చంద్రబాబు జైలులో ఉన్నా, బయట వున్నా తమ పార్టీ వచ్చే నష్టం లేదన్నారు. టీడీపీ, జనసేన మరో కొత్తనాటకం మొదలు పెట్టారన్నారు. మేనిఫెస్టో పేరుతో నాటకాలాడుతున్నారన్నారు. ప్రజల చెవిలో పువ్వులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. తెలంగాణలో చంద్రబాబు కాంగ్రెస్‌ను గెలిపించడానికి కృషి చేస్తున్నారు. జనసేన నేత బిజెపితో పొత్తు పెట్టుకున్నారన్నారు. ఈ క్రమంలో వాళ్ళిద్దరితో కలిసి ఏపీలో పొత్తు ఉంటుందన్నట్లు బిజెపి నేత దగ్గుపాటి పురందేశ్వరి ప్రయత్నిస్తున్నారు. ఇదేక్కడి మోసమన్నారు. పురందేశ్వరికి సొంత పార్టీపై నమ్మకం లేదని, చంద్రబాబుకు మళ్ళీ అధికారం అందించాలనే ఆసక్తి ఎక్కువగా కన్పిస్తుందన్నారు. తమ నాయకుడు జగన్ స్పష్టంగా ప్రకటించారని, ఎవ్వరితో పొత్తుపెట్టుకోదు.

# ఆర్డీఓ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సువర్ణకుమారి ఇంట్లో ఎసిబి సోదాలు

## - ఆదాయానికి మించిన ఆస్తుల ఫిర్యాదుతో తనిఖీలు



స్వాధీనం చేసుకున్న నగదు

**నంద్యాల నవంబర్ 16,ప్రభాతవార్త ప్రతినిధి** ఉమ్మడి కర్నూలు జిల్లా నంద్యాల ఆర్డీఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉన్న సువర్ణకుమారి కర్నూలులో నివాసం ఉంటున్న ఇంట్లో సోదాలు నిర్వహించారు. నంద్యాల పనిచేస్తున్న సువర్ణకుమారి భర్త రాకేష్ కూడా విజయవాడలోని ఆర్డీఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్‌గా ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఏసిబి డిఎస్పీ వెంకటాద్రి ఆధ్వర్యంలో సుమారు పది మంది బృందం కలిసి సోదాలు చేపట్టారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న ఫిర్యాదుతో ఈ దాడులు చేపట్టారు. గతమూడేళ్ళ క్రితం వరకు కర్నూలు ఆర్డీఓ కార్యాలయంలోనే పని చేశారు. ప్రస్తుతం నంద్యాలలో పని చేస్తున్నారు. సోదాలలో కొన్ని లక్షల రూపాయ నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ మొత్తాన్ని ఆమె సమక్షంలో కౌటింగ్ చేసి ఆమెకు రషీదును ఇచ్చారు. లాకర్నుఉ కూడా పరిశీలిస్తున్నట్లుగా వారు తెలిపారు. నంద్యాల ఆర్డీఓ కార్యాలయంలో కూడా ఏసిబి అధికారులుదాడులు చేసి రికార్డులను పరిశీలించారు. రిజిష్టర్లను తీసుకెళ్ళారు. సిబ్బంది పోన్లను స్వాధీనం చేసుకున్నారు. మూడు బృందాలుగా విడిపోయి డైరీలను, కంప్యూటర్ హార్డ్ డిస్కులను పరిశీలించారు. ఒక బృందం కర్నూలులో సాదా చేయగా మరో బృందం బనగానపల్లెలోని మరో కేసు విషయమై అక్కడ తనిఖీలు నిర్వహించారు. స్వాధీనం చేసుకున్న డబ్బును ఇంకా లెక్కించటంతో ఏ అర్ధరాత్రో పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. దాడుల్లో ఏసిబీ అధికారులు కడప నుంచి ఏసిబి అధికారి శ్రీనివాస్‌రెడ్డి బృందం, కర్నూలు నుంచి ఏసిబి అధికారి సుబ్బరాయుడు బృందాలు విడివిడిగా దాడులు చేపట్టారు. పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉందని అధికారులు తెలిపారు. సోదాలు విషయం తెలియడంతో ఎక్కడికక్కడ తమ కార్యాలయాల నుండి వెళ్లిపోవడం విశేషం.



# దేవదేవుని అనుగ్రహం కోసం - సంకల్పంతో యజ్ఞం

## - విశేషమైన రోజుల్లో సామాన్య భక్తులకు అవకాశం

**తిరుమల,నవంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత తిరుపతి అలిపిరి సప్తగోప్రదక్షిణ మందిరంలో నిర్వహించతలపెట్టిన "శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం"సామాన్యభక్తులకు కూడా అవకాశం కల్పించేవిధంగా ఉందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఏడుకొండలస్వామి పాదాలక్రింద తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు ఇఒ చెప్పారు. హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా అలిపిరిలోని సప్తగోప్రదక్షిణ మందిరంలో ఈనెల 23వతేదీ ఉదయం 9గంటలకు నిర్వహించ తలపెట్టిన శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం ,ఏర్పాట్లు, భక్తులకు సదుపాయాలు తదితర వాటిపై గురువారం ఉదయం టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీవేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్,పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ సామాన్యభక్తులు హోమం, యాగం నిర్వహించడం చాలా ఖర్చుతోకూడుకుందన్నారు. భక్తుల కోరిక మేరకు శ్రీవారి పాదాల వద్ద ఈ హోమం నిర్వహించడం శుభప్రదమన్నారు. ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఈ హోమం నిర్వహించనున్నామని త్వరలో శాశ్వత హోమ వేదికను ఏర్పాటుచేసి, ఈ హోమంలో పాల్గొనే గృహస్థులకు (ఇద్దరికి)వెయ్యిరూపాయలు టిక్కెట్ ధరగా నిర్ణయించామన్నారు. ప్రతిరోజూ 50 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో, 50 టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో ,వర్చువల్ టిక్కెట్లు ఎంతమందిఅయినా కొనుగోలుచేసి పాల్గొనవచ్చని ఇఒ వివరించారు. ఇక్కడ భక్తులకు సదుపాయాలు కల్పించామన్నారు.

# పద్మావతి అమ్మ పంచమీతీర్థానికి ఏర్పాట్లు

## - సాఫీగా ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు

**తిరుపతి,నవంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో ఎంతో విశిష్టమైన అమ్మవారి పంచమీతీర్థం ఘట్టం రేపు(శనివారం) జరగనుంది. ఈ చివరిఘట్టంలో పవిత్రమైన పుష్కరిణి స్నానాలకు భక్తులు తిరుపతి,తిరుచానూరు పరిస రాల్లోనుండేగాక తమిళనాడు, నెల్లూరు జిల్లా వాసులు భారీగా తరలివస్తారు. ఈ కారణంగా భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ ఏర్పాట్లను గురువారం మధ్యాహ్నం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ అర్చకులు పరిశీలించారు. పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు క్యూలైన్లు, హోల్డింగ్ ప్రాంతాలతోబాటు ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు పరిశీలించారు. పంచమీ తీర్థం పుణ్యఘడియలు రోజంతా ఉండటంతో భక్తులు ఎక్కడా ఆతృతపడకుండా ప్రశాంతంగా పుణ్యస్నానాలాచరించాలన్నారు. పుష్కరిణిలో 12వేలమంది భక్తులు ఒక్కసారిగా పుణ్యస్నానాలా చరించే అవకాశం ఉందన్నారు. ఇలా రెండు విడుతలుగా భక్తులను అనుమతించి స్నాన మాచ రించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా 1,800మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధులునిర్వహిస్తారు. తిరుచానూరుకు ప్రవేశించే ప్రధాన మార్గాలు ట్రాఫిక్ మళ్ళిస్తున్నారు. లోపలకు .బయటకు వాహనాలు రాకుండా బారికేడ్లుతో మూసేశారు.



# పంటల బీమాపధకాన్ని సక్రమంగా అమలు చేయాలి : ప్రత్యేక కమిషనర్ హారికిరణ్

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలవుతున్న వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా పథకాన్ని ఏవిధమైన లోటుపాట్లు లేకుండా సక్రమంగా అమలు చేసి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వ్యవసాయశాఖ ప్రత్యేక కమీషనర్ హారికిరణ్ అధికారులను ఆదేశించారు. ఈపథకం అమలు వ్యవసాయ శాఖ అధికారులు, ప్రణాళిక, ఉద్యానశాఖాధికారులు, భీమాకంపెనీ ప్రతినిధులతో మంగళగిరిలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో హారికిరణ్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఖరీఫ్‌లో ఇప్పటి వరకు జరిగిన పంటకోత ప్రయోగాలపై డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ అధికారులు నివేదిక అందచేసారు. పంటల దిగుబడి వాతావరణ ఆధారిత పంటల భీమా అమలుకు సంబందించిన అంశాలపై చర్చించారు. పంటకోత ప్రయోగాలను నిర్వహించి పంటల దిగుబడులను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు.

# 1000 కోట్ల ఆదాయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి

## 408 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం విక్రయానికి గ్లోబల్ టెండర్లు

**రాజంపేట అర్బన్, నవంబరు 16 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల ఆదాయంపై దృష్టి సారించింది. అటవీశాఖ వద్ద పేరుకుపోయి ఉన్న ఎర్రచందనం నిల్వలను బయ్యర్లకు విక్రయించేందుకు రాష్ట్ర అటవీశాఖకు అనుమతినిచ్చింది. ప్రపంచంలోనే అరుదుగా దొరికే ఎర్రచందనం వృక్షసంపద రాయలసీమలోనే లక్ష వేల ఎకరాల విస్తీర్ణంలో అడవుల్లో ఉన్నాయి. ఎర్రచందనం స్మగ్లర్లు పెద్దఎత్తున అడవులను కొల్లగొట్టి అక్రమ రవాణా చేస్తుండగా అటవీశాఖ అధికారులు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఉన్నారు. ఈ దుంగలను విక్రయించడం ద్వారా ఖజానాకు ఆదాయం చేకూరేలా చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్..... గురువారం రాష్ట్రంలో ఎర్రచందనం డిపోల్లో ఉన్న 408 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను విక్రయించేందుకు అంతర్జాతీయ బిడ్డింగ్‌ను నిర్వహిస్తూ టెండరు ఉత్తర్వులు జారీ చేశారు. దేశంలోనే కాకుండా ఎర్రచందనం ఇష్టపడే జపాన్, చైనా, థాయిలాండ్, మలేషియా తదితర దేశాల్లోని అంతర్జాతీయ ఏజెన్సిలకు కూడా తెలిసేలా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఎండి ఎకె నాయక్ టెండర్లను ఆహ్వానించారు. 408.546 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను విక్రయించనున్నారు. ఈ.టెండర్ కం వేలం పద్ధతి ద్వారా విక్రయించనున్నారు.

రాష్ట్రంలో ఎర్రచందనం దుంగలను 18వ విడత వేలం వేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ పిలిచిన టెండర్ ప్రకారం ఈనెల 29న ఈ-టెండర్ కం ఆక్షన్ జరుగుతుంది. ఆ తర్వాత మిగిలిన దుంగల వేలం డిసెంబరు 6న జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ టెండరు నోటీసును ప్రకటించింది.

# కరుణించవమ్మా నాగమ్మ! - నేడు నాగులచవితి

**శ్రీకాళహస్తి, నవంబర్ 17 ప్రభాతవార్త** దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్ధిని నాగులచవితి పండుగ అంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్ధినాడు జరుపుకుంటారు. ప్రకృతి మానమ మనుగడకు జీవనాధారమైనది కనుక దానిని దైవస్వరూపంగా భావించి మన పూర్వీకులు చెట్టును, పుట్టను, రాయి, రప్పను, కొండ, కోనను, నదులను, పర్వతాలను ఇలా సమస్త ప్రాణకోటికి దైవస్వరూపంగా చూసుకుంటూ పూజిస్తున్నారు. ఇదే మన భారతీయ సంస్కృతి, సంప్రదాయం. ఇందులో భాగంగానే నాగుపామును కూడా నాగరాజు,నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు. మన పురాణాల్లో నాగులచవితి గురించి ఎన్నో గాథలు ఉన్నాయి. దేశమంతట పలు దేవాలయాల్లో మెలికలతో ఉన్న నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తుంటాయి. ఈ నాగులచవితినాడు నాగేంద్రుని భక్తిభావంతో అర్చిస్తే సర్వరోగాలు హరించి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం. నాగుల చవితి రోజున ప్రత్యక్ష్యంగా పుట్టలను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విషసర్పం కూడా శ్వేతతత్వం పొంది, అందరి హృదయాల్లో నివసించే శ్రీమహావిష్ణువునకు తెల్లని ఆదిశేషువుగా మారి శేషపాన్పుగా మారాలని కోరికతో చేసేదే. ఈరోజున పుట్టలో పాలుపోసి నాగపూజ చేసి చలిమిడి, చిమ్మిలి, అరటిపళ్ళు, తేగలు తదితరాలు నివేదన చేస్తారు. సన్నిధివీధిలోని జలవినాయకుని సమీపంలో ఉన్న నాగులవిగ్రహాలకు పూజలు చేసేందుకు నేడు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా ముత్యాలమ్మగుడి,



ఏడుగంగమ్మలగుడి, అంకాళమ్మగుడి, బంగారమ్మకాలనీ సమీపంలోను, దక్షిణకాళీమాతా ఆలయం ఆవరణలో ఉన్న నాగులపుట్ట వద్ద నేడు నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. ఇక శ్రీకాళహస్తి-పిచ్చాటూరురోడ్డులో ఉన్న నాగాలమ్మ పుట్ట వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

# శ్రీ పీఠంలో వైభవంగా 3వరోజు మహాశక్తి యాగం

## - ఆరు కోట్లకు చేరిన లలితా సహస్రనామ పారాయణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 16, ప్రభాతవార్త :** కాకినాడ శ్రీ పీఠంలో స్వామి పరిపూర్ణానంద దివ్య ఆశీస్సులతో నిర్వహిస్తున్న మహాశక్తి యాగం 3వరోజు అత్యంత వైభవంగా జరిగింది. సుమారు 13వేల మంది మాతృమూర్తులు శతకోటి కుంకుమార్చనతో లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుత్తరిణి పీఠాధిపతి శ్రీశ్రీ శివానంద దీక్షిత విచ్చేసి అనుగ్రహభాషన చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు బగలాముః అమ్మవారిని దర్శించుకుని స్వామిజీ ఆశీస్సులు తీసుకున్నారు. నేటితో ఆరు కోట్లకు పైగా లలితా సహస్రనామ పారాయణ సంఖ్య పూర్తయ్యిందని స్వామిజీ తెలిపారు. సహస్రావధాని గడిమెల్ల ప్రసాద్ తమ సందేశాన్ని భక్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సొంత ఊరు నుండి బయలు దేరి ఇక్కడికి వచ్చే వరకు అన్నీ గుర్తున్నాయని, వచ్చాక 12 వేలకు పైగా ఐశ్వర్యాంబిక అమ్మవార్లు కనిపిస్తున్నారన్నారు. ఇంతమందిని ఒకే రకంగా ఒకే బాషగా దర్శించడం చాలా ఆనందంగా ఉందని, శతకోటి కుంకుమార్చన అంటే ఎలా సాధ్యమవుతుందో అనే అనుమానం పోయిందన్నారు. ఇది ఒక్క పరిపూర్ణానంద స్వామిజీకి సాధ్యమన్నారు. పరిపూర్ణానంద స్వామిజీ చేస్తున్న ఈ కార్యక్రమాన్ని చూసాక ఇంతేనా అన్నట్లు మహాలక్ష్మిని లలితాదేవిని ఆరాధించడం చూసి సంభ్రమాశ్చర్యానికి గురి అయ్యాను అన్నారు. అనంతరం కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ చేశారు.




సాయంత్రం నాలుగు గంటలకు కాకినాడ కర్ణాటక సంగీత కళాకారులుచే ఏర్పాటు చేసిన పంచరత్న సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రాత్రి ప్రత్యేక పల్లకిలో చండై వాయిద్యం నడుమ గోశాల ప్రాంగణంలో ఉత్సవ మూర్తులకు ఊరేగింపు నిర్వహించారు. కోటి దీపోత్సవం కార్యక్రమంలో భక్తులు పాల్గొని దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బగలాముః మాత ఆశీస్సులు తీసుకున్నారు.

# గురుదక్షిణామూర్తికి విశేష పూజలు

## - అశేష సంఖ్యలో హాజరైన భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణా మూర్తికి గురువారం విశేష అభిషేకాలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని కర్నాల వీది, చెన్నై రోడ్డులో వెలసిన షిరిడిసాయి మందిరాల్లో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి రోజూ ధార్మికత విల్లివిరుస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ



సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు.

ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణా మూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

# వార్త

శుక్రవారం, 17 నవంబర్, 2023




## పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



11లో

## ప్రజలతోనే వైకాపా పొత్తు : విజయసాయి



విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజలతోనే వైకాపా పొత్తు, నెరవేర్చిన హామీలే ధైర్యం, జనమే తమ నమ్మకం అన్న నినాదంతో సీఎం జగన్ ముందుకు దూసుకుపోతున్నారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ప్రజలపై నమ్మకంలేని విపక్ష పార్టీలు పొత్తులతో ప్రజానేత సీఎం జగన్ ఢీ కొట్టాలని చూస్తున్నాయని, ప్రజాబలం ముందు ఏ పొత్తులైనా చిత్తుకాక తప్పదని ఆయన చెప్పారు. గురువారం ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలను ప్రస్తావించారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం ఎన్టీఆర్ ను గౌరవించి జిల్లాకు ఆయన పేరు పెట్టిన సీఎంజగన్‌ని తిట్టడమే పనిగా పెట్టుకొని తన తండ్రిని వెన్నుపోటు పొడిచిన చంద్రబాబును శిక్ష పడకుండా పురంధేశ్వరి పడుతున్న తాపత్రయం చూసి భగవంతుడు కూడా ఆమెను క్షమించడని ఆయన అన్నారు. చంద్రబాబు కళ్లలో ఆనందం కోసం పురందేశ్వరి చేస్తున్న విన్యాసాలు వర్ణించలేనివన్నారు.

# పారిశ్రామిక పెట్టుబడులకు ఏపి దిక్సూచి

### - మంత్రి అమర్నాథ్ వెల్లడి



విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా గణనీయమైన అభివృద్ధిని సాధించిందని పారిశ్రామిక పెట్టుబడుల విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే దిక్సూచిగా నిలిచిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పారిశ్రామిక రంగం కుదేలైందని జగన్మోహ న్‌రెడ్డి ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం ఊపు అందుకుందన్నారు. పారిశ్రామికంగా ఆర్థికంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిన రాష్ట్రాల కన్నా మెరుగైన స్థానంలో ఉందన్న విషయాన్ని ఆర్బీ నివేదికల్లో పేర్కొన్నా అంశాలను మంత్రి ప్రస్తావించారు. 2019లో తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాష్ట్ర జిఎస్‌డిపి 22వ స్థానంలో ఉందని 2022-23సంవత్సరంలో మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుందని, పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే దీనికి కారణమని, ఈ ప్రగతి సూచికలను చూసి పార్టీ పరంగా ప్రభుత్వపరంగా గర్వపడు తున్నామని మంత్రి చెప్పారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి గణనీయంగా జరిగిందని ఆర్బీఐ ఇచ్చిన నివేదిక ఆధారంగా 2019లో మన రాష్ట్ర 22వ స్థానంలో ఉంటే నేడు మూడో స్థానంలో ఉంటే నేడు మూడో స్థానంలో నిలించిందని గుజరాత్ తర్వాత మన రాష్ట్రమే పారిశ్రామిక పెట్టుబడులలో రెండో - మిగతా 11లో

## విశాఖ రైల్వేజోన్ పనుల్లో కదలిక

-రూ.106 కోట్లతో జోన్ భవన నిర్మాణానికి రైల్వేబోర్డు ఆమోదం



11లో

## నన్ను, నా భూమిని రక్షించండి

-విశాఖ జిల్లా వైకాపా అధ్యక్షుడు కోలా గురువులపై ఫిర్యాదు



11లో

## పంచ గ్రామాల ఇళ్ల యజమానులకు ఊరట

-ఇళ్ల మరమ్మతులకు అనుమతిస్తూ ప్రభుత్వ ఆదేశాలు



11లో

## జడ్పీ వైస్ చైర్మన్‌గా సుంకరి గిరిబాబు ఏకగ్రీవం



11లో

## గడపగడపకు వెళ్లి జగనే ఎందుకు కావాలో వివరించిన ఆడారి




11లో

## ముత్తంశెట్టి సమక్షంలో 4వ వార్డు జనసేన సైనికులు వైసీపీలో చేరిక

విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 4వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు వేముల ఈశ్వర్‌రెడ్డి తన అనుచరులతో వైసీపీలో చేరారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జనసేన పార్టీ 50 మంది జనసైనికులకు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలకడం జరిగింది. ఈసం దర్భంగా ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో మేము మెగాస్టార్ చిరంజీవిపై అభిమానంతో ఆయన తమ్ముడైన పవన్‌కళా ్యణ్ జనసేన పార్టీని స్థాపించి పార్టీకి ఒక విది విధానాలు లేకుండా ప్రజలకు ఏమి చేస్తామో చెప్పకుండా వైసీపీని నాయకులను తిట్టడమే పని పట్టుకోవడం అంతేకాక మేమంతా పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేయాలని చూస్తే ఆయన మాత్రం ఒంటరిగా పోటీ చేయకుండా పక్కపార్టీ వారి జెండాలు పట్టుకొనే కూలీలుగా మమ్ముల్ని చేసారని ఇది నచ్చక సీఎం జగన్మోహన్‌రెడ్డి కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయం వాలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందిం చడం తోపాటు ప్రభుత్వం అధికారులు కార్యాలయాలు చుట్టూ తిరిగే పరిస్థితిని మార్చి నూతన సంస్కరణలతో సరికొత్త పాలనకు శ్రీకారం చుట్టడం అలాగే మా సొంత అన్నయ్యకు సదరన్ సర్టిఫికేట్ కోసం గత ప్రభుత్వాలులా కాకుండా వైసీపీ ప్రభుత్వం గడప దగ్గరకే సత్వరమే పనులు సేవలు అందుతున్నాయిని మచ్చుకైనా మచ్చలేని పాలన నచ్చి వైసీపీలోకి చేయడం జరిగింది. అని వైసీపీ లక్ష్యంతో పని చేసి పార్టీ గెలుపుకు కృషి చేసి భీమిలిలో అవంతిని గెలుపుకు బాధ్యతతో పని చేస్తానన్నారు. మాజీమంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు, 4వ వార్డు వైసీపీ పార్టీ శ్రేణులు మాజీ జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సుస్థిర సుభిక్ష పాలన జగనన్నతోనే సాధ్యం

### - మాజీమంత్రి ముత్తంశెట్టి



విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీమంత్రి భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి బాలరాజు ముఖ్య అతిథులుగా వార్డు ప్రెసిడెంట్ పాలరమణా రెడ్డి ఆధ్వర్యంలో 4వ వార్డులో రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి చేతుల మీదుగా వైసీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి మాట్లాడుతూ అన్నివర్గాల వారికి వివక్ష చూపని పాలనకు జగనన్నే నిదర్శనం మరి అలాంటి పాలన మీకు కావాలంటే రాబోయే ఎన్నికల్లో వైసీపీనే గెలిపించేలా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భీమిలిలో నున్ను గెలిపించాలని అలాగే ఈ రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమంని వాడవాడలా ప్రతీ గడపకు చేరేలా ఈ నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించిన పాలనను చెరేలా నాయకులు కార్య కర్తలు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే విషయాన్ని వివరణ పూర్వకంగా తెలిపే బుక్ లెట్‌ను మహిళలకు అవంతి శ్రీనివాసరావు బాలరాజు చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. మాజీమంత్రి భీమిలి నియోజ కవర్గం పరిశీల కులు పసుపులేటి బాలరాజు ఈశ్వర్‌రెడ్డి, 4వ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు : కెకె రాజు



10లో

## మాజీ ఎమ్మెల్యే ఈశ్వరికి కారు ప్రమాదం

11లో

## కాఫీ గిరిజన రైతులు దళారీలను నమ్మొద్దు

-కాఫీ కొనుగోళ్లను ప్రారంభించిన జిసిసి ఎండి సురేష్‌కుమార్



11లో

## ఆసుపత్రి అభివృద్ధికి ముందుకొచ్చిన హెటిరో




11లో



## యాదవ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు..



కశింకోట, నవంబరు 16 (ప్రభాతవార్త)

జిల్లా సంఘం ప్రధాన కార్యాలయం అనకాపల్లి పట్టణంలో జిల్లా ప్రధానకార్యదర్శి కరక సోమ నాయుడు యాదవ్ అధ్యక్షతన,అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఘరణికాల సాయిని ధరావు(బాబురావు)యాదవ్,జిల్లా ప్రధానకార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు,జిల్లా గౌరవ అధ్యక్షులు భరణికాల నరసింహమూర్తి,జిల్లా సీనియర్ నాయకులు ఒమ్మి నర్సింగరావు(వంశి),జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు బంధం వెంకటరమణ గార్ల సమక్షంలో అనకాపల్లి నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గా పంచదార్ల సూరిబాబు యాదవ్,నియోజకవర్గ ప్రధానకార్యదర్శి గా ఒమ్మి రాము యాదవ్,గౌరవ అధ్యక్షులు గా గోకివాడ శ్రీ రాములు యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మొల్లి నాగ యాదవ్ వర్కింగ్ కార్యదర్శిగా కందుల రామ కృష్ణ యాదవ్,సహాయ కార్యదర్శిగా యేదూరి అప్పలరాజు యాదవ్ కోశాధికారిగా అయితా రాము యాదవ్,ఉపాధ్యక్షులుగా ముచ్చి కొండలరావు యాదవ్,బోయిన రమణ యాదవ్,వాయిబోయిన నర్సింగ్ యాదవ్,కోయ్య భాస్కరరావు యాదవ్,ప్రచారకార్యదర్శి గా నంబారు సత్యారావు యాదవ్, మీడియా సెల్ అధ్యక్షులుగా బొట్టా శ్రీను యాదవ్, అధికార ప్రతినిధి గా మొల్లి భాను యాదవ్, సమన్వయకర్త గా బర్ల నాగరాజు యాదవ్, సలహాదారులు గా గోకివాడ నాగేశ్వరరావు యాదవ్, సెక్రటరిగా ఈగల వెంకునాయుడు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా కోన దుర్గాప్రసాద్ యాదవ్,శీర అప్పారావు యాదవ్ లను మిగతా కార్యవర్గ సభ్యులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనకాపల్లి నియోజకవర్గ యాదవ యువజన విభాగం నాయకులు గా కోన ఉమా,పల్లా శ్రీనివాసరావు,ఒమ్మి కొండబాబు,గోకివాడ లోవ కృష్ణ,ముచ్చల సూరి,రేఖా రామకృష్ణ లను నియమించడం జరిగింది.యువత పూర్తి స్థాయి కమిటీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు పంచదార్ల కన్నారావు,ప్రధాన కార్యదర్శి నంబారి రమణ,కశింకోట మండల యాదవ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కరక రాజు,ప్రధాన కార్యదర్శి సారిపల్లి నానిబాబు గార్ల పర్య వేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ సీనియర్ నాయకులు బోయిన శేఖర్ యాదవ్,బోయిన భానుమూర్తి యాదవ్,మొల్లి రమణ యాదవ్, మెట్టపాలెం సర్పంచ్ ముచ్చల రాము, సత్యనారాయణపురం ఎమ్.పీ.టీ.సీ జోగా నాగు,అనకాపల్లి మండలం యూత్ అధ్యక్షులు సారిపల్లి వెంకటేష్, అనకాపల్లి పట్టణ యాదవ నాయకులు జనరల్ రమేష్,పాము సన్నిబాబు,చందక శివ,దేవర వెంకట అప్పారావు,జనరావు సూకర్గాలు,గరగబోయిన శ్రీను,లు మరియు అనకాపల్లి నియోజకవర్గంలో ఉన్న అనకాపల్లి మండలం,అనకాపల్లి పట్టణం,కశింకోట మండలాల్లో ఉన్న యాదవ నాయకులు పాల్గొన్నారు.

## దళిత వాడల్లో శానిటేషన్ పై దృష్టి సారించాలి

**జిల్లా పంచాయతీ అధికారిణి ఆర్ శిరీషరాణి కి వినతి పత్రాన్ని ఇచ్చిన డీవీఎంసీ సభ్యులు**

కశింకోట, నవంబరు 16 (ప్రభాతవార్త)

దళిత కాలనీలో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు,ఎం అప్పలరాజు కోరారు గురువారం ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారిణి ఆర్ శిరీషరాణి కి కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో గడిచిన నాలుగేళ్లలో దళిత కాలనీలో పనులు తీవ్ర స్థాయిలో దళిత కాలనీలు కంపు కొడుతున్నాయని ఆరోపించారు.పల్లెల్లో వ్యాధులు విజృంభిస్తున్నాయన్నారు.కాలనీల్లో శానిటేషన్ దారుణంగా ఉందన్నారు.జల జీవన మిషన్ ద్వారా పనులు పూర్తి కాకపోవడంతో కొన్ని గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారు.జిల్లాలో ఇప్పటివరకు నిర్మించిన మరికొన్ని కాలువలు,మంచి నీరుకి కూడా ఇబ్బంది పడుతున్నారు వాటిపై,డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుకు తీసుకున్న చర్యలపై పూర్తి వివరాలు తెలియజేయాలని వారు కోరుతున్నామన్నారు.

## అలరించిన ఏకపాత్రాభినయం



నక్కపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూల్లో గ్రంథాలయవారోత్సవాల వాలలో భాగంగా 3వరోజు చిన్నారులు వేసిన ఝాన్సీలక్ష్మీబాయి ఏకపాత్రాభినయం పోటీలుపలువురుని అలరించాయి. హెచ్ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో చిన్నారులలో దాగిఉన్న సృజనాత్మకత శక్తులను బయటకు వెలికితీసి ప్రోత్సహించడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. అనం తరం కథలపోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆచా ర్యులు, ఫల్గుణరావు. ఎవిఎల్ఎన్కుమారి, రమేష్బాబు, చిన్నారావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు



నక్కపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త

గ్రంథాలమ ఉద్యమకారుల కృషిఫలితమే నేడు వాటిని వినియోగించుకుంటున్నామని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుని ఎం ఆదిలక్ష్మి అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రం ధాలయంలో గ్రంధాలయాధికారి కెజనార్దన్ ఆధ్వర్యం లో గురువారం 56వ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంధాలయ ఉద్యమానికి కృషిచేసిన పోతూరినాగభూషణం అయ్యంకి వెంకటరమణయ్య,ఎస్ఆర్ రంగనాధన్ వీరికి సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఉద్యమకారుల చిత్రపటాలకు పిడి ఆదిలక్ష్మి పూలమాలలువేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రంధాలయ అభివృద్ధికమిటీ చైర్మన్ ఎఅప్పలరాజు, సిబ్బంది రమణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ వాహనదారుడు ఇన్సూరెన్స్ తప్పనిసరి

**: జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు**

రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామంలో గురువారం జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు నివారణ...తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు నివారణలో ప్రతీ ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ను ధరించాలని అన్నారు. ప్రతీ వాహనదారుడు లైసెన్స్తో బాటు ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. అనుకోకుండా జరిగే ప్రమాదాలు వలన ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగకరమని ఎస్ఐ వివరించారు. ఆన్లైన్ రుణాలను పొంది మోసపోవద్ధని, జరిగే నష్టాలను అవగాహన కల్పించారు. భూతగాదాలు కాని ఏవిధమైన ప్రజల శాంతిభద్రతలు, హక్కులకు భంగం కలిగే వివాదాలను పోలీసులు దృష్టికి తేవాలన్నారు. పోలీసులు, ప్రజలు వేర్వేరు కాదన్నారు. ప్రజల్లో పోలీసులు ఒక భాగమన్నారు. ఈకార్యక్రమంలో జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, కానిస్టేబుల్లు ప్రసాద్రెడ్డి, సురేష్, సిబ్బంది, వాతంగి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు రేపు ప్రధానోపాధ్యాయులకు రంపచోడవరంలో శిక్షణ

రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం పంచాయతీ ఇర్లపల్లి ఆశ్రమోన్నత పాఠశాలలో మండలంలో గల అన్ని ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు లిప్ కార్యక్రమంపై 17, 18 తేదీలు శిక్షణ ఉన్నదని మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర తెలిపారు. రాజవొమ్మంగి మండలంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, గరిజన సంక్షేమ బాలికలు, బాలురు ఆశ్రమోన్నత పాఠశాలలు, ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యంఇఒ.1, యంఇఒ..2 కూడా తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉందని తాతబ్బాయిదొర వివరించారు.

## రాజవొమ్మంగి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామంలో గల సాయి బాబా ఆలయ 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతు న్నాయి. గురువారం రెండో రోజు ఆలయంలో పురోహితులు భయ్యా బానుమూర్తి సాయిబా బాకు ప్రత్యేక పూజలను చేసారు. భారీ ఎత్తున భక్తులు పాల్గొని సాయిబాబాను దర్శించుకొన్నారు. దాతలు సహాకారంతో ఆలయకమిటీ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో 1,500 మంది పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.శుక్రవారం ఉదయం నుండే ఆలయంలో సాయిబాబావారికి పాలాభిషేకం, పుష్పాభిషేకాలను చేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు అన్నారు.

## విశాఖలో ఎస్సైల బదిలీలు

(విశాఖ క్రైం -ప్రభాతవార్త)

విశాఖనగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైల బదిలీలు జరిగాయి.20 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ గురువారం పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఉత్తర్వులు జారీ చేసారు.ఎస్బిలో ఉన్న సిహెచ్ రామదాసును ఎం.వి.పి. క్రైమ్ కు, కె. సతీషను టూటౌన్ లాఅండ్ఆర్డర్ కు, కె. వెంకట సురేష్ను. గోపాల పట్నం క్రైంకు ఈ. చిన్నమ్మనాయుడును పెందుర్తి లా అండ్ ఆర్డర్కు,సిటి వి.ఆర్లో ఉన్న రెడ్డి అసిరితాతను పెందర్తి లా అండ్ ఆర్డర్కు, సిటి విఆర్లో ఉన్న మత్తు శ్రీనును ఎంవిపి లా అండ్ ఆర్డర్కు, అక్కడ ఉన్న ఎన్.సింహాచలంను త్రీటౌన్ లా అండ్ ఆర్డర్కు, సిటి విఆర్లో ఉన్న జి.వాసుదేవరావును ఎయిర్పోర్టు ట్రాఫిక్కు, విఆర్లో ఉన్న ఉమామహేశ్వరరావును పద్మనాభం క్రైంకు, అక్కడ ఉన్న మల్లేశ్వరరావును స్టీల్ప్లాంట్ లా అండ్ ఆర్డర్కు, అక్కడ ఉన్న ఎస్.శ్రీకాంత్ను ఆరిలోవ ట్రాఫిక్కు, స్టీల్ప్లాంట్ లా అండ్ ఆర్డర్లోఉన్న డి.వరలక్ష్మిని ఎయిర్పోర్టు లా అండ్ ఆర్డర్కు, సిటి విఆర్లో ఉన్న బి.రామును ఎయిర్పోర్టు క్రైమ్కు, త్రీటౌన్ లా అండ్ ఆర్డర్లో ఉన్న డి.రామును స్పెషల్ బ్రాంచ్కు, టూటౌన్ లా అండ్ ఆర్డర్లో ఉన్న ఐ.ప్రశాంత్ను సిసిఆర్బికి, అక్కడ ఉన్న ఎ.సత్యారావును ఫోర్త్ టౌన్ క్రైమ్కు, వన్టౌన్ ట్రాఫిక్లో ఉన్న డి.విశ్వనాధంను గాజువాక లా అండ్ ఆర్డర్కు, అక్కడ ఉన్న ఎం.రవికుమార్ను కంచరపాలెం లా అండ్ ఆర్డర్కు,త్రీ టౌన్ ట్రాఫిక్లో ఉన్న ఎల్ఆర్కె నాయుడును సిటి విఆర్కు బదిలీ చేస్తు బదిలీ చేసారు.

## ఉపమాక వెంకన్న ఆలయంలో మనవాళ్ళమహాముసుల తిరునక్షత్రం



నక్కపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త

ప్రసిద్ధపుణ్యక్షేత్రం అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం ఉపమాకగ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసిఉన్న శ్రీకల్కివెంకటేశ్వరస్వామి వారిఆలయంలో మనవాళ్ళమహాముసుల తిరునక్షత్రం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా గురువారం ఉదయం కొండపైగల మూలవిరాట్కు దిగువునగల ఆలయంలోనూ నిత్యకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉపాలయమైన మనవాళ్ళ మహాముసుల మూలవిరాట్కు ఉత్సవమూర్తులకు ప్రత్యేక తిరుమజ్జన కార్యక్రమం నిర్వహించి నూతన వస్త్రఅలంకరణ పూర్తిచేసారు. అనంతరం శ్రీవైష్ణవ గోష్ఠి సభ్యులచే ద్రవిడవేద ప్రభంద పారా యణం జరిగింది. అనంతరం ఆలయ అర్చకబృందం గొట్టుముక్కలప్రసాదాచార్యులు, పీసపాటివెం కటశేషాచా ర్యులు, భాగవతం గోపాలాచార్యులు, ఆధ్వర్యంలో స్వామివారి మూర్తులకు అష్టోత్తర శతనా మ అర్చనలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకప్రసాద నివేదనలు నీరాజన మంత్ర పుష్పములు తీర్ధగోష్ఠి ప్రసాదవినియోగము నిర్వహించారు. ఈకార్యక్రమంలో గోష్ఠిసభ్యులు గొట్టు ముక్కలగాయత్రీదేవి, నందూరివెంకటరాజగోపాలాచార్యులు, నున్నసుభాష్ పలువురు భక్తులు పాల్గొన్నారు.

## గడపగడపలో సంక్షేమం - సంతోషం

**12వ వార్డు నేతాజీ నగర్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో..**

**ఎంవీవీకు ఘనస్వాగతం పలికిన వార్డు ప్రజలు**



ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక 12వ వార్డు నేతాజీ నగర్, దీనద యాల్ పురంలో గురువారం విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ, వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ కలిసి పర్యటించారు. కార్యక్ర మంలో భాగంగా ఎంవీవీకు వార్డు ప్రజలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ప్రతి గడపకు వెళ్ళి ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసు కుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని, ప్రజలే ప్రజా ప్రతినిధులు దగ్గరకు వెళ్ళి సమస్యలు చెప్పకునే వారని కానీ ఇప్పుడు మన ముఖ్యమంత్ర జగన్మోహాన్రెడ్డి పాలనలో ప్రజా ప్రతినిధులే గడప గడపకి వెళ్ళి ప్రజలును కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు ఇజ్జాడ సత్యనారాయణ, సత్తిమందారెడ్డి, కన్నెటీ సుబ్బా రెడ్డి, అల్లంపల్లి రాజబాబు, చొక్కర శేఖర్, మురళి, సుజాత, అర్జున్, శ్రావణి పాల్గొన్నారు.

## సీజనల్వ్యాధులపట్ల విద్యార్థులకు అవగాహన అవసరం

**గురుకులపాఠశాలలో తల్లీబిడ్డలవైద్యనిపుణులు డా.మల్లికార్జునరావు**

కొయ్యూరు, నవంబర్16, ప్రభాతవార్త




సీజనల్వ్యాధులపట్ల విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని, తద్వారా వ్యాధులవ్యాప్తిని నియంత్రించే అవకాశముం టుందని నర్సీపట్నం ఉమానారాయణ హాస్పటల్ వైద్యులు డా.పి.మల్లి ఖార్జునరావు అభిప్రాయపడ్డారు. గురువారం మండలంలోని కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాలలో వైద్యులు మల్లిఖార్జురావు తమ బృందంతోకలిసి పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ-సీజనల్వ్యాధులు, వాటి లక్ష్యణాలు, నిర్మూలనామార్గాలు, ముందుజాగ్రత్తచర్యలు గూర్చి వివరిస్తూ పలుసూచనలు, సలహాలు అందించారు. అనంతరం పాఠశాలలోని 480మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి హెల్త్కార్డులు అందించారు. ఈ హెల్త్కార్డులు కలిగిఉంటే రాయితీపై వైద్యం అందించనున్నట్టు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఉమానారాయణ ఆసుపత్రిసిబ్బంది, ప్రిన్సిపాల్ మోహన్,వైస్ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సారా బట్టీపై దాడి : 10 లీటర్లు సారాతో గిరిజనుడు అరెస్టు

రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి పోలీస్స్టేషన్ పరిధిలో శరభవరం పంచాయతీ ఎస్.వణకరాయి గ్రామ సమీపం లో సారా బట్టీపై గురువారం రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య ఆధ్వర్యంలో దాడులను నిర్వహించారు. 50 లీటర్లు బెల్లం ఊటను ద్వంసం చేసి 10 లీటర్లు సారాతో ఓగిరిజనుడుని పట్టుకుని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చామని ఎస్ఐ తెలిపారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, హెడ్కానిస్టేబుల్ ఉమాశంకర్, కానిస్టేబుల్ చందు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్గా సుంకర గిరిబాబు ఏకగ్రీవ ఎన్నిక

విశాఖసిటీ నవంబర్ 16, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ వైస్చైర్ పర్సన్గా సుంకర గిరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పదవికి ఎన్నిక జరగ్గా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున ప్రకటించారు. జెడ్పీ వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కోసం ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్ జారీ చేశారు. జడ్పీవైస్ చైర్ పర్సన్ ఎంపిక కోసం గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. వైఎస్ఆర్ సీపీ కు చెందిన 25 మంది జడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిజబాబు పేరును ప్రతిపాధించగా ,పరవాడజడ్పీటీసీ సభ్యుడు, పైలా సన్యాసిరాజు బలపరిచారు. ప్రతిపాదనకు రాకపోవడంతో సుంకర గిరిబాబును జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి కలెక్టర్ ఏ.మల్లిఖార్జున ప్రకటించారు. ఈసందర్భంగా నూతన జెడ్పీ వైస్ చైర్పర్సన్ సుంకర గిరిబాబు కి జెడ్పీ చైర్పర్సన్ జె.సుభద్ర , భీమిలీ శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో పాటు పలువురు జెడ్పీటీసీలు నేతలు అభినందనలు తెలియజేశారు.

## కమీషనర్ జీ..... జరదేకో...

**జోన్-6లో అనధికార సెల్లార్లు నిర్మాణం -ఒక్కోక్క నిర్మాణానికి లక్షల్లో వసూళ్లు -86వ వార్డు దువ్వాడ నుంచి కూర్మన్న పాలెం రోడ్డులో వరుస అక్రమ నిర్మాణాలు -కొమ్ము కాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు -అటుగా చూడని జీవీయంసీ కమీషనర్**



గాజువాక నవంబర్16,ప్రభాతవార్త

కూర్మన్న పాలెం ప్రధాన రహదారి నుంచి దువ్వాడకు వెళ్లే రహదారిలో అడుగడుగున బహుళ అంతస్తులు, అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. గాజువాక జోన్-6 జీవీయంసీ 86వ వార్డు పరిధి దువ్వాడకు వెళ్లే దారిలో షకీలా జంక్షన్ వద్ద మోర్ సూపర్ మార్కెట్ ప్రక్కన అనధికారకంగా సెల్లార్ల నిర్మాణం జోరుగా సాగుతుంది. ఎటువంటి అనుమతులు లేకుండా శరవేగంగా నిర్మాణం జరగడం పట్ల టౌన్ ప్లానింగ్ అధికారులు కొమ్ము కాస్తున్నారన్న వాదన బలంగా వినిపిస్తుంది. అక్రమ నిర్మాణానికి వత్తాసు పలకడానికి లక్షల్లో చేతులలు మారినట్లు ఒక్క గాజువాక ఏసీపీయే 10లకారాల వరకు నొక్కేసినట్లు జోన్-6 కార్యాలయం కోడై కూస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. టౌన్ ప్లానింగ్ అధికారులకు అనుకున్నది ముట్ట జెప్పితే అక్రమం సక్రమం అవుతాదని అక్కడ నిర్మాణదారులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈ అక్రమ సెల్లార్ల నిర్మాణం పట్ల లోకాయుక్తలో ఫిర్యాదు విచారణలో ఉంది. అయినా అధికారులు తప్పుడు సమాచారం అందించి అక్రమ సెల్లార్ల నిర్మాణానికి ఒత్తాసు పలకడం వెనుక భారీ మొత్త చేతులు మారినట్లు తెలుస్తుంది. దువ్వాడ హెచ్డిఎఫ్సి బ్యాంక్ ను ఆనుకొని ఉన్న ప్రముఖ బిల్డర్ వద్ద దాదాపు 6లక్షల పై చిలుకు వసూళ్ళకు పాల్పడి అనుమతులు లేకపోయిన సెల్లార్ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ ఏసీపీ, జోనల్ కమీషనర్ సహాకరిస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినబడుతున్నాయి. దువ్వాడ వెళ్ళే రహదారిలో సెల్లార్లకు భారీ డిమాండ్ ఉండడంతో నిర్మాణదారులతో టౌన్ ప్లానింగ్ ఏసీపీ, డీసీపీ కుమ్మక్కై అక్రమ సెల్లార్ల నిర్మాణానికి కొమ్ము కాస్తున్నట్లు వాదన బలంగా వినిపిస్తుంది. లోకాయుక్తలో విచారణలో ఉన్నా టౌన్ ప్లానింగ్ లొసుగులను సొమ్ము చేసుకుంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది. ఇంత భారీ నిర్మాణాలు అక్రమంగా, అనధికారికంగా జరుగుతున్నా పట్టణ ప్రణాళిక ప్రధాన అధికారులు నీళ్ళు నములుతున్న వైనంపై జీవీయంసీ కమీషనర్ శ్రీకాంత్ వర్మ, విజిలెన్స్ అధికారులు దృష్టి సారించాలని, ఈ అనధికార సెల్లార్ నిర్మాణానికి కొమ్ము కాస్తున్న అధికారులై చర్యలు తీసుకొవాలని స్థానికులు కోరుతున్నారు.

## పథకాలప్రచారం..వైసిపినేతల శ్రీకారం

కొయ్యూరు, నవంబర్16, ప్రభాతవార్త



రానున్న ఎన్నికలదృష్ట్యా వైసిపినేతలు ఇప్పటినుండే గ్రామాల్లో ప్రచారానికి శ్రీకారం చుట్టినట్టు కనిస్తోంది. రాష్ట్రప్రభుత్వం అమలుచేసిన, చేస్తున్న పథకాలను ప్రజలకు ఇంటింటికివెళ్లిమరీ ప్రచారం చేస్తున్నారు. ఇందులోభాగంగా గురువారం వైసిపిజిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు రీమెలగంగాధర్ నేతృత్వంలో అంతాడపంచాయితీ, కొత్తపల్లి గ్రామంలో స్థానిక కార్యకర్తలు, గృహసారధులు, కన్వీనర్లుతో కలిసి ఇంటింటికివెళ్లి జగనే సిఎంగా ఎందుకు కావాలో? వివరించారు. జగన్ను మరలా సిఎంచేసేందుకు ప్రజలు ఆశీర్వాదాలు కావాలని ఆయన కోరారు.

## చిట్టింపాడు,గదబపాలెంలో 'జగనే ఎందుకుకావాలి'?

కొయ్యూరు, నవంబర్16, ప్రభాతవార్త



గురువారం మండలంలోని చిట్టింపాడు, గదబపాలెం పంచాయి తీల పరిధిలో వైసిపినేతలు 'రాష్ట్రానికి జగనే సిఎంగా ఎందుకు కావాలి?' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, స్థానిక ఎంపిటిసి బిడిజనఅప్పారావు, సర్పంచ్లు నేమానినూకాలమ్మ, ఉల్లినరసమ్మ, జెసిఎస్కన్వీనర్ బండిసుధాకర్, జిల్లాఎగ్జిక్యూటివ్మెంబర్లు నీలాపుసూరిబాబు, రీమెలగంగాధర్, బూత్కన్వీనర్ పొట్టికపోతురాజు, ఉల్లిరామ్మూర్తి, కన్వీనర్లు పెట్లగాంధీ, స్థానిక వాలంటీర్లు, సచివాలయసిబ్బంది ,గృహసారధులు పాల్గొని వైసిపిప్రభుత్వంలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. గతంలో ఇంతమొత్తంలో సంక్షేమపథకాలు అమలుజరిగిన సంధర్భాలులేవని, అందుకే మరలా సిఎంగా జగనే కావాలని సూచించారు. స్థానికంగా నిర్వహించిన కొన్ని అభివృద్ధిపనులను ఉదహరించారు.

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్వర్క్ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్పోర్టు సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## జగన్మోహన్రెడ్డి పాలనలో అన్ని రంగాలు అభివృద్ధి -ఎం.పి సత్యవతి

మాకవరపాలెం నవంబరు 16 ప్రభాతవార్తః



ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి పాలన లో అన్నిరంగాలకు సముచిత స్థానం లభిస్తుం దని అనకాపల్లి ఎం.పి డాక్టర్ సత్యవతి అన్నారు.ఈమేరకు గురువారం మాకవ రపాలెం మెయిన్ స్కూల్లో రూ,10లక్షల ఎం.పి నిధుల వ్యయంతో నిర్మించి కళావేధికను ఎం.పి.సత్యవతి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్లఉమాశంకర్ గణేష్తో కలిసి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేదికు ప్రారం భించి ఈసందర్భంగా అమె మాట్లాడు తూ కళలను పోత్సహించి పోషించడం వలన ప్రజల్లో మానసిన ప్రశాంతతో పాటు అధ్యాత్మక చింతన పెంపొందు తుందన్నారు. కార్తీమాసం సాయింసంధ్యవేళ కళావేదికను ప్రారంభించుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. గౌతమీ కళాసమితి అద్వర్యంలో జరిగిన ఉగాది పురస్కారాల్లో భాగంగా తాను వచ్చిన సందర్భంగా కళాసమితి తరుపున ఎమ్మెల్యే గణేష్ కోరిన మేరకు కళావేదికకు రూ,10లక్షలు నిధులు మంజూరు చేయడం అతి నిర్మాణం పూర్తిచేసుకొని ఈరోజు ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ ఎం.పి సత్యవతిగాను తన నిధులు నుంచి తాను అడిగిన వెంటనే ఎన్నో కార్యక్రమాలకు నిధులు మంజూరుచేయడం జరిగిందిన దానికి అమెకు రుణపడి ఉంటామన్నారు.పాఠశాలలో కళావేదికతోపాటు జి,కోడూరులో రూ,30లక్షలతో కమ్యూనిటి భవనం తూటిపాలలో గుండుపాడు గెడ్డపై గ్రోయిన్ నిర్మాణానికి రూ,30లక్షలు మంజూరు చేయడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో అంతకముందు గౌతమీ కళాసమితి వ్యవస్థాపకు సభ్యులు విశ్రాంతి ఉపాధ్యాయులు రఘుమాస్టారు మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణంలో అడిగిన వెంటనే కళావేదిక మంజూరుచేసి ఎంపి సత్యవతిగారి కళాసమతితోపాటు ఉపాధ్యాయులందరూ రుణపడి ఉంటామన్నారు. కళావేదిక వెనుక భాగంగాలో మరికొంత అదనపు గది అవసరమని దాన్ని మంజూరు చేయాలని రఘుమాస్టారు కోరారు. ఈసందర్భంగా విధ్యార్థులు ప్రధర్శించిన కోలాటం ప్రత్యేక అకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ వైసిపి మండల పార్టీఅధ్యక్షులు రుత్తల శ్రీనివాసు స్థానిక ఎంపిటిసి సభ్యులు రుత్తల సర్వం మండల విదా ్యశాఖఅధికారి మూర్తి వైసిపి జిల్లాపార్టీ కార్యదర్శి బొడ్డు గోవిందరావు మండల వైసిపి యూత్ అధ్యక్షులు పిల్లాశ్రీను వైసిపి సీనియర్ నాయకులు పెట్లబధ్రాచలం చిటికిలరమణ మూకల బాలకృష్ణ మండల వైసిపి సాంస్రృత విభాగం అధ్యక్షులు జంపన కృష్ణంరాజు (జె.కె) గౌతమీకళాసమితి వ్యవస్థాపకులు పి.రం గరాజు కార్యదర్శి శేషగిరిరావు (శేషుమాష్టారు) తదితరులు పాల్గొన్నారు.

## 11 మంది పోలీసులు కాకినాడ జిల్లాకు బదిలీలు

రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్స్టేషన్లో విధులను నిర్వహిస్తున్న 11 మంది పోలీసులు కాకినాడ జిల్లాకు బదిలీలు జరిగాయని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ బాజీ లాల్ తెలిపారు. బదిలీలు అయిన వారిలో ఇద్దరు ఎఎస్ఐలు, ఐదుగురు హెడ్ కాని స్టేబుల్లు, నలుగురు కానిస్టేబుల్లు ఉన్నారని ఎస్ఐ టి.రఘునాధరావు అన్నారు. చాలా సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో వీరంతా విధులను నిర్వహిస్తున్నారు.

## సారా బట్టీపై దాడి : 5లీటర్లు సారాతో వ్యక్తి అరెస్టు

**: జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు**

రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ బట్టావారివీది గ్రామానికి చెందిన ఓ గిరిజనుడు అదే గ్రామ శివారున సారా కాస్తుండగా బట్టీపై దాడి చేసి 50 లీటర్లు బెల్లం ఊటను ద్వంసం చేసి, 5లీటర్లు సారాను స్వాదీనం చేసుకుని ఆగిరిజనుడుని అరెస్టు చేసామని జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు అన్నారు. సారాతో పట్టుబడిన గిరిజనుడుని కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారని ఎస్ఐ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ టి.రఘునా ధరావు, కానిస్టేబుల్ ప్రసాద్రెడ్డి, సురేష్ సిబ్బంది విధులను నిర్వహించారు.

## ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తో అమెజాన్ అవగాహన ఒప్పందం



విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

ఉమెన్ ఆఫ్ ది వరల్డ్ చొరవను ముందుకు తీసుకెళ్లేందుకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తో ఆమెజాన్ ఇండియా సహకరిస్తోంది ఆమోజాన్ ఉమెన్ ఆఫ్ ది వరల్డ్ అనేది భారతదేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలల్లో చేరిన విద్యార్థిను లకు సాంకేతికతలో కెరీర్ లను రూపొందిం చకునేం దుకు మద్దతు ఇచ్చే నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ఆమెజాన్ ఇండియా పబ్లిక్ పాలసీ ఉపాధ్యక్షుడు చేతన్ కృష్ణస్వామి దీని గురించి మాట్లాడుతూ ఉమెన్ ఆఫ్ ది వరల్డ్ కోసం అమెజాన్ ఏఐసీటీఈ మధ్య ఈ సహకారానికి సంతోషిస్తున్నాను. దేశంలోని అన్ని సాంకేతికత సంస్థలకు ఏఐసీటీ ఈ వెన్ను ముక లాంటి సంస్థగా టెక్నికల్ ఎడ్యుకేషన్ ఇండియా సహకారంతో దేశంలోని అన్ని మూలల్లో ఉన్న టెక్‌లో భవిష్యత్తు మహిళా లీడర్ లను సెన్సిటైజ్ చేసేందుకు అప్‌స్కిల్ చేసేందుకు అనుమ తిస్తాయి. ఆమోజాన్ స్టూడెంట్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ సుమన్ యాదవ మాట్లాడుతూ నేడు మన దేశంలోని ప్రతిభలో ఉన్న అంతరాన్ని విద్యార్థులు కెరీర్‌కు తగిన మార్గదర్శకత్వం నైపుణ్యాలు లేకపోవ దాన్ని గుర్తించాము అని అన్నారు. ఆల్ ఇండియా కౌనియ్సల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తో మా భాగస్వా మ్యం జ్ఞానానికి ప్రాప్యతను ప్రజాస్వామీకరించడం లో మా ప్రయత్నాలకు మరింత తోడ్పాటునిస్తుంది అని వివరించారు.

## ఘనంగా గులిగిందల లావణ్య జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య జన్మదిన వేడుకలు గురువారం శ్రీహరిపురం లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగా యి. ఈవేడు కల్లో వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియో జకవర్గం సమన్వ యకర్త ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొని అభిమాను లు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి లావణ్య కి తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆశీర్వదించారు. కార్యకర్తలు అభిమానులు అభిమానాన్ని పొంది భవిష్యత్తులో మరిన్ని పదవులను ఆధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.వార్డు అభివృద్ధికి లావణ్య ఎంతో కృషి చేస్తున్నా రని కొనియాడారు. ఈకార్యక్రమంలో గులిగిందల కృష్ణ, కార్పొరేటర్లు పి వి సురేష్, బల్ల లక్ష్మణరావు, గుం డపు నాగేశ్వరరావు, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీల మాధవి, క్లస్టర్ మండల అధ్యక్షులు అంగ రాంప్రసాద్ 61వ వార్డు అధ్యక్షులు వాసు పారిశ్రామిక ప్రాంత యువజనపార్టీ అధ్యక్షులు సురాడ అనుదీప్ పార్టీ సీనియర్ నాయకులు, యెదురు రాజు సుబ్బాలక్ష్మి, సత్యవతి, కనకమహాలక్ష్మీ, కన్న బాబు, జగన్నాధం ముకుంద్, సత్యనందం గిన్ని శ్రీను, పిలకావెంకటరమణ గోవింద్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి రంగులు పిచ్చి రాష్ట్రాన్ని కొంప ముంచింది

**-బుద్ధ నాగజగదీష్**



అగనంపూడి, నవంబర్ 16, ప్రభాతవార్త

జగన్‌రెడ్డికి పేర్లు పిచ్చి రంగులు పిచ్చి పరాకాష్టకకు చేరడం వల్ల కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన నిధులకు గండి కొట్టిందని రాష్ట్రంలో 20కు పైగా పథకాలకు జగనన్న పేరు దాదాపు 55 పథకాల జగనన్న పేరు దాదాపు 55పథకాల కార్యక్రమాలకు వైయస్సార్ పేరు పెట్టారని చివరకు కేంద్ర పథకాలకి కూడా వదలకుండా జగనన్న వైఎస్ఆర్ పేర్లు తగిలించి తమ పథకాలుగా ప్రచారం చేసుకోవడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన 4వేల కోట్ల పైగా ఇవ్వకుండా ఆపిందని ఈ రంగుల పిచ్చి వల్ల గ్రామ అభివృద్ధి కుంటుపడిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు జగన్‌రెడ్డి కి ఉన్న పేర్ల పిచ్చి దేశంలో ఏ ముఖ్యమంత్రి కి కూడా లేదని గతంలో ప్రభుత్వ కార్యాలయాలకు పంచాయితీ భవనాలకు సచివాలయా లకు జగన్‌రెడ్డి రంగులు పూయడం వలన హైకోర్టు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేయడంతో వేసిన రంగులను చెరిపి వేయడానికి దాదాపు వేల కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఇది ఎవరి అబ్బా సొమ్మని నాగజగదీష్ జగన్‌రెడ్డి నిలదీశారు. గతంలో జాతీయ నాయకులు పేర్లు కేంద్ర మంత్రులు పేర్లు పెట్టుకోవడం గురించి అభ్యంతరం తెలిపిన జగన్‌రెడ్డి తీరు మార్చుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధులు ఆపివేసిందని చాలా పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వాటా కట్టకపోవడం వల్ల చాలా పథకాలు గాలిలో కలిసిపోయే అని మూలధనం వ్యయం కోసం ప్రత్యేక సాయం కింద కావలసిన కేంద్రం నుండి ఏపీకి రావలసిన 4వేల కోట్లు కేంద్ర ఆపివేసిందని తెలిపారు. ఈ నిధులతో రాష్ట్రంలో నడుస్తున్న పథకాలకు జగనన్న పాలు, జగనన్న గోరుముద్ద వైయస్సార్ సంపూర్ణ పోషణ వంటి పేర్లు పెట్టి జగనన్న కాలనీలు నిర్మాణాలు కూడా కేంద్రమే నిధులు ఇస్తున్నప్పటికి సీఎం కిషన్ సహా చాలా పథకాలు వైసీపీ ప్రభుత్వం వైయస్సార్ లేదా జగనన్న పేర్లు తగిలించిరాష్ట్ర ప్రభుత్వం లోగో వేసుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ సొంత డబ్బా కొట్టుకుంటుందని విమర్శలు చేశారు. ఇప్పటికైనా రంగులు పిచ్చి లోగోలు పిచ్చి తగ్గించుకోవాలని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోగతంలో ఇవే పథకాలు కేంద్రం ఇచ్చిన ఏనాడు కేంద్రాన్ని విస్మరించి తెలుగుదేశం పార్టీ ఇటువంటి సొంత డబ్బాలు కొట్టుకోలేదని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పుల జగన్ జిల్లా టీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరు రమణబాబు పాల్గొన్నారు.

## సాక్ష్యాల సేకరణకై అత్యాధునిక కిట్లను సద్వినియోగించాలి

**క్లూస్ టీమ్ ప్రదర్శించిన క్రైమ్ స్పాట్ కిట్స్, మెటీరియల్ ఆబ్జెక్ట్స్, ఎవిడెన్స్ కలెక్షన్ కిట్లను పరిశీలించిన సీపీ రవిశంకర్**



విశాఖసిటీ నవంబర్ 16, ప్రభాతవార్త

క్రైమ్ జరిగినప్పుడు సాక్ష్యాలు పాడవక ముందే వేడుకొని ప్రతీ సాక్ష్యం సేకరించాలని నగరపోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. గురువారం నగర ఆర్మ్‌డ్ రిజర్వు మైదానంలో క్లూస్ టీమ్ ప్రదర్శించిన క్రైమ్ స్పాట్ కిట్లను, మెటీరియల్ ఆబ్జెక్ట్స్‌ను, ఎవిడెన్స్ కలెక్షన్ కిట్స్ ను ఆయన పరిశీలించారు. అనంతరం నగర క్లూస్ టీమ్ విభాగం వీరి విధానాలను తెలుసుకున్న ఆయన సైబర్ డిజిటల్ కు ఒక క్రైమ్ స్పాట్ టీమ్ వినియోగించుకోవాలని ఆదేశించారు. క్రైమ్ జరిగినప్పుడు సీన్ ఆఫ్ అఫెన్స్ వద్ద పూర్తి సాక్షాలు సేకరించడం కోసం తమ వద్ద ఉన్న అన్ని అత్యాధునిక కిట్లను పూర్తిగా సద్వినియోగించాలని అన్నారు. సీన్ అఫెన్స్ వద్ద మీరు సేకరించిన ఆధారాలతో క్రైమ్ వెంటనే గుర్తించే విధముగా ఉండాలని అందుకు అవసరమైన శిక్షణను ప్రతీ క్లూస్ టీమ్ సిబ్బంది తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఫింగర్ ప్రింట్స్ సేకరణ, ప్రత్యేక సాఫ్ట్ వేర్ లను ఉపయోగిస్తూ నేరస్తులనుగుర్తిస్తున్న విధానాన్ని గమనించి మరింత అత్యాధునిక సాఫ్ట్‌వేర్ వాడకం పై తగు సూచనలిచ్చారు. అనంతరం నగర అర్మూర్ ఆవరణలో ఉన్న పోలీస్ హాస్పిటల్ నూ కోర్టు మొనటరింగ్ సిస్టమ్ కార్యాలయాన్ని, సిటిసిను, హోమ్‌గార్డ్ ఆఫీస్ నూ పరిశీలించి అవసరమైన చోట్ల పలు మార్పులు సూచించారు. అన్ని కార్యాలయాలు పరిశుభ్రముగా ఉంచాలనీ తెలిపారు. ఈ కార ్యక్రమంలో క్రైమ్ డిసిపి జి.నాగన్న , ఆర్మ్‌డ్ రిజర్వ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ యెర్నిమాంబను దర్శించుకున్న ద్రోణంరాజు శ్రీవాస్తవ ..



జ్ఞానాపురం , నవంబరు, 15 , ప్రభాతవార్త

వైసీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాస్తవ జ్ఞానాపురం శ్రీయెర్నిమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్ఞానాపురం శ్రీయెర్నిమాంబ సంక్షేమ సంఘం కార్యదర్శి గవర రమణ శ్రీవాస్తవను ఘనంగా ఆహ్వానించి అమ్మవారి సన్నిదిలో ప్రత్యేక పూజాది కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేశారు. ఆలయ పూజారి శ్రీకాంత్‌శర్మ శ్రీ వాస్తవతో అమ్మవారికి పూజను నిర్వహించారు. అనంతరం ఆయనకు దుస్సాలువతో సత్కరించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం శ్రీవాస్తవను గౌరవించి ప్రత్యేక సాలువతో రమణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, శ్రీవాస్తవ కుటుంబ సభ్యులు , ఇతరులు పాల్గొన్నారు.

## మెట్రో రైలు ప్రాజెక్టులలో సవాళ్ళు



విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

దేశంలో పట్టణ జనాభా పెరుగుతున్న కొద్ది రవాణా అవసరాలను తీర్చిడానికి మెట్రోరైలు ప్రాజెక్టుల అవసరం తప ్పనిసరి అవుతోందని అయితే వీటి నిర్మానంలో సవాళ్ళు కూడా అదే స్థాయిలో ఎదురవుతున్నాయని చెన్నైమెట్రోరైలు లిమిటెడ అదనపు జనరల్ మేనేజర్ రిటైర్డ్ వింగ కమాండర్ డి గురునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.మెట్రోరైలు ప్రాజెక్టులలో నూతన సాంకేతిక పరిజ్ఞానం నిర్మాణంలో సవాళ్ళను ఆయన వివరించారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె నాగేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా వహించగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ముకుందరావు, గీతం అలూమినీ రిలేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ పి నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రైలు ప్రాజెక్టులలో సివిల్ ఇంజనీరింగ నిపుణులకు గల ఉద్యోగ అవకాశాలను ఆయన వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

## వైభవంగా అయ్యప్ప కలశ మహోత్సవం



జగదాంబ, నవంబర్ 16, ప్రభాతవార్త

పుష్పాపుష్కల అయ్యప్ప సేవా ట్రస్టు, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ ఆధ్వర్యంలో కలశమహోత్సవం గురువారం నగరంలో వైభవంగా జరిగింది. శబరిమలలో గురువారం అయ్యప్ప ఆలయం తరిచిన నేపథ్యంలో విశ్వాఖ నగరంలో ట్రస్ట్ చైర్మన్ డా.పైలా ఆదిమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్‌మేల్‌శాంతి ఎం.ఎన్.రేజికుమార్ నంబూద్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నరసింహనగర్‌లో ఉన్న అయ్యప్ప మహా సంగమం పూజాకోర్‌కమిటీ చైర్మన్ ఎం.క్రిష్ణయ్య నివాసం నుండి ప్రారంభమైన ఈ కలశ మహోత్సవం అక్కయ్యపాలెం, దొండపర్తి, డైమండ్‌పార్క్ మీదుగా శంకరమఠం చేరుకుంది. కేరళ వాయిద్యాలు, కోలాటాలతో కలశ మహోత్సవం ఊరేగింపుగాసాగింది. అనంతరం ఈనెల 24,25,26 తేదీల్లో మద్దిలపాలెం ఎయు గ్రౌండ్లో జరగనున్న అయ్యప్పమహాసంగమం కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. వైఎస్సార్సీపి గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి,అయ్యప్ప మహాసంగమం, పూజాకోర్ కమిటికి చెందిన ఎం.క్రిష్ణయ్య, ధర్మాల శ్రీనివాసరెడ్డి,ఎస్.హరిప్రసాద్, టి.శ్రీనివాసరావు, బి. నాగేశ్వరరావు, ఈ ఉత్సవంలో పెద్ద సంఖ్యలో అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి గుడివాడను కలిసిన మైనార్టీ కమిషన్ చైర్మన్

**ఇక్బాల్ అహ్మద్, డా.జాన్‌వెస్లీ**



జగదాంబ, నవంబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ, ఎపి మైనార్టీ కమిషన్‌చైర్మన్ ఇక్బాల్‌అహ్మద్ కలిసి గురువారం విశాఖ సర్క్యూట్‌హౌస్‌లో మర్యాద పూర్వకంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను కలిసి మైనార్టీలకు సంబంధించి కొన్ని విషయాల మీద చర్చించారు. అనంతరం మంత్రర్యులు గుడివాడ తమర్నాథ్‌ని ఇక్బాల్‌అహ్మద్ మరియు జాన్‌వెస్లీ శాలువతో సత్కరించారు.

## వైభవంగా అయ్యప్పస్వామికి పుష్పాభిషేకం



జగదాంబ, నవంబర్16, ప్రభాతవార్త

జాతీయరహదారి పక్క గల శ్రీలక్ష్మివినాయక ఆలయంలో శ్రీగురుపాద సేవా స తి నేతృత్వంలో సన్నిధిలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన శ్రీ అయ్యప్పస్వామి పీఠంలో అయ్యప్పస్వా మివారికి కార్తీక మాసం సందర్భంగా పుష్పాభిషేక మహోత్సవాన్ని శ్రీబాలానంద శివాచార్యస్వామి శైవ ఆగమంలో సంప్రదాయంలో ఘనంఅ నిర్వహిచారు. ముందుగా లయం వద్ద నుండి కోలాటం, పులివేషాలు,సంప్రదాయ నృత్యాలతో బ్రహ్మాండమైన ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు ఆలయం వద్ద నుండి బయల్దేరి అక్కయ్యపాలెం క80 అడుగుల రోడ్డుమీదుగా ఆలయ వద్దకు చేరు కుంది. అనంతరం శ్రీఅయ యప్పస్వామి వారికి మంగళ తురియ నాదములతో మేళతాళాలతో జేగంటల ప్రతిధ్వనుల మధ్య పుష్పాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయుల సుబ్రమణ్యశర్మ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, జిఎస్టీ అధికారికి పి.వేణుగోపాల్, రమేష్, రాయల్, ఒ.రాము,భక్తులు, అయ్యప్పల, సమితి సభ్యులు పాల్గొని పుష్పాభిషే మహోత్సవాన్ని తిలకించి స్వామివారికి మంత్రపుష్పాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శనివారం జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘముల సమావేశములు

**జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ ఎం.పోలినాయుడు**

విశాఖసిటీ నవంబర్ 16, ప్రభాతవార్త

జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘముల సమావేశములు శనివారం ఉదయం నండి చైర్ పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం. పోలినాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం 10 గంటలకు స్థాయి సంఘముల సమావేశాలు ప్రారభం అవుతాయన్నారు. ఉదయం 10 గంటలకు 2, 5వ స్థాయి. 11 గంటలకు 3, 4 వస్థాయి. మధ్యాహ్నాం 12 గంటలకు 1,6,7 వ స్థాయి సంఘముల సమావేశములు నిర్వహించడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. అధికారులందరూ తమ శాఖల ద్వారా అమలు జరుపబడుచున్న వివిధ అభివృద్ధి కార్య క్రమములపై సమగ్ర ప్రగతి నివేదికలుతో జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ సమావేశమునకు స్వయంగా హాజరు కావలసినదిగా పేర్కొన్నారు.

## జింక్ ఆంజనేయస్వామి దేవాలయం పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం



విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం జింక్ ఆంజనేయస్వామి దేవాలయం పాలకవర్గం సభ్యులు ప్రమాణసీకారం గురువారం శ్రీహరిపురంలో జింక్ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి వైసీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యి కొత్త నక్కవానిపాలెం నుంచి శ్రీహరిపురం జింక్ ఆంజనేయస్వామి ఆలయం ధర్మకర్తల సభ్యులు, పార్టీ నాయకులుతో కలిసి ర్యాలీగా వెళ్లి ఆలయం ధర్మకర్తల మండల సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిం చారు. గంట్యాడ కృష్ణమూర్తి (చైర్మన్) బోడ్డు పదా ్మవతి, భూష వెంకటలక్ష్మి ససూర నాగవల్లి లోపింటి వెంకటరావు, అంగలూరి కృష్ణవేణి చల్లపల్లి అప్పలరాజుభైరవభట్ల శ్రీనివాసమూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ధర్మకర్తల మండల సభ్యులు కృషి చేయాలని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు విన్నపం మేరకు ఆలయంలో అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపాన్ని తన సొంత నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు ఏఅవసరం వచ్చిన అందరికీ అందుబాటులో ఉంటానని అనే సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు ఇన్చార్జిలు, సచివాలయం కన్వీనర్లు, ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వరూపానందయేంద్ర వేడుకలు

**ముఖ్యఅతిథిగా ఎంపి ఎంవీవీ సత్యనారాయణ**



ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త

విశాఖ శ్రీ శారద పీఠాధిపతి స్వరూపానందయేంద్ర సరస్వతి మహాస్వామి జన్మదిన వేడుకలు స్థానిక 10వ వార్డు పరిధిలోగల ఇందిరానగర్ ఆనంద మార్గ ఆశ్రమంలో మాజీ కార్పొరేటర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరై స్వరూపానందయేంద్ర జీవిత విశేషాలను కొనియాడారు. అనంతరం ఎంపి, జగ్గుపిల్ల చేతుల మీదుగా అనాధ పిల్లలకు పండ్లు, మహిళలకు, పేద లకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ఆశ్రమం ఆచార్య సౌమ్యానంద అవధూత పాల్గొన్నారు.

## బాలల నేత్ర సంరక్షణా వాక్



ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త

బాలల నేత్ర సంరక్షణా వారోత్సవాలు నిర్వహాణలో భాగంగా స్థానిక ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వారు నేత్ర వక్రీభవన లోపాలు పైన అవగాహన కలిగించుటకు ఈ నెల 19వ తేది ఆదివారం ఉదయం 6 గంటలకు బీచ్‌రోడ్డు వద్ద ఉన్న కాళీ మాత టెంపుల్ నుండి నేత్ర సంరక్షణా వాక్ నిర్వహిస్తున్నట్లు నిర్వహాకులు తెలిపారు. ఈ సందర్భం గా కంటి వైద్యులు డాక్టర్ వీరే ందర్ సచ్ దేవా, డాక్టర్ స్నేహల్ గణత్ర మాట్లాడుతూ వక్రీభవన పెరుగుదలకు దోహదపడే లోపాలు జన్యుసంబంధిత, తల్లితండ్రులలో ఒకరికి లేదా ఇద్దరికీ హ్రాస్వ దృష్టి వంటివి ఉంటే అవి పిల్లలలో వక్రీభవన లోపాలు పెరుగుదలకు కీలకమవుతాయన్నారు. అదే విధంగా పర్యావరణ కారకాలు అంటే ఎక్కువ సమయం స్క్రీన్ చూడటం, దృష్టి సారించి దగ్గరగా పనిచేయటం, బహిరంగ ప్రదేశాలలో తగినంతగా పనిచేయక / ఆడుకోవటం చేయకపోవటం కూడా మయోపియాను పెంచుతుందన్నారు. నేత్ర సంరక్షణ కొరకు 1,3,5 సంవత్సరాల వయసులో పిల్లలకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు.

## జగ్గుపిల్ల చేతుల మీదుగా దుప్పట్లు, బియ్యం పంపిణీ



ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు పరిధిలోగల ఎస్ఐజీ నగర్, శ్రీరామ లింగేశ్వర కళ్యాణమండపంలో దాన్ ఫౌండేషన్ 26వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ కార్పొరేటర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గుపిల్ల అప్పలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరూ ఒక పొదు పు గ్రూపు కింద ఏర్పడి, ఎవరికైనా కష్టం వస్తే స్వచ్ఛందంగా అందరూ వాళ్ళకి అండగా నిలిచి వాళ్ళ కష్టం దూరం చేసి కళ్ళల్లో ఆనందం చూడడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అదే విధంగా అందరూ కష్టపడి సంస్థని ఇంకా ముందుకు తీసుకువెళ్ళి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన చేతులు మీదుగా వృద్ధులకు, పేద లకు దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు భీజపు పైడిరాజు, ఈసీ క్లస్టర్ లీడర్స్ బి ఒ డి విజయ, శానిటరీ ఇన్స్పెక్టర్ సోమునాయుడు, అలివేలు, జయశ్రీ, మంగమ్మ పాల్గొన్నారు.

## తొలగించిన ఓటను తక్షణమే పునరుద్ధరించాలి లేదంటే డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలి

**ఓటర్ల జాబితా నుంచి బి.వి.రామ్ పేరు తొలగింపు**



విశాఖసిటీ నవంబర్ 16, ప్రభాతవార్త

తనతో పాటు తల్లిదండ్రుల ఓట్లను కూడా ఓటరు జాబితా నుంచి తొలగించారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి,రామ్ జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు గురువారం ఫిర్యాదు చేసారు. విశాఖతూర్పు నియోజకర్గం పరిధి వెంకోజి పాలెంలో గడచిన 12 సంత్సరాల నంచి ప్లాట్‌నెంబర్ 111 . ఎంవీవీ ప్రెసిడెన్సీలో నివాసం ఉంటున్నామన్నారు. గత ఎన్నికలలో పోలింగ్ బూత్ నెంబరు 273 లో ఓటు వేసామన్నారు. అయినప్పటికీ తాజు ఓటర్ల జాబితాలో తనతోపాటు తన తల్లిదండ్రులైన బులుసు వెంకటరామారావు, బులుసు సతీ సావిత్రి వంటి పేర్లను తొలగించారన్నారు. జాబితాలో తమ పేర్లు నవంబర్ 01 ,నబంబర్9, జనవరి 5 న ప్రచురించిన ఓటర్ల జాబితాలో ఉన్నాయన్నారు. అయినప్పటికీ ఎటువంటి కారణం లేకుండానే కొత్త ఓటరు జాబితా నుండి ముగ్గురి పేర్లను తొలగించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపునకు అవసరమైన ఫారం-7 ను అందించిన వారితో పాటు ప్రమేయం ఉన్న అందరిపై విచారణ చేయవలసిందిగా బి.వి రామ్ అభ్యర్థించారు. తొలగించిన ఓట్లను తక్షణమే పునరుద్ధరించాలి లేదంటే డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలి అని కోరారు.

## రేషన్ వాహనాల పై ప్రధాన నరేంద్ర మోడీ చిత్రం

**బిజెపి నేత ప్రసాద్ డిమాండ్**



విశాఖసిటీ నవంబర్ 16, ప్రభాతవార్త

రాష్ట్రంలో గల రేషన్ వాహనాల మీద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రం ముద్రించాలని బిజేపీ రాష్ట్ర అధికారి ప్రదినిధి కొండా ప్రసా కోరారు. ఆయన లాసన్స్ బే కాలనీ లో గల బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. డిసెంబర్ రెండోతేదీ లోగా ఈ సమస్య పరిష్కారం చేయాలి అని కోరారు. లేని పక్షంలో తామే వ్యాన్ల మీద మోదీ స్టికర్స్ అతికిస్తామని ఆయన స్పష్టం చేసారు. కేంద్ర ఆర్దికశాఖ మంత్రి నిర్మాలా సీతారామన్ కూడా ఆంధ్రప్రదేశ్ పర్యటన సమ యంలో ఈ విషయం ప్రస్తావించారని గుర్తు చేశారు. బీజేపీ యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు దొని నాగ రాజుమాట్లాడుతూ కోవిడ్ నుంచి ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం కేంద్రప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఏటా ఆరు వేల కోట్ల విలువైన బియ్యం ఇస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 9,200 రేషన్ బియ్యం వాహనాలు మీద ప్రధాని మోదీ చిత్రం ముద్రించక పోవడం అన్యాయం అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వెంటనే స్పందించి మోదీ చిత్రం ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ సమావే శంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ , నాయకులు సత్య నరసింహారాజు. రవి కుమార్ , రోహిత్‌కల్కిపాల్గొన్నారు.

## ఇంటర్ సర్కిల్ వాలీబాల్ పోటీలను ఘనంగా నిర్వహించడబోతున్న ఎస్.బీ.ఐ



విశాఖసిటీ నవంబర్ 16, ప్రభాతవార్త

భారతీయ స్టేట్ బ్యాంక్ తమ పరిధిలో గల 16 సర్కిల్లో అద్భుత ప్రతిభా పాటవాలున్న ఎస్‌బిఐ ఉద్యోగుల్లో ఎంపిక చేసిన మేటి ఆట గాళ్ళతో శుక్రవారం నుండి 4 రోజులపాటు ఇంటర్ సర్కిల్ వాలీబాల్ పోటీలను ఘనంగా నిర్వహించ బోతుంది. నవంబర్ 16 వ తేదీ నుండి 19 తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగబోయే ఈ ఇంటర్ సర్కిల్ వాలీబాట్ పోటీలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - అమరావతి సర్కిల్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగు తున్నాయి.

## పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు

రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం కింద్ర..లబ్బర్తి జంక్షన్ వద్ద గురువారం సాయంత్రం రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు, ప్రతీ వాహనదారుడు రికార్డులను ప్రయాణ సమయంలో వెంట ఉండాలని, ద్విచక్రవాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని అవగాహన కల్పించారు. వాహనదారుడులైసెన్స్ బాటు ఇన్సూరెన్స్‌ని చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ వెంకయ్య, హెడ్‌కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ చందు సిబ్బంది పాల్గొన్నారు. రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ నుండి ఐదుగురు పోలీసులు బదిలీలు జరిగినట్లు తెలిసింది.

ప్రభాత వార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె. కోట పాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993

## ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులకు ప్రథమ స్థానం

ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ , రాంనగర్ ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేదీ నుంచి 14వ తేదీ వరకు 55వ బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ నందు ఎస్ ఫ్ ఎస్ సిబిఎస్ఇ స్కూల్ విద్యార్థులు కృత్రిమ మేధస్సుతో రూపొందించిన చంద్రయాన్ -3 నమూన సందర్శకులను అమితంగా ఆకర్షించింది. చంద్రయాన్ - 3 రూపకల్పనను పని విధానం విద్యార్థులు సందర్శ కులకు వివరించిన తీరు పలువురి ప్రసంసలను అందుకుంది. లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన ఈ సైన్స్ పోటీలో ఎస్ఎఫ్ఎస్ స్కూలు ఉపాధ్యాయులు అన్నపూర్ణ, సుహాసిని, శివలక్ష్మి పర్యవేక్షణలో ఎస్ఎఫ్ఎస్‌విద్యార్థులు భాందవిక, అఖిల్, అమిత్, అనురాగ్ రూపొందించిన చంద్రయాన్ - 3 మోడల్ ప్రథమ స్థానంలో నిలిచినది. లయన్స్ క్లబ్, రాంనగర్ వారు విజేతలకు బహుమతులను అందజేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ విజయకుమార్ ప్రథమ స్థానం పొందిన విద్యార్థులను అభినందించారు. వారికి తోడుగా నిలిచి స్ఫూర్తినిచ్చిన ఉపాధ్యాయుల కృషిని ఆయన ప్రశంసించారు.

## ఎక్కువగా ఉన్న బిసిలకే అసెంబ్లీ టిక్కెట్ కేటాయించాలి

**-ఉత్తరాంధ్ర బిసి కన్వీనర్ డాక్టర్ లక్ష్మీనరసింహ**



జగదాంబ, నవంబర్ 16, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహించనున్న కొలతను సర్వేలో అత్యధికంగా బిసిలుపాల్గొని జయప్రదంచేయాలని అలాగే ఆంజుధ రాజుష్టలలో అత్యధికంగా బిసిలు పాల్గొని జయప్రదం చేయాలని ఉత్తరాంధ్ర బిసి కన్వీనర్ డాక్టర్ లక్ష్మీ నరసింహ పేర్కొన్నారు. గురువారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పులకన పట్టాలని అసెంబ్లీలో తీర్మానం పెట్టికేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించిందని, మరి కొలతను సర్వేలో అధికంగాబిసిలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అధేవిధంగా రాష్ట్రంలో అత్యధికంగా 60 శాతంకు పైగా బిసిలు ఉండటం 9 కులాలు ఉండడం ప్రతి పార్టీ కూడా బిసిలకు బేక్‌బోను బిసిలని నోటిమాటలు చెప్పడం తప్పా ఆచరణ లేదని,విద్య,ఉపాధి ఉద్యోగం స్థానిక సంస్థల రిజర్వేన్లు అలాగే ఎద్దులు కేటాయించడంలో అనగానేవర్గాలు కూడా జరుగుతుందన్నారు. అలాగే వచ్చేఅసెంబ్లీ ఎలక్షన్లలో ఈఐదు నియోజ కవర్గంలో అత్యధికంగా బిసిలు ఉన్నారున్నారు. కాబట్టి ఏ బిసికులాలు ఎక్కువగా ఉన్నారో వాళ్ళకే అసెంబ్లీ టిక్కెట్లు కేటాయించలనికాని పక్షంలో కోర్టు ద్వారా ఆశ్రయించి ద్వారాఅరకు నియోజకవర్గానికి బిసిలకుటిక్కెట్ కేటాయంచెటట్టు కోటి నుంచి రాజేశం సాధిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువురు బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **Vanum Kalyanam S/O Vanamu Musili** R/O 30-8-40, Bhanu Street, Dabagardens, Vizag changing my name from Vanum Kalyanam to Vanamu Kalyanam S/O **Vanamu Musili** henceforth being called as **Vanamu Kalyanam** for all purposes.
**(Ro.No.35798)**

★ **I, Chitturi Srinuvas S/O Chitturi** Narayana Murthy, R/O 3-110, BC Colony, Vadrevupalle, P. Gannavaram, DR. BR Ambedkar Konaseema, changing my name from Chitturi Srinuvas to Chitturi Srinivas S/O **Chitturi Narayana Murthy** henceforth being called as **Chitturi Srinivas** for all purposes.
**(Ro.No.35799)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ఆసుపత్రి అభివృద్ధి నా బాధ్యత... 100 పడకలుగా తీర్చిదిద్దుతా...




నక్కపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

శాసనసభ్యులు గొల్ల బాబురావు నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఇప్పటికే యాభై పడకల ఆసుపత్రిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో తీర్చిదిద్దడం జరిగిందని, భవిష్యత్తులో వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అది నా కోరికని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. ఇటీవల 30 పడకల నుంచి 50 పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిగా అవసరమైన భవనాలను నిర్మించిన విషయం తెలిసినదే! గురువారం ఈ నూతన భవనాలను అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డా.భీశెట్టి సత్యవతి, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ల చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా ఆసుపత్రి వర్గాలు సూపరింటెండెంట్ ఈశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ జాతీయ రహదారి ఆనుకుని ఉన్న ఈ ఆసుపత్రికి అన్ని సౌకర్యాలు సమకూర్చే విధంగా ప్రయత్నించేస్తానని అన్నారు. పార్లమెంట్ సభ్యురాలు డా.బి.సత్యవతి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి ఆసుపత్రి తో పాటు నక్కపల్లి ఆసుపత్రిని సామర్థ్యాన్ని కనుగొనగా అదండీ స్కానింగ్ కూడా చేస్తారు కదా ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలనుకున్నానని కానీ కొన్ని పరిస్థితులు కారణంగా జరగలేదని అది జరిగేటట్లు కృషి చేస్తానని ఆమె చెప్పారు. విద్యా వైద్య రంగాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పట్టణం మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో వచ్చినప్పుడు కోటవురట్ల నక్కపల్లి ఆసుపత్రి సామర్థ్యం పెంచేందుకు కృషి చేయాలని చెప్పడం ఇచ్చిన హామీ ప్రకారం తీర్చిదిద్దారని ఆ విధంగా శాసనసభ్యులు ఎంపీ ల ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు సోనీ వుడ్ ,జిల్లా వైద్య విధాన పరిషత్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపర్డెంట్ బి.ఈశ్వర ప్రసాద్, వైద్యులు శిరీష, సౌమ్య, జయలక్ష్మి, ఇస్సాక్, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతలు జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు, జిల్లా పార్టీ కార్యదర్శి లొడగల చంద్రరావు, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సింహాచల దేవస్థానం బోర్డు సభ్యురాలు జనపరెడ్డి శేషారత్నం, మాజీ ఎంపీపీ బోల్లం బాబ్జి, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కోల్నాటి నానాజీ ,ఎల్లేటి సత్యనారాయణ, గొర్ల బాబురావు, శ్రీపతి రాజు, హెటిరో ప్రతినిధులు ప్రభాకర్, కుల్లాయి రెడ్డి, సుబ్బారెడ్డి, రాజారెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి ప్రతినిధి ఇమామ్ తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు



మాడుగుల, నవంబరు 16, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాలు సందర్భంగా మూడవరోజు గురువారం మాడుగుల గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వై.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వివిధ గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు అందించిన సేవలు వివరించారు. ఎస్సార్ రంగనాథన్, పాతూరి నాగబూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, మాడపాటి హనుమంతరావు తదితర నాయకులు గ్రంథాలయాలకు వారు చేసిన సేవలు గూర్చి విద్యార్థులకు లైబ్రేరియన్ తెలిపారు. పలువురు పెద్దలు తమ సందేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఆయా స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వాహకులచే కుర్చీ పోటీలు నిర్వహించారు.

# ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే గ్రంథాలయాలు : మాజీ వైస్ ఎంపీపీ గొర్రెల రాజబాబు

పాయకరావుపేట నవంబర్ 16, ప్రభాతవార్త



ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే గ్రంథాలయాలు నెలకొల్పబడ్డాయని మాజీ వైస్ ఎంపీపీ గొర్రెల రాజబాబు అన్నారు. 56వ జాతీయ గ్రంథాల య వారోత్సవాలలో భాగంగా స్థానిక ఇంచార్జ్ గ్రంథాలయ అధికారి వామాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలో గల శాఖ గ్రంథాలయంలో గురువారం జరిగిన మూడవరోజు వారోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీనికి ముందు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ వైస్ ఎంపీపీ గొర్రెల రాజబాబు, తుని, పాయకరావుపేట భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు, తెలుగుదేశం విద్యా విభాగం నాయకుడు గొల్లపల్లి నాగు, ఆకెళ్ళ శాస్త్రి ప్రభృతులు గ్రంథాలయ ఉద్యమకారులు గాడిచర్ల హరి సర్వోత్తమ రావు, ఎస్.ఆర్.రంగనాథన్, వెంకటరమణ, పాతూరి నాగభూషణం సహా విద్యార్థిని, విద్యార్థులు చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన అనంతరం పుష్పమాలలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆకెళ్ళ శాస్త్రి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ఈ సదుపాయాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో వక్తృత్వ (ఉపన్యాసం) పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ మధ్యాహ్నం సీనియర్లు, జూనియర్ల విభాగాల్లో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పట్టణంలోని వివిధ పాఠశాలల నుండి 200 మంది వరకు విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సభ్యులు తేజమూర్తుల వెంకటేశ్వర్లు, యోగా మాస్టారు ఎస్.సీతారామయ్య, ఎన్.టి సీతారామమూర్తి, అచ్యుత రావు సహా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గొలుగొండలో మళ్లీ జగనే కావాలి కార్యక్రమం



గొలుగొండ, నవంబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే కావాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం గొలుగొండ సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం సమావేశంలో మళ్లీ జగనే ఎందుకు కావాలో వివరించారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ముఖ్యమంత్రిగా ఉండడం ఎంత అవసరమో తెలియజేసేందుకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హతను బట్టి ఏ సిఫార్సు లేకుండా ఇంటికే చేరే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి మరల సీఎంగా చేసేందుకు ప్రజలంతా పట్టుదలతో పనిచేయాలన్నారు. అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎన్ని కుట్రలు చేసినా మాకు జగనే కావాలి అనేలా ప్రజలు దృఢ సంకల్పంతో జగన్ వెంట నడిచేందుకు సిద్ధమవ్వాలన్నారు. ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలతో పాటు కొత్త హామీలను కూడా నూరు శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ప్రజల మధ్య ప్రజా ప్రతినిధులు వారధులుగా నిలిచి నిత్యం ప్రజల్లో ఉంటూ పాటుపడుతున్నారని గుర్తు చేశారు. ఇంతటి సంక్షేమ పాలన ఇంత ప్రజారంజకంగా మునుపెన్నడు ఏ ప్రభుత్వాలు అందించలేదన్నారు. ప్రజలంతా గమనించాలని ఇటువంటి దళారీలు లేకుండా నేరుగా ఇంటికే సంక్షేమం చేరుతుందని తెలిపారు. అలాగే గ్రామ సచివాలయాల ద్వారా వివరాలు సేకరించి సచివాలయాలకు అందజేస్తున్నారని అన్నారు. ఏమైందిప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని వివరించారు. మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ కిసపల్లి అప్పారావు మాజీ ఎంపీపీ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ ఈశ్వరరావు, ఎంపీటీసీ ఎస్ దేవిడ్ రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళి

యలమంచిలి, నవంబర్ 16, ప్రభాతవార్త



యలమంచిలి శాఖా గ్రంథాలయ వారోత్సవముల లో భాగంగా గురువారం గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకున్నారు. పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్.ఆర్.రంగనాథన్, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు చిత్రపటాలకు పూలమాలలు వేసి, వారిని స్మరించుకున్నారు. అనంతరం, కొత్త పేట హైస్కూల్, రైల్వేస్టేషన్ రోడ్ హైస్కూల్, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, భవాని, రత్నంరాజు, చంద్రశేఖర్, డ్రాయింగ్ టీచర్ సత్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎ.ఎస్.బాబు, రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్, వై.అప్పారావు, షేక్ అబ్దుల్, విద్యార్థులు, పాల్గొన్నారు. లైబ్రేరియన్ వి.ఆనంద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.



నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించిన అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా.బి.సత్యవతి, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణతో పాటు పలువురున్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

# వాసువాడ గ్రామంలో కల్వర్టు నిర్మాణానికి పదిలక్షల మంజూరు



## కొబ్బరికాయ కొట్టి పనులను ఎంపీపీ బోయిన కుమారి

గూడెంకొత్తవీధి,నవంబర్16, ప్రభాతవార్త

మండలంలో సంకాడ పంచాయితీ వసువాడ గ్రామంలో కల్వర్టు నిర్మాణానికి పది లక్షల మంజూరయ్యాయని ఎంపీపీ బోయినకుమారి అన్నారు. గురువారం కల్వర్టు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆమె మాట్లాడుతూ వసువాడ గ్రామంలో రెండు వీధులను కలుపుతూ కల్వర్టు నిర్మించటం అభినందనీయమని, ఈ కల్వర్టు నిర్మాణం వల్ల వ్యవసాయ పంట పొలాలకు వెళ్ళటానికి వీలుగా ఉంటుందని, రెండు వీధుల మధ్య సత్సంబంధాలు బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి ఈ కల్వర్టు సమస్య తెలియజేయడం జరిగిందని, అలాగే అనేక పత్రికల్లో కల్వర్టు నిర్మించాలని వార్తలు ప్రచురించబడ్డాయని స్పందించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కల్వర్టు నిర్మాణానికి సహకరించి కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని అన్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ లోతా దేముడు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్లాప్ మిత్రాల జీతాలు చెల్లింపులో ఆలస్యంపై కార్మికుల ఆవేదన

## జీతాలు లేక పూట గడవడం కష్టం అంటు కన్నీరు, మున్నీరు



గూడెంకొత్తవీధి, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలో 16 పంచాయితీలకు చెందిన క్లాప్ మిత్రులకు, శానిటేషన్ లేబర్ సిబ్బందికి గత 14 నెలలుగా జీతాలు చెల్లించలేదని జీతాల చెల్లింపులు ఆలస్యం కారణంగా తమకు పూట గడవడం కష్టంగా ఉంటుందని వారు లబో దిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి జీతాలు మంజూరయ్యేలా చొరవ చూపాలని రోజుకు ఇచ్చే రూ.200 కూడా సరైన సమయానికి ఇవ్వకపోవడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కనీస అవసరాలు తీర్చుకోలేని దుర్భర పరిస్థితులలో ఉన్నామని వాపోతున్నారు. వ్యవసాయ పనులు చేసుకుందామంటే పంచాయితీలో పనులకు పరిమితమై, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రాత్రి వేళల్లో కూడా మేం విధులు నిర్వహించి పరిశుభ్రత పనులు చేస్తూ ఉంటే జీతాలు ఇవ్వకపోవడం బాధాకరమని తమ గోడును విన్నవించుకున్నారు.అధికారులు స్పందించి జీతాలు మంజూరు చేయాలని కోరారు. దీని విషయమై ఎంపీడీవో ఉమామహేశ్వరరావు వివరణ కోరగా ఎన్ఐసి నుండి వెండర్ అప్రూవల్ వచ్చిన వెంటనే జీతాలు చెల్లించటం జరుగుతుందని, వారం క్రితం మూడు పంచాయితీలకు వెండర్ అప్రూవల్ రావడంతో వారికి జీతాలు మంజూరు చేయటం జరిగిందని, గురువారం మరో నాలుగు పంచాయతీలకు వెండర్ అప్రూవల్ వచ్చిందని వారికి కూడా జీతాలు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు.

# నూతన సచివాలయ భవనం ప్రారంభం



యలమంచిలి, నవంబర్ 16, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పురుషోత్తపురం సచివాలయ పరిధిలో గురువారం నూతన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పోతిరెడ్డి పాలెం కృష్ణాపురం పులపర్తి గ్రామాలలో ఒక్కొక్కటి 23.94 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు అనంతరం పురుషోత్తపు రం గ్రామంలో 43.60 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనాన్ని ప్రారంభో త్సవం అనంతరం ఎమ్మెల్యే వి.రమణమూర్తి రాజు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేగా వాలంటీర్ వ్యవస్థ సచివాలయాలను ఏర్పాటు చేశారని వీటి ద్వారా సంక్షేమ పథ కాలు అసలైన లబ్ధిదారులకు నేరుగా చేరుకునే వీలుంటుందని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న చొరవ లబ్ధిదారులకు మేలు చేకూరుతుందని, సచివాలయాలు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఎక్కడ అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలే కాకుండా పేద ప్రజలకు ఎటువంటి అవసరం ఉన్న వీరి ద్వారా పనులను చురుకుగా చేయించుకునే వీలు ఉంటుందని అన్నారు. ఎంపీపీ బోదుపు గోవింద్, సర్పంచులు ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణి

నర్సీపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త



స్థానిక శ్రీచైతన్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలో నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2023-24లో పాల్గొన్న విద్యార్థులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి నాసా కిట్స్ అందజేశారు. రోజు రోజుకూ పెరిగిపోతున్న స్థలా భావాన్ని దృష్టిలో పెట్టుకొని అంతరిక్షంలో మానవుడు జీవించడానికి కావలసిన ప్రత్యేక ఏర్పాట్లు ఏవిధంగా ఉండాలి అనే అంశంపై విద్యార్థులు చేసిన పలు నమూనాలు ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ నాసావారి కిట్స్ అందజేసినట్లు సంస్థ ప్రిన్సిపాల్ చిటికెల శ్రీనివాసు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఎటువంటి లక్ష్యాన్నైనా సాధించగలరని విద్యార్థి మేధస్సు తరగతి గదికే పరిమితం కాకుండా అన్నిరకాల జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటి పరీక్షలకు హాజరు కావాలన్నారు. పాఠశాల డీన్ నాగేశ్వరరావు, సి అండ్ ఎం ఇంచార్జ్ గోవింద్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 2023-24 నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు ఏ.జి.ఎం.సురేష్, గాజువాక ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ, అకాడమిక్ కోఆర్డినేటర్ వెంకటరమణ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాసా ఇంచార్జ్ రామ్మోహన్, ఎ.ఓ పాండు రంగ నాయుడు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీనియర్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో నింజాస్ అకాడమీకి నాలుగు పతకాలు

నర్సీపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త



ఏపి బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు విశాఖ సాయి సెంటర్ వద్ద జరిగిన 7వ సీనియర్ బాక్సింగ్ చాంపియన్షిప్ పోటీల లో నర్సీపట్నం నింజాస్ అకాడమీ క్రీడాకారులు నాలుగు పతకాలు సాధించారు. కొలుకుల కృష్ణవేణి(66 కేజీల), బొంతు మౌనిక(81కేజీలు) గోల్డ్ మెడల్స్ సాధించారు. అలాగే కె.అరుణ (70కేజీల) విభాగంలో రజక పతకం, వి.ప్రియాంక (70 కేజీల) విభాగంలో కాంస్య పతకం సాధించారు. వీరిని ఆకాడమీ డైరెక్టర్లు అభినందించారు. ఈ సందర్భంగా సెక్రటరీ లక్ష్మణదేవ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు విజేతలకు బహుమతులు అందజేశారు.

# ద్విచక్ర వాహన ప్రమాదంలో జూనియర్ అసిస్టెంట్ మృతి

## మరో గిరిజనుడికి తీవ్ర గాయాలు



ముంచంగిపుట్టు నవంబర్ 16 (ప్రభాతవార్త)

ముంచంగిపుట్టు మండలం వనబసింగి పంచాయతీ గ్రామ సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో వాహనం నడుపుతున్న జూనియర్ అసిస్టెంట్ కుర్తాడి. శ్రీనివాసరావు-48 మృతి చెందగా ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో వనబసింగి గ్రామానికి చెందిన పూజారి. బలరాంకు తీవ్ర గాయాలయ్యాయి. అందుకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగి పుట్టు మండల కేంద్రానికి చెందిన కుర్తాడి శ్రీనివాసరావు పెదబయలు మండలం సీత గుంట గ్రామంలో గల జి టి డబ్ల్యూ ఆశ్రమ బాలుర పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. బుధవారం సాయంత్రం విధులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ముంచంగిపుట్టు చేరుకునే క్రమంలో వనబసింగి గ్రామ సమీపంలో గల డిఆర్డిపో మలుపు వద్దకు వచ్చేసరికి మలుపు వద్ద వనబసింగి గ్రామానికి చెందిన పూజారి బలరాం అనే గిరిజనుడు నడుచుకుంటూ వస్తుండగా ప్రమాదవశాత్తు జూనియర్ అసిస్టెంట్ కుర్తాడి శ్రీనివాసరావు నడుపుతున్న ద్విచక్ర వాహనం బలరామును ఢీకొనడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న కుర్తాడి శ్రీనివాసరావు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో రోడ్డుపై పడిపోగా ద్విచక్ర వాహనం ఢీకొన్న బలరాంకు కూడా తలకు కాలికి తీవ్ర గాయాలు తగలడంతో వీరిద్దరూ రోడ్డుపై అచైతనంగా పడి ఉండడంతో సంఘటన జరిగిన కొంత సేపటికి అటుగా వచ్చిన వనబసింగి గ్రామస్తులు, వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్‌లు క్షతగాత్రులు ఇద్దరినీ హుటాహుటిన ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా జూనియర్ అసిస్టెంట్ కుర్తాడు శ్రీనివాసరావు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించగా తీవ్ర గాయాల పాలైన బలరాంకు ప్రథమ చికిత్స చేసి అత్యవసర వైద్య సేవ నిమిత్తం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# అంతర్జాతీయ టీ-20 క్రికెట్ మ్యాచ్ బందోబస్తు పై పోలీస్ కమీషనర్ రవిశంకర్ సమీక్ష

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో ఈ నెల 23న అంతర్జాతీయ టీ-20 క్రికెట్ మ్యాచ్ జరుగనున్న నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్ ఉన్నతాధికారులతో తన కార్యాలయం లో గురువారం సమావేశం నిర్వహించారు. నేటి నుండి రెండు రోజులు పాటూ 17, 18 తేదీల్లో మ్యాచ్ టిక్కెట్లు పీఎంపాలెంలోని డా.వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియం బీ గ్రౌండ్, వన్డే స్లోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, గాజువాకలోని రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో టికెట్ల ప్రత్యక్షముగా విక్రయించనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో పూర్తి బందోబస్తు చర్యలు చర్చించారు. ఎటువంటి తోపులాటలు లేకుండా పారదర్శకముగా టికెట్ల విక్రయం సాగేలా చర్యలు తీసుకున్నారు.అదే విధ్యా అంతర్జాతీయ టీ-20 క్రికెట్ మ్యాచ్‌కు రానున్న క్రీడాకారుల బందోబస్తు, మ్యాచ్ వీక్షించడానికి వచ్చే ప్రేక్షకుల బందోబస్తు చర్యలు, వి.ఐ.పిల బందోబస్తులపై చర్చించారు. మ్యాచ్ జరుగు రోజు నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ఉండేలా బందోబస్తు ఏర్పాట్లపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకున్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన జనసేన నాయకులు విందుల వెంకటరమణ



గాజువాక, నవంబర్ 16, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం, 64వ వార్డు గంగవరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు కదిరి వాసు, ఆర్జిల్లి సోమేష్, కొవిరి రాజు దురదృష్టవశాత్తు గత వారం 9న రోడ్డు ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. ఎంతో భవిష్యత్తు ఉన్న ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఇలా అర్ధంతరంగా అనంతలోకాలకు వెళ్లిపోవడంతో గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ విషాద పరిస్థితిని స్థానిక జనసేన నాయకులు గాజువాక నియోజకవర్గ జనసేన నాయకులు విందుల వెంకట రమణకు తెలియజేయగా, వెంటనే స్పందించి బాధిత మూడు కుటుంబాలకు తనవంతు ఆర్థిక సహాయంగా ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ అండగా ఉండే మత్స్యకార కుటుంబాలలో ఇలా తీవ్ర విషాదం జరగటం దురదృష్టమని, పార్టీ నుంచి అండగా నిలబడేలా తనవంతు ప్రయత్నిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ జనసేన నాయకులు విందుల వెంకటరమణతో గంగవరం జనసేన నాయకులు మత్స్యకార విభాగ సభ్యులు కదిరి సత్య,మెగా నూకరాజు, సుధమల్ల వెంకట్, ఒలిశెట్టి కోదండరాం,జనసైనికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తుంగ్లాం గ్రామ ప్రజల గేట్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంత్రి అమరనాధ్‌కు వినతి



గాజువాక, నవంబర్ 16,ప్రభాతవార్త

తుంగ్లాం ప్రజలు రాకపోకల కోసం తుంగ్లాం వైపున వున్న బిహెచ్ పివి పెద్దగేటు నిరంతరం తెరిచి ఉంచడం కోసం రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖామాత్యులు గుడివాడ అమరనాథ్‌ను మిందిలో వారి నివాసంలో గురువారం తుంగలాం గ్రామ పెద్దలు కలిసి సమస్యను వారికి విన్నవించి, వినతిపత్రం ఇవ్వడం జరిగినది. వెంటనే స్పందించిన మంత్రి అమరనాధ్ ఈసమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి, గేటు తెరవడంకోసం తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని తుంగ్లాం గ్రామ ప్రజలు తెలిపారు. మంత్రికి వినతిపత్రం ఇచ్చిన వారిలో 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# వైభవంగా శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరులు పూజ మహోత్సవాలు

గాజువాక, నవంబర్ 16, ప్రభాతవార్త



శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 65వ వార్డులో శ్రీ గౌరీ సంఘం ఆధ్వర్యంలో నూతన భవనంలో శ్రీ గౌరీ పరమేశ్వరులు తొలి పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య,గాజువాక వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి,65 వ వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు, 74 కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి,మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు... జిల్లా కేంద్ర గౌరీ సంఘ మాజీ అధ్యక్షులు ఆడారి అప్పారావు, దాడి రమణ చిట్టిలు గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ఈనెల 15వ తేదీ నుంచి డిసెంబర్ 9 వరకు అమ్మవారు పూజలు. ఘనంగా జరుగుతాయని, ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయని ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మహిళలు భక్తులు భారీగా పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

గాజువాక నవంబర్ 16,ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 58వ వార్డులో బుధవారం అగ్నిప్రమాదానికి గురై షాప్ దగ్ధమై జీవనాధారం కోల్పోయిన వృద్ధ దంపతులకు నిత్యావసర వస్తువులు, కొంత నగదును అందజేసి రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు, జోన్-1 యువత కోఆర్డినేటర్, సి.హెచ్.రామ్మోహన్ నాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో 58వ వార్డ్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతా బత్తుల శ్రీనివాస్, తెదేపా నాయకులు గిన్ని శివారెడ్డి, సీరపు నాగేశ్వరరావు, సిరపు నర్సింగ్ రావు, దుర్గా, కారాడ వెంకట్రావు తదితరలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంకోసం బిఎంఎస్‌ను గెలిపించండి

గాజువాక, నవంబర్ 16, ప్రభాతవార్త



బీజేపీ ఎంపీ జివిఎల్ హిందూస్తాన్ షిప్ యార్డ్‌లో ఈ నెల 18 శనివారం జరిగే ఎన్నికలలో బీఎంఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే సమస్యలు పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని పార్లమెంట్ సభ్యులు జివిఎల్ నరసింహారావు అన్నారు. గురువారం షిప్ యార్డ్‌లో బిఎంఎస్ ప్యానెల్‌పై పోటీ చేసే అభ్యర్థులు, సానుభూతి పరులు జిల్లా బీజేపీ కార్యాలయంలో ఎంపీని కలిసి ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ సందర్బంగా జివిఎల్ మాట్లాడుతూ షిప్ యార్డ్ లో ఉన్న ఎల్,ఎం సీరీస్ ఉద్యోగులు సమస్యను రక్షణ మంత్రివర్యులు రాజనాధ్ సింగ్ తో చర్చించామని, చైర్మన్ హేమంత్ ఖత్రితో కూడా చర్చలు జరిపామని యాజమాన్యం పూర్తి అంగీకారంతో రక్షణ మంత్రిత్వ శాఖకు సంబందించిన ఫైల్ పంపిందని త్వరలో నే సమస్య పరిస్కారం అవుతుందని అన్నారు. అలాగే రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలు కూడా పరిస్కారం చేస్తామని, షిప్ యార్డ్ అభివృద్ధి దిశగా వెళుతున్న నేపథ్యంలో ఎల్.ఎం సీరీస్ ఉద్యోగులు రెగ్యులర్ కావాలంటే ఖచ్చితంగా బిఎంఎస్ యూనియన్‌పై విశ్వాసం ఉంచి గెలిపించాలని కోరారు. షిప్ యార్డ్ ఎల్, ఎం సీరీస్ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

# చీడికాడ గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

మాడుగుల నవంబరు 16, ప్రభాతవార్త



చీడికాడ శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న గ్రంథాల య వారోత్సవములలో భాగంగా గురువారం గ్రంథా లయాధికారి ఎమ్మెస్సార్ జోగేశ్వరి ఆధ్వర్యంలో మూడో రోజు గ్రంధాలయ ఉద్యమ కారులను స్మరించుకోవడం జరిగినది. పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు చిత్రపటముల కు పూలమాలలు వేసి వారికి నివాళులు అర్పించారు. పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

# రాష్ట్ర కార్పెంటర్ సంఘం నూతన యూనియన్ ఏర్పాటు



నర్సీపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్ సంఘ యూనియన్ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని విశ్వ బ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు పెద్దపాటి గోవిం దరావు అన్నారు. గురువారం నర్సీపట్నం అబీద్ సెంటర్లో వెలసియున్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పెదపాటి గోవిందరావు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. వీరికి ప్రత్యేక నియామక పత్రాలను కూడా అందించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ అదే విధంగా రాష్ట్రంతో పాటు జిల్లా కార్పెంటర్ల సంఘం నూతన కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనకాపల్లి జిల్లా కన్వీనర్‌గా పాలుమూరి బ్రాహ్మజీ, జిల్లా కార్యదర్శిగా చుక్కా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షు లుగా మహేష్, కార్యవర్గ సభ్యులుగా కొమ్మోజు శ్రీను, రాష్ట్ర కార్పెంటర్ల అసోసియేషన్లో అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నుండి ఐదుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వేముల కన్నాప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్పెంటర్ల సంఘ యూనియన్ ప్రతినిధులతో పాటు పదవీ విరమణ పొందిన అటవీశాఖ అధికారి భోగలింగేశ్వరరావుతో పాటు పలువురు హాజరయ్యారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు...

## 50వ వార్డులో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె.కె రాజు

విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వార్డు యుడిఎ కోలని సచివాలయం 1086294 మాధవదార, మురళీ నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 50వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. కె.కె రాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు, చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రం మొత్తం 175 నియోజకవర్గాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా ప్రజా ప్రతినిధులు తెలుసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని తద్వారా ఆయా సమస్యలను పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. 50వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిన సందర్భంగా 50వార్డు పార్టీ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ చేశారు. మండల అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్, వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత, డైరెక్టర్ పైడి శ్రీను, జిల్లా జెనరల్ సెక్రటరి ఎం.లక్ష్మీ, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్ రెడ్డి, 50వ వార్డు నాయకులు భగాతి విజయ్, ఎవిఎన్ రాజు, సబ్బవరపు శ్రీను, పొన్నాడ అప్పారావు మాస్టర్, నారాయణరావు, నారాయణస్వామి, లక్ష్మణరావు, సరస, చిరంజీవి, ఎంవి రెడ్డి, రఘు, త్రినాధ్, శ్రీను, శివ రామ్, వేణు, దాలినాయుడు, వర్మ, సోని, యస్.కృష్ణారావు, సీనియర్ నాయకులు రాజం రాజు, బోగవల్లి గోవింద్, అంబటి శైలేష్, ఎం.సునీల్, రత్నం, దమయంతి, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వేజోన్ పనుల్లో కదలిక

విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నో దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర ప్రజలకు సెంటిమెంట్‌గా మారిన విశాఖ రైల్వే జోన్ పనులు కదలిక వచ్చిందని, జోన్ భవన నిర్మాణానికి 106 కోట్ల రూపాయలను కేటాయిస్తూ బోర్డు ఆమోదించిందని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు తెలిపారు. గురువారం ఆయన విశాఖ ఈస్ట్ కోస్ట్ రైల్వే డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ కలిసి నూతన రైల్వే జోన్‌కు సంబంధించి వివిధ ముఖ్య విషయాలపై చర్చించారు. రైల్వేజోన్‌కు సంబంధించిన రైల్వేశాఖ నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూమికి బదులుగా జరిగిన భూకేటాయింపులు, నూతన జోన్ భవనానికి రైల్వే బోర్డు నుంచి గత వారం అనుమతి పొందిన పూర్తి స్థాయి భవన నిర్మాణ వ్యయం తదితర విషయాలపై చర్చించామన్నారు. అయితే, రాష్ట్రప్రభుత్వం రైల్వేకు ఇవ్వవలసిన 52ఎకరాల భూమిని ఇవ్వటంలో తీవ్ర జాప్యం చేస్తోందన్నారు. రైల్వే శాఖకు ఈ భూమి అందజేసిన వెంటనే మండల ప్రధాన కార్యాలయం నిర్మాణ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

## పారిశ్రామిక పెట్టుబడులకు ఏపి దిక్సూచి

7వ పేజీ తరువాయి..

స్థానంలో నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. పారిశ్రామిక వ్యాపార రంగాలలో సంస్కరణలు చేపట్టడం ద్వారా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో గత మూడు సంవత్సరాలుగా ఏపీ నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతుందని వెల్లడించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన చెప్పారు. అంతేకాకుండా ఎం ఎస్ ఎస్ ఈ రంగాలకు చేయూతనివ్వాలని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్న విషయాన్ని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో ఈరంగం దెబ్బ తినకుండా ఉండేందుకు 950కోట్లు రూపాయల రీస్టార్ట్ ప్యాకేజిని అందజేశామని గత సంవత్సరం ఎమ్మెస్ ఎం ఇ రంగానికి ఇవ్వాల్సిన 2వేల కోట్ల రూపాయలు ఇన్సెంటివ్ ని చెల్లించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఎంఎస్ఎంఈ రంగాన్ని పూర్తి గా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దేశంలోని పారిశ్రామిక దిగ్గజాలన్నీ ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయని దీని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తమ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఇక తలసరి ఆదాయం విషయానికి వస్తే 2019లో మన రాష్ట్రం 17వ స్థానంలో ఉంటే ఇప్పుడు తొమ్మిదో స్థానానికి చేరుకుందని ఆయన చెప్పారు. ఉపాధి రంగంలో గత ప్రభుత్వం 34వేల మందికి ఉద్యోగాలు ఇచ్చిందని గొప్పలు చెప్పుకుంటుందని అయితే తమ ప్రభుత్వం గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో భారీ మధ్య తరహా పరిశ్రమలలో 1,45,000మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిందని వివరించారు. అంతేకాకుండా ఎంఎస్ఎం ఈ రంగంలో 13వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా వ్యవసాయ రంగం 2019లో 27వ స్థానంలో ఉండగా ఇప్పుడు ఆరవ స్థానానికి చేరుకుందని ఆర్బీకేల ఏర్పాటు సుమారు 17వేల మంది అగ్రికల్చరల్ అసిస్టెంట్లను నియమించటం 50లక్షల మంది రైతులకు 6వేల కోట్లు రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఇంతటి ప్రగతి సాధించగలిగామని మంత్రి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్ కండిషన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారిపోతోందని సమీప భవిష్యత్తులో 50శాతం ఏసీలు ఆంధ్రప్రదేశ్ నుంచి ఉత్పత్తి అవుతాయని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సులో జరిగిన 20 వేల కోట్లు రూపాయలు ఎంఒయులకు అవసరమైన అనుమతులను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలోని సహజ వనరులను వినియోగించుకుని నేపథ్యంలో నాలుగు కొత్త పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని ఆయన చెప్పారు. ద్వారా 10వేల షిపింగ్ హార్బర్లను రెండు మూడు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని త్వరలోనే రెండు మూడు ఫిషింగ్ హార్బర్లను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. పోర్టు ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వ అధిక ప్రాధాన్యత ఇస్తుందని వీటి కోసం 45వేల ఎకరాలను సిద్ధంగా ఉంచామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పరి శ్రమలను ఏర్పాటు చేసుకునే వారికి అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని పరిశ్రమల నిర్మాణాన్ని సరిగా యాజమాన్యం చర్యలు చేపడితే ఆ యాజమాన్యానికి ఇచ్చిన భూమికి సంబంధించి ప్రభుత్వమే సేల్ డీడ్ చేస్తుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఇదిలా ఉండగా గ్రీన్ ఎనర్జీకి ఆంధ్రప్రదేశ్ దిక్సూచి కాబోతోందని నీతి ఆయోగ్ సీఈవో చెప్పారని ఈ నేపథ్యంలో ఇండోసోల్ కు 5వేల ఎకరాలు కేటాయిస్తే నాదెండ్ల కట్టప్ప తప్పు పట్టడాన్ని అమర్నాథ్ తీవ్రంగా పరిగణించారు కళ్ళముందు జరుగు తున్న అభివృద్ధిని కూడా చూడలేని ఆయన ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. మనోహర్ తండ్రి ఒకసారి ఎన్టీఆర్‌కి వెన్నుపోటు పొడిచారని ఎన్టీఆర్‌కి వెన్నుపోటు పొడి ప్రభుత్వాన్ని లాక్కున్నారని ఆ తరహా ఆలోచన కలిగిన మనోహర్ పవన్‌కళ్యాణ్‌ని కూడా ఏదో రోజు వెన్నుపోటు పొడుస్తారని అమర్నాథ్ అన్నారు. మనోహర్ చేసిన ఆరోపణలోపసలేదని ఇప్పటికైనా ఆయన కట్టప్ప వేశాలు మానుకోవాలని హితవు పలికారు. ఆయన కట్టప్ప రాజకీయాలు మా దగ్గర ప్రదర్శించవద్దని అమర్నాథ్ హెచ్చరించారు. ఇదిలా ఉండగా పోలవరం అంశం ప్రస్తావన వచ్చినప్పుడు 70శాతం పనులను చంద్రబాబు నాయుడు పూర్తి చేశారని విలేకరుల ఆయన 70శాతం కట్టలేదు. పోలవరంలో 70శాతం కొట్టేసాడు అంటూ మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు.

## పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో టీజెట్టి గణేష్ ఆధ్వర్యంలో ప్రకాష్‌నగర్ లో 25లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం దుర్గా నగర్ లో 6.50లక్షలతో రాంపు నిర్మాణం గుడివాడ అప్పన్న కాలనీలో 13.50లక్షలతో స్టెప్స్ నిర్మాణం కొరకు గుడివాడ అప్పన్న కాలనీలో 14.80లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఈకార్యక్రమంలో పశ్చిమ నియోజ కవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సొంత నిధులతో చర్చి లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తన దృష్టికి వచ్చిన సమస్యలు అన్నింటిని పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మన నియోజకవర్గానికి వచ్చినటువంటి సమస్య ఏదైనా చెప్పడమే తరువాయి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఇంకా కొన్ని అభివృద్ధి పనులకు రోజుల్లో శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రజలకు తెలియజేశారు. ఏపీ రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ పీల మాధవి , క్లస్టర్ ఇంచార్జి బోగవల్లి నాగభూషణం నాగభూషణం , వరుశురాం, ధరిమిరెడ్డి శ్రీను,న నక్క సూర్యనారాయణ, ఎస్సై భారతి, జి లక్ష్మణరావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, జేసి ఎస్ సైన్యం, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ యువత తదితరులు పాల్గొన్నారు.

## పంచ గ్రామాల ఇళ్ల యజమానులకు ఊరట

విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

సింహాచలం దేవస్థానం పంచగ్రామాల్లోని ఇళ్ల యాజమానులకు ప్రభుత్వ కొంత ఊరటినిచ్చింది. ఇళ్ల మరమ్మత్తులకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కరిణాల వల దేవ్ జారిచేసిన ఆదేశాల ప్రతులు దేవస్థానానికి చేరాయి. ప్రస్తుతం నిర్మాణాలు ఎలా ఉన్నాయో వాటికి మాత్రమే మరమ్మత్తులు చేసుకునేందుకు అవకాశంఇస్తూ ఆదేశాలు ప్రతులు దేవస్థానానికి చేరాయి ప్రస్తుతం నిర్మాణాల ఎలా ఉన్నాయో వాటికి మాత్రమే మరమ్మతులు చేసుకునేందుకు అవకాశంఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. సంబందిత నిర్మాణాన్ని విజిలెన్స్ పరిశీలించి అనుమతి ఇచ్చిన మేరకే మరమ్మ తులు చేసుకోవలసి ఉంటుంది. అదనంగా ఎటువంటి మార్పులు చేసుకునే వీలులేదని పేర్కొంది. కాగా 2వేల సంవత్సరం అగస్టు 19వ తేదీన అప్పటి ప్రభుత్వం ఆక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు 578జీఓ విడుదల చేయడం ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం ఆ జీఓను రద్దు చేయడం తెలిసిన విషయమే 2005వ సంవత్సరంలో జరిగిన భూ వివాదం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల దేవదాయ శాఖ భూములకు సంబంధించిన వ్యహారం న్యాయస్థానం పరిధిలోకి వెళ్లిపోయింది. అప్పటి నుంచి పంచగ్రామాల్లో దేవస్థానం భూ వివాదానికి సంబంధించి ప్రభుత్వ పరంగా అధికారిక ఆదేశాలు జారీ చేయడం బహుశ ఇదే ప్రథమమేమో ఇదిలా ఉంటే ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల అమలుపై దేవస్థానం లో చర్చ మొదలైంది. న్యాయస్థానంలో కేసు నడుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడం పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

## జడ్పీ వైస్ చైర్మన్‌గా సుంకరి గిరిబాబు ఏకగ్రీవం

విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

సిఎం జగన్ ఆదేశాలతో మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో నాడు పద్మనాభం మండలం జెడ్పిటీసీ పదవికి ఫోటో చేసి గెలిచిన సుంకరి గిరిబాబు నేడు వైవి సుబ్బారెడ్డి, ప్రియతమ నేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆశీస్సులతో వైసీపీ పార్టీ కార్యాలయం మూడు జిల్లాల కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి సమక్షంలో నియోజకవర్గం నాయకులు సహాయ సహకారాలతో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవికి బిఫామ్ సమర్పించడంతో నేడు జరిగిన ఎన్నికలో ఆయన్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడుతూ పదవి అలంకరణ విషయంలో సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన మూడు జిల్లాల కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి భీమిలి నియోజకవర్గం సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు హృదయపూర్వక ధన్యవాదులు తెలియజేస్తూ పదవి అనేది అధికారంగా కాకుండా ప్రజాసేవ భావించి బాధ్యతతో పని చేసి ప్రభుత్వంకి మంచి పేరు తీసుకువస్తానని మాట్లాడారు. ఈ ఎన్నిక సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## నన్ను, నా భూమిని రక్షించండి

జగదాంబ, నవంబర్ 16, ప్రభాతవార్త

వైకాపా విశాఖ జిల్లా ఆధ్యక్షుడు , డిసిసిబి చైర్మన్ కోలా గురువులు బారి నుంచి తనతోపాటు తన భూమిని కాపాడాలని ముత్యాలమ్మపాలెం మాజీ సర్పంచి, వైకాపా నాయకుడు చింతకాయల ముత్యాలు కోరారు. అనకాపల్లిజిల్లా పరవాడ మండలం వెన్నెలపాలెం సింహాద్రి కళ్యాణమండపంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం (జెకెసి) కార్యక్రమంలో కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టికి ఈ మేరకు ఫిర్యాదు చేసారు. పరమాడ మండలం చీపురుపల్లి తూర్పుఖండం రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 332/1ఎలోని ఎకరా భూమిని 2023 జూన్ 21న కొనుగోలు చేసారు. నా పేరు మీద పట్టాదారు పాసుపుస్తం, అడంగళ్, 1బిను రెవెన్యూ అధికారులు మంజూరుచేయడంతో ఫెన్సింగ్ వేసుకుని సాగుచేస్తున్నానని, ఈనెల 14న కోలా గురువులు అనుచరుడు బొంది అచ్చియ్య మరి కొంత మంది ఏకమై నిబంధనలకు విరుద్దంగా నా భూమిలోకి పంపిస్తున్నారు. అధికార బలంతో పేట్రేగిపోతున్న కోలా గురువులు ఆయన అనుచరులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## గడపగడపకు వెళ్లి జగనే ఎందుకు కావాలో వివరించిన ఆడారి

విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

గడపగడపకు వెళ్లి జగనే ఎందుకు కావాలో వివరించాలి అని ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి.. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన వైఎస్ఆర్ సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకరత ఆడారి ఆనంద్‌కుమార్ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం సచివాలయం పరిధి ఏపీఎస్ఈ బి కాలనీలో క్లస్టర్ మండల పార్టీ అధ్యక్షుడు బెహరా భాస్కర్ రావు జేసిఎస్ క్లస్టర్ కన్వీనర్ గేదెల మురళీకృష్ణ పర్యవేక్షణలో వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డు ఇంచార్జి చుక్క ప్రసాద్ ఆధ్వర్యంలో మన జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ముందుగా సచివాలయం పరిధిలో వివిధ పథకాలు కింద లబ్ధిదారులకు మంజూరు చేసిన వివరాలకు సంబంధించిన జగనే మా నమ్మకం పోస్టర్ను ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం ఈకార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గడప గడపకు వెళ్లి ఏపీ కు జగనే ఎందుకు కావాలి అని వివరించాలన్నారు. విద్యవైద్య రంగాల్లో వచ్చిన మార్పులను ప్రజలు గమనించాలన్నారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరు తెలుసుకొని ఇంకా అందని వారు ఉంటే వారికి అందే విధంగా చర్యలు తీసికోవాలని సూచించారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ముక్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి రెండు కళ్ళు అని అన్నారు. ఈ సచివాలయానికి సంబందించి వివిధ పథకాల కింద 14,96,02,91కోట్ల రూపాయలను మంజురు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు యాధావిధిగా కొనసాగి రాష్ట్రం మనం అన్ని విధాల అభివృద్ధి చెందుతామని అన్నారు. చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయన ప్రజలకు హితవు పలికారు. ఏపిడి శ్రీరాం వివిధ వార్డుల కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ఇన్చార్జిలు మండల పార్టీ అధ్యక్షులు, జేసిఎస్‌క్లస్టర్ కన్వీనర్లు సచివాలయం క్లస్టర్ కన్వీనర్లు మాజీ కార్పొరేటర్లు రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు సచివాలయం కన్వీనర్లు వాలంటీర్లు గృహసారథులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పార్టీఅభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ గిరిజన రైతులు దళారీలను నమ్మొద్దు




పాడేరు,నవంబర్ 16,ప్రభాతవార్త:

గిరిజన కాఫీ రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ఉండేలా వారికి ఈఏడాది కనీస మద్దతు ధర ప్రకటించి కాఫీ రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని లక్ష్యంతో జిసిసి- ప్రభుత్వం నష్టపోయినా గిరిజన కాఫీ రైతు కుటంబాలను లాభం చేకూర్చడానికి గిరిజన సహకార సంస్థ నిర్ణయం తీసుకుందని జిసిసి వైస్‌చైర్మన్,మేనేజింగ్‌డైరెక్టర్ జి.సురేష్‌కుమార్ వెల్లడించారు.పాడేరు మండలం దిగువమోదాపుట్టు గ్రామంలో రైతుల నుంచి ఈ ఏడాది కాఫీ కొనుగోలు సేకరణ కార్యక్రమంలో భాగంగా అరబిక్ కాఫీ పూలింగ్ కేంద్రాన్ని జిసిసి ఎండి సురేష్‌కుమార్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కాఫీ పిక్కలను కాఫీ గిరిజన రైతుల నుంచి లాంఛనంగా తూనికలు చేసి ఎండి సురేష్‌కుమార్ కొనుగోలు చేసి ప్రారంభించారు.అనంతరం జరిగిన సమావేశంలో గిరిజన కాఫీ రైతుల నుద్దేశించి జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ గిరిజన కాఫీ రైతులు దళారీలను మోసపోకుండా నాణ్యమైన కాఫీని జిసిసి కే విక్రయించి లాభాలను పొందాలని ఆయన విజ్ఞాప్తి చేసారు.గిరిజన కాఫీ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఈ ఏడాది పార్చిమెంట్ కాఫీ ధర 280 రూపాయలకు,చెర్రీ కాఫీ 145 రూపాయలుకు కొనుగోలు చేస్తున్నామన్నారు.అంతర్జాతీయ మార్కెట్‌లో కాఫీ ధర 210 రూపాయలు నుంచి 22 రూపాయలు ఉన్నా జిసిసి,ప్రభుత్వం నష్టపోయినా కాఫీ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కనీస గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ఈ ఏడాది కాఫీ మద్దతు ధరతో రైతుల నుంచి కొనుగోళ్లు చేస్తున్నామన్నారు.గత ఏడాది వెయ్యిటన్నులు కాఫీని రైతుల నుంచి సేకరించగా ఈ ఏడాది 1500 టన్నులు కాఫీని సేకరించాలనే లక్ష్యంతో జిసిసి ఉందన్నారు.దీనికి రైతులు సహకరించాలన్నారు.దళారీలు కాఫీ తూనికల్లో మోసాలు చేయడం డబ్బులు సక్రమంగా ఇవ్వక పోవడం జరుగుతుందని అయిదే జిసిసి కొనుగోళ్లలో తూనికల్లో మోసాలు ఉండవని అలాగే జిసిసికి రైతులు కాఫీ ఇచ్చిన మరుసటి రోజు రైతుల ఖాతాల్లో డబ్బులు జమా కానున్నాయన్నారు.డౌనూరులో ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రోసెసింగ్ యూనిట్‌ను త్వరలో ప్రారంభించనున్నామని ఈ యూనిట్‌లోనే ప్రోససింగ్,ప్యాకింగ్‌లు చేసి బయట మార్కెట్‌లో జిసిసి విక్రయించనుందని త్వరలోనే ఈ యూనిట్ ప్రారంభిం కానుందని ఈ ఏడాది లాభాలు వస్తే వచ్చే ఏడాది రైతులకు మరింత ఎక్కువగా ధర మూడు వందల రూపాయలు వరకూ కొనుగోఉలు చేయనున్నామని కావునా జిసిసికి రైతులు సహకరించాలన్నారు.దళారీలను ఆశ్రయించకుండా కాఫీ రైతులు జిసిసికే కాఫీని విక్రయించాలని అయితే జిసిసి ప్రకటించిన ధరకంటే ఎక్కువగా దళారీలు ఇస్తే వారికే విక్రయించవచ్చని వారిలో అన్నీ మోసాలే ఉంటాయని ఎండి సురేష్ కుమార్ అన్నారు.జిసిసి రైతుల కోసమే పుట్టిందని వారి మనుగడ కోసమే ఉందన్నారు.జిసిసి అధికారులు రైతులకు రుణపడి ఉన్నారని రైతు వలనే వారికి జీతాలు వస్తున్నాయన్నారు.జిసిసికి రైతులు కృతజ్ఞతాభావంతో ఉండాలన్నారు.అరకు,పాడేరు అలాగే ఏజెన్సీ 11 మండలాల్లో మంచి కాఫీ నాణ్యమైన కాఫీ రుచితో కూడిన కాఫీ కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి అరకు కాఫీనీ కొనుగోలు చేయడానికి వస్తున్నారన్నారు.దళారీ వ్యవస్థను నమ్మవద్దన్నారు.ఈ సమావేశంలో జిసిసి డివిజనల్‌మేనేజర్ డి.సి ంహాచలం మాట్లాడుతూ గిరిజన రైతులకు అన్ని విదాలుగా ఆదుకోవాలని ఆర్థికంగా ఎదిగేలా చేయాలని ప్రభుత్వం 1956 సంవత్సరంలో జిసిసి స్థాపించబడిందన్నారు.కాఫీని దళారీలు కొనుగోలు చేస్తూ రైతులను మోసాలు చేస్తున్నారన్నారు.దళారీలు,ప్రైవేటు నాంధీ సంస్థ కాఫీని రైతుల నుంచి కొనుగోలు చేసి వెళ్లి పోతుందని కానీ జిసిసి అలా కాకుండా రైతులకు అండగా ఉంటూ వారికి రుణాలు సైతం ఇస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తూ వస్తుందన్నారు.జిసిసి లేకపోతే రైతులు అనాధులగా ఉండేవారని వారిని ఆదుకోవడానకే జిసిసి స్థాపించబడిందన్నారు. కార్యక్రమంలో కాఫీ సీనియర్ మేనేజర్ శ్రీనివాసరావు,పాడేరు డిఎం సింహచలం,జిసిసి సేల్స్‌మేన్లు,సిబ్బంది,కాఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిసిసి ఎండి కాఫీ రైతుల ఇళ్లకు వెళ్లి వారు సేకరించిన కాఫీని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ తూటంగి సూరిబాబు,జిసిసి సేల్స్‌మేన్లు,సిబ్బంది,గిరిజన కాఫీ రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ రహదారి
## రెండు ఐటిడిఎలను కలిపే 'మహాదారి'!

### -రంపచోడవరం,పాడేరును కలిపే రోడ్డుకు కలెక్టర్ గ్రీన్‌సిగ్నల్



కొయ్యూరు, నవంబర్16, ప్రభాతవార్త

ఏళ్ల తరబడి వేచిచూస్తున్న మహత్తర కల ఇన్నాళ్లకు సాకారం కాబోతుంది. అల్లూరి సీతారాజుజిల్లాలోని రంపచోడవరం,పాడేరు ఐటిడిఎలను కలిపే రోడ్డునిర్మాణం జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్, పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి ప్రత్యేకచొరవతో రూపుదిద్దుకోనుంది. ఇది ఈ ప్రాంతప్రజలకు రవాణా వ్యయ,సమయభారాలను పూర్తిగా తగ్గించనుంది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని యు.చీడిపాలెం నుండి ఎర్రగొండ,మర్రిపాకలు మీదుగా గూడెంకొత్తవీధివరకు 11కి.మీ. లింకురోడ్డు నిర్మాణం చేయాలంటూ యు.చీడిపాలెం సర్పంచ్ దడాలరమేష్ ఆధ్వర్యంలో యు. చీడిపాలెం, మఠంభీమవరం పంచాయితీల ప్రజలు గురువారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మితో కలిసి జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి ఈ రోడ్డు ప్రాధాన్యతను ఉపయోగాన్ని క్షుణ్ణంగా వివరించారు. దీనితో స్పందించిన జిల్లాకలెక్టర్ ఈ రోడ్డునిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సర్పంచ్ దడాలరమేష్ తెలిపారు. కాగా ఈ రోడ్డునిర్మాణం పూర్తయితే జిల్లాలోని రంపచోడవరం, వై.రామవరం, గంగవరం, మారేడుమిల్లి, ఎటపాక, చింతూరు ప్రాంతాల ప్రజలు మరికొంత తక్కువసమయంలో జిల్లాకేంద్రమైన పాడేరుకు చేరుకునే అవకాశం ఏర్పడనుంది.

## ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగన్మోహన్ రెడ్డీ ముఖ్యమంత్రి కావాలి కార్యక్రమం




పెదబయలు, నవంబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగన్మోహన్ రెడ్డీ ముఖ్యమంత్రి కావాలి అన్ని మండల పార్టీ అధ్యక్షులు వంతాల ఆనందరావు, జెసిస్ కన్వినర్ గంపరాయి అజయ్ కుమార్ అధ్యక్షత నిర్వహించారు. ఇంటింటా వెళ్లి ప్రజలు వద్దకు వెళ్లి ప్రభుత్వం అందించే పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమం జడ్పీటీసీ సభ్యులు కూడా బోంజుబాబు వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ మాజీ ఎంపీపీ సళంగి ఉమామహేశ్వరావు మాజీ వైస్ ఎంపీపీ అప్పారావు ఎంపీటీసీ వంతాల కాసులమ్మ పెదకొడపల్లి ఎంపీటీసీ పాంగి అప్పారావు రుదకోట సర్పంచ్ కాతారి సురేష్ కుమార్ మాజీ జడ్పీటీసీ కొంట్టా సూర్యనారాయణ కొమ్మ పద్మనాభం సచివాలయం కన్వినర్ పాంగి హెసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి ముందుకొచ్చిన హెటిరో...

### ఆసుపత్రిలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు... హెటిరో సంస్థను అభినందించిన ఎంపీ, ఎమ్మెల్యే

నక్కపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిని ప్రజల సౌకర్యార్థం అందరికీ ఉపయోగపడేటట్లు అన్ని విభాగాలను అనుసంధానం చేస్తూ అవసరమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేసిన హెటిరో సంస్థను చైర్మన్ రాజ్యసభ సభ్యులు డా.బండి పార్థసారథి రెడ్డిని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.సత్యవతి, పాయకరావు పేట శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావులు అభినందించారు. గురువారం 50 పడకల ఆసుపత్రి వద్ద చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి సారధ్యంలో హెటిరో సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ఆరో ప్లాంట్ మంచినీటి సౌకర్యాన్ని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డా.బి.సత్యవతి, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావుల చేతుల మీదుగా ప్రారంభించారు. పూజా కార్యక్రమాలు అనంతరం బయో మెడికల్ రూములు వారు ప్రారంభించగా కోట్లాది రూపాయలు విలువైన వైద్య పరికరాలను ఆసుపత్రికి సమకూర్చిన విషయాన్ని ఎంపీ ఎమ్మెల్యేలకు హెటిరో ప్రతినిధులు ప్రభాకర్ సుబ్బారెడ్డి కుల్లయ్య రెడ్డి రాజారెడ్డిలు తెలియజేశారు. నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి విషయంలో వైద్య పరికరాలు అవసరమని జిల్లా కలెక్టర్ రవిపటాన్ శెట్టి తెలియజేయడం. ఈ విషయాన్ని చైర్మన్ డా.బండి పార్థసారథి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం అందుకు ఆయన ముందుకు రావడం జరిగిందని వారు తెలిపారు. ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన వైద్య సెంటర్ల వివరాలను వైస్ చైర్మన్, జిఎంలు ప్రభాకర్, సుబ్బారెడ్డి, కుల్లయ్య రెడ్డి, రాజారెడ్డి లు ఆధ్వర్యంలో అల్ట్రా సౌండ్ స్కానర్, అనేస్తసియా వర్క్ స్టేషన్, బయో మెడికల్ రూమ్, ఆర్.ఓ ప్లాంట్‌లను ఒకటికి ఒకటి వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 80 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఆసుపత్రి అభివృద్ధి చేయడం జరిగిందని ఇదే కాకుండా చైర్మన్ డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి సారాధ్యంలో ఆసుపత్రిని దత్తత తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలు రోగులు సౌకర్యార్థం స్వచ్ఛమైన త్రాగునీరు ఉచితంగా అందించాలని ఉద్దేశంతో హెటేరో సంస్థ ద్వారా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమాలు చూసిన అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి. సత్యవతి, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ ఇంత పెద్ద కార్యక్రమం పేద ప్రజల కోసం చేపట్టడానికి ముందుకు వచ్చిన హెటిరో సంస్థను అభినందించారు. ఈ ప్రాంతంలో సిఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. ఈ సభలో హెచ్‌ఆర్ ఉపాధ్యక్షులు ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ ఈ 50 పడకల ఆసుపత్రికి చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు సుమారు కోటి రూపాయలు ఖర్చు చేయాలనే ఆలోచనతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే ఉమ్మడి విశాఖ జిల్లాలో అనేకమైన సంక్షేమ కార్యక్రమాల కోసం పనిచేయడం జరిగిందని అన్నారు. కంపెనీ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన విద్య వైద్యం త్రాగునీరు రహదారులు నిర్మాణాలతో పాటు అనేక కార్యక్రమాలను చేపడుతూ వస్తున్నామని ఈ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి విషయంలో హెటిరో యాజమాన్యం నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పట్టణం మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగా రాజు, ఎలమంచిలి తాతబాబు, ఉప సర్పంచ్ వీసం రాజు, వైకాపా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి, హెటిరో సిఎస్‌ఆర్‌జిఎం ఎన్.సుధాకర్, సేఫ్టీ జిఎం ఎస్.కుల్లాయి రెడ్డి, ఫైనాన్స్ జిఎం ఎం.సుబ్బా రెడ్డి, హెచ్‌ఆర్‌జిఎం ఎన్.రాజా రెడ్డి, ఎం.ఎన్.వి.ఎస్. రెడ్డి, శ్రీనివాస్ ఆసుపత్రి వైద్యులు సూపరింటెండెంట్ ఈశ్వర్ ప్రసాద్‌తో పాటు పలువురు వైద్యులు, ఆసుపత్రి నిర్వాహకులు ఇమామ్ ఉన్నారు.

## అల్లూరి జిల్లాలో 114 మంది పోలీసులకు బదిలీలు

పాడేరు, నవంబర్16, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న 114 మంది పోలీసులకు కాకినాడ జిల్లాకు బదిలీ చేస్తూ శాఖ ఉన్నతాధికార్లు ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో 14 మంది ఎఎస్‌ఐలు, 55 మంది హెడ్ కానిస్టేబుల్, 45 మంది పోలీస్ కానిస్టేబుల్స్ ఉన్నారు.

## పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కారు ప్రమాదం.. తప్పిన ప్రమాదం

పాడేరు,నవంబర్ 16, ప్రభాతవార్త





పాడేరు నుంచి విజయవాడ వెళుతున్న పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రయాణిస్తున్న కారు ప్రమాదంకు గురయింది. అయితే ఈ ప్రమాదం నుంచి మాజీ ఎమ్మెల్యే సురక్షితంగా బయటపడ్డారు. విజయవాడ వెళుతున్న గిద్ది ఈశ్వరి స్కార్పియో కారును కత్తిపూడి జాతీయ రహదారిపై లారీ ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, గోవింద్ మాస్టారు, గన్ మెన్, డ్రైవర్లకు గాయాలు తగిలాయి. లారీ కారును ఢీకొనడంతో కుడివైపు డ్రైవర్ భాగంలో కారు ధ్వంసం అయింది. దీంతో ప్రమాద స్థలం వద్ద కారును విడిచి పెట్టి వేరే కారులో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కారులో ఉన్నవారంతా విజయవాడ వెళ్లారు. ఈ ప్రమాదంపై కత్తిపుడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టీడీపీ, జనసేన కలయిక చారిత్రాత్మక ఘట్టం : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

### రాష్ట్ర ప్రజల శ్రేయస్సు ముఖ్యం : జనసేన పార్టీ ఇన్ఛార్జ్ సూర్యచంద్ర




నర్సీపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

టీడీపీ, జనసేన కలయిక చారిత్రాత్మక ఘట్టమని మాజీ మంత్రి చింతకాయలు అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం సాయంత్రం అయ్యన్న నివాసంలో వద్ద నర్సీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా టీడీపీ, జనసేన పార్టీల కూటమి ఏర్పడిందన్నారు. తాను ఎప్పటి నుంచే ఈ రెండు పార్టీలు కలిసిపని చేయాలని కోరుకున్నానన్నారు. అధికారం, పదవులు శాశ్వతం కాదని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు ముఖ్యమని ఈ రెండు పార్టీల అధినేతలైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తు న్నామన్నారు. సైకో పాలనకు తరలికొట్టేందుకు టీడీపీ, జనసేన నాయకులు ఉమ్మడిగా పని చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ టీడీపీ, జనసేన కూటమితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. దీనికి తగ్గట్టుగా ఇరుపార్టీల నాయకులు సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధా నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీల కలయికతో వైసిపి పార్టీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, నాలుగు మండలాల టీడీపీ, జనసేన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభ్యర్థులకు నియామక పత్రాలు

యలమంచిలి, నవంబర్ 16, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఎంపికైన అంగన్వాడీ నియామక పత్రాలను ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు గురువారం కార్యాలయంలో అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులతో ఎమ్మెల్యే వివి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోధపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా, సచివాలయాలు కన్వీనర్ కర్రీ శివ, వైఎస్‌ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర కొటారు కొండబాబు, పాల్గొన్నారు.

## జడ్పీ సీఈఓను సత్కరించిన ఎం.కోడూరు సర్పంచ్



మాడుగుల నవంబర్ 16, ప్రభాతవార్త

మాడుగుల మండల అభివృద్ధి అధికారిగా, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఓఎస్డిగా పనిచేస్తూ విశాఖ జిల్లా పరిషత్ సీఈఓగా పదోన్నతపై వెళ్లిన ఎం పోలినాయుడిని మాడుగుల మండలం ఎంకోడూరు గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. గ్రామ అభివృద్ధికి జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగోజి శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ ఎస్.కె భాషా తదితరులు పాల్గొన్నారు.

## బనేడు పాడేరులో స్పందన

పాడేరు,నవంబర్ 16, ప్రభాతవార్త

ఈనెల 17వ తేదీ శుక్రవారం పాడేరులో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించే స్పందనకు జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. స్పందన కార్య క్రమం ఉదయం 10గం.కు ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు.

## గ్రామ సచివాలయ వ్యవస్థతోనే పారదర్శక పాలన

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు, నవంబర్16, ప్రభాతవార్త

గ్రామ సచివాలయ వ్యవస్థతోనే ఆంధ్రప్రదేశ్‌లోని పారదర్శక పాలన సాధ్యమైందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. సుండ్రు పుట్టు గ్రామంలో పాడేరు-3, చింతల వీధిలో గ్రామ సచివాలయాలను వంతాడపల్లిలో ఆర్బీకేను గురు వారం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రూపాయి అవినీతి లేకుండా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత పారదర్శకమైన పాలన అందిస్తున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డిని అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సాయం అందిస్తూ మరోవైపు ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వం తమదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని ఒకే కుటుంబానికి మూడు నుంచి ఐదు లక్షల వరకు ఆర్థిక సాయం అందించింది అన్నారు. ప్రతి ఒక్కరికి మేలు చేసిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు వంతల సీతమ్మ కొట్టగుల్లి ఉషారాణి, మాదేల రమణమ్మ, ఎంపీటీసీలు గిడ్డి విజయకుమారి, చల్లా చిట్టెమ్మ మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, ఎంపీపీ సొన్నం రత్నకుమారి, మార్కెట్ చైర్మన్ కోతంగి సూరిబాబు, ఏఎంసి డైరెక్టర్ గబ్బాడి రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, సర్పంచ్ గొల్లోరి నీలకంఠం, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రులు, ఎంపీటీసీ దూసూరు సన్యాసిరావు, పాస్టర్ బాబురావు, సచివాలయ కన్వీనర్లు వంతల నరేష్ లకే సత్యవతి, నాగేంద్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగేష్, వైఎస్ఆర్సిపి నాయకులు ప్రసాద్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ శాస్త్ర పితామహులకు ఘననివాళి

పాడేరు,నవంబర్16, ప్రభాతవార్త



56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం పాడేరు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ ఉద్యమ నాయకులు అయ్యంకి వెంకట రమణయ్య పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారిని ఎం.సత్యవతి అధ్వర్యంలో జరిగాయి. పాడేరు గ్రంథాలయ శాఖ సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డా.నరసింహులు



పాడేరు, నవంబర్16, ప్రభాతవార్త

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.నరసింహులు పాడేరు మండల పరిధిలో గల లగిశపల్లి గ్రామ సచివాలయంను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డు తనిఖీ చేశారు. సచివాల యానికి సంబంధించిన లగిశపల్లీ, పార్వతీపురం గ్రామానికి పశువులకు సంబంధించిన హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. హెల్త్ కార్డుల ఉపయోగాలు గురించి కూడా వివరించి అవగాహన చేశారు. అలాగే అమృత సంస్థ వారి కొంత ఆర్థిక సాయంతో కోళ్ల షెడ్లు, పశువుల షెడ్లు ఆ గ్రామం వారు కొంతమంది రైతులు నిర్మించుకున్నారు. ఈ షెడ్లను తనిఖీ చేసి ఇలాంటి షెడ్లు ద్వారా చాలా మంచి ఉపయోగ ఉంటుందని రైతులకు జిల్లా అధికార వివరించారు. ఇంకా మిగతా రైతులు కూడా ఈ రైతుని స్ఫూర్తిని తీసుకొని మిగతా రైతులకు కూడా నిర్మించుకోవాలని జిల్లా అధికారి వారు వివరించడం జరిగిందని అలాగే కార్యక్రమానికి డా.రాజీవ్ కిషోర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జరీ, పాలసి శ్రీనుబాబు పశుసంవర్ధక సహాయకుడు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించండి

### గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు ఎస్.ప్రతిభా భారతి

పాడేరు, నవంబర్16,ప్రభాతవార్త



గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు ఎస్.ప్రతిభా భారతి స్పష్టం చేసారు. గిరిజన విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందన్నారు. గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థినులకు పాఠ్యాంశాలలోని ప్రశ్నలు వేసి జవాబులు చెప్పాలని కోరారు. ముందుగా పాఠ్యాంశాలను సాధన చేసి బోధించాలని ఉపాధ్యాయులుకు సూచించారు. ఆంగ్ల బాషపై ఆసక్తి కలిగే విధంగా విద్యార్థులకు బోధించాలని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు.పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు పదికి పది గ్రేడ్ మార్కులు సాధించాలని అన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ను సందర్శించారు. విద్యార్థులతో ప్రాజెక్టులు చేయించాలని సూచించారు. ప్రభుత్వ నిర్దేశించిన మెనూను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై తగిన శ్రద్ధ పెట్టి విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలన్నారు. పది విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక బోధనపై ఆరా తీశారు. ప్రతీ విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగ చేసుకుని బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, సహాయ గిరిజన సంక్షేమాధికారి ఎల్.రజని తదతరులు పాల్గొన్నారు.

## గొప్పవారు కావాలంటే గ్రంథాలను చదవాలి

గాజువాక, నవంబర్ 16, ప్రభాతవార్త



జీవితంలో గొప్పవారు కావాలనుకునే వారందరూ తప్పక పుస్తకాలను చదవాలని సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్య ప్రతినిధి సిస్టర్ జానీస్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ పేదవారికి కూడా పుస్తకాలను గ్రంథాలయాలు అందుబాటులోకి తెస్తున్నాయని అన్నారు. పుస్తకాలను చదవడం ద్వారా ఒత్తిడిని శక్తివంతంగా అధిగమించి, వ్యక్తిత్వాన్ని వికసింప చేసుకోవచ్చుని అన్నారు. కార్యక్రమంలో పుస్తక పఠన ఆవశ్యకతపై, వివిధ రకాల పుస్తకాలపై అధ్యాపకులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, లక్ష్మీదేవి, వై.అనసూయదేవి, సలోమి, ప్రేమలత తదితరులు ప్రసంగించారు. కార్యక్రమానికి గ్రంథాలయాధికారి జి.శిరీష అధ్యక్షత వహించారు. అనంతరం గ్రంథాలయాల ఆవశ్యకతపై వక్తృత్వ పోటీని విద్యార్థినులకు నిర్వహించారు. విజేతలకు వారోత్సవాల ముగింపులో బహుమతులను అందజేస్తారు.

## ఆదర్శ గ్రంథాలయాలను ఏర్పాటు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



గాజువాక, నవంబర్ 16,ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని శాఖా గ్రంథాలయాలను డిజిటలైజ్ చేసి, ఆదర్శ గ్రంథాలయాలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గ్రంథాలయ ప్రతినిధి మహేష్ బాబు అన్నారు. మల్కాపురం ప్రకాష్ నగర్ లోని శాఖా గ్రంథాలయాన్ని గురువారం ఆయన సందర్శించి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధిపైనే సమాజ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని అన్నారు. అత్యున్నత ప్రమాణాలతో గ్రంథాలయాలను తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బ్రిటన్‌తో ఒప్పందం కుదుర్చుకుందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని, పోటీ పరీక్షల్లో నెగ్గి, ఉపాధిని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ ఆర్.సి.హెచ్.వెంకట్రావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమానికి జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి వి.అజయ్ కుమార్ సమన్వయ పరిచారు. ప్రముఖ న్యాయవాది జి.కె.వి. రాజు, ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. పోటీలలో దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ సౌమ్యను సత్కరించిన మెరుగు

నక్కపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త



నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి నూతనంగా ఎంపిక బాధ్యతలు చేపట్టిన నాసా సంస్థ డైరెక్టర్ సోనీ వుడ్ భార్య డాక్టర్ సౌమ్యను గురువారం మండలంలోని పెద్ద తీనార్ల ఎంపిటిసి మెరుగు నాగేశ్వరరావు మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మీ సేవలు ప్రాంతానికి ఎంత అవసరమని ఆకాంక్షించారు.

## సహకార సంఘాల జాతీయ జెండా ఆవిష్కరణ



పెదబయలు, నవంబర్ 16, ప్రభాతవార్త

సహకార సంఘాల జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంపీపీ బోండా వరహాలమ్మ, 70వ అఖిల భారత సహకార సంఘాల వారోత్సవాల సందర్భంగా స్థానిక సహకార కేంద్రంలో గురువారం కార్యదర్శి రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ బోండా వరహాలమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈనెల 14 నుండి 20 వరకు జరిగే సహకార సంఘాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సహకార సంఘం అభివృద్ధి కోసం ఎంపీపీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిఏసిఎస్ చైర్మన్ జి.వెంకయ్య వైస్ఎంపీపీ కె.రాజ బాబు డైరెక్ట్ సుబ్బారావు మాజీ జడ్పీటీసీ కొంటా సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ వి.సన్యాసి వైస్సార్సీపీ మండల కన్వీనర్ కొర్రా కనకరాజు నాయకులు కూడా అనంతరావు ముంచంగిపుట్టు సహకార సంగం చైర్మన్ కూడా మత్స్యలింగం సాకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 60 అడుగుల రోడ్డు వెడల్పుకు సహకరించండి : జీవీఎంసీ సీపీ మహాలక్ష్మి దొర



మాధవధార, నవంబర్ 16, ప్రభాతవార్త

సీఐ ఎస్ఎఫ్ క్వార్టర్స్ నుండి రామన్న కాలనీ వరకు 60అడుగుల రోడ్డు వెడల్పు కోసం ప్లాన్కు అడ్డుగా ఉన్న ఇళ్లను గురువారం మాధవధారలో జీవీఎంసీ సీపీ మహాలక్ష్మి దొర పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో అక్రమంగా ఉన్న వాటిని తొలిగిస్తామన్నారు. ఇంటి యజమానికి తొలిగించిన స్థలంతో పాటు పోగొట్టుకున్న ఇంటికి నష్టపరిహారం ఇస్తామనానారు. రోడ్డు వెడల్పుకు ప్రజలు సహకరించగలరని దొర కోరారు. ఈ కార్యక్రమంలో జోన్-5 ఏసీపీ రామకృష్ణ, టీపీవో విజయకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## వుమెన్ ఎంపవర్‌మెంట్ కార్యక్రమం

మాధవధార, నవంబర్ 16, ప్రభాతవార్త



జీవీఎంసీ 51వ డివిజన్‌లోని అంబేత్కర్ కాలనీలో ఆది ఆంధ్ర సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా భారత్ నిర్వహించిన వుమెన్ ఎంపవర్‌మెంట్ కార్యక్రమంలో టైలరింగ్, ఎంబ్రోయిడరీ, అల్లికలు, చీరలుపై డిజైన్ ప్రింటింగ్, ఇతర పనులు శిక్షణ ఇవ్వనున్నామని సేవా భారత్ సంస్థ ఆర్గనైసింగ్ సెక్రటరీ సుధీర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ పారిశ్రామికవేత్త, సంఘ సేవకులు గొర్లె శ్రీనివాసురావు మాట్లాడుతూ ఇది చాలా మంచి కార్యక్రమం అని ఇలాంటి కార్యక్రమాల వలన మహిళలు ఇంటివద్దనే ఉండి పని చేసుకొని కుటుంబ అభివృద్ధికి ఉపయోగకరంగా వుంటాయని శ్రీనివాస్ చెప్పారు. ఇంతటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారత్ 51వ డివిజన్ ఆర్గనైజర్ రూప, కాలనీ అధ్యక్షులు శంకర్, కార్యదర్శి బుద్ద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో డ్రోన్ ప్రదర్శన

అరకులోయ, నవంబర్ 16, ప్రభాతవార్త



వికసిత భారత సంకల్ప యాత్రలో భాగంగా అరకు మండలంలో రైతులకు డ్రోన్ ద్వారా వివిధ వ్యవసాయ ప్రక్రీయలపై అవగాహన కల్పించారు. ప్రధాని నరేంద్రమోదీ సంకల్పంతో దేశవ్యాప్తంగా ఈ నెల 15 నుంచి వికసిత భారత సంకల్పయాత్ర నిర్వహిస్తున్నా రు. దీనిని బుధవారం రాష్ట్ర గవరన్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ జెండా ఊపీ అరకు నుంచి ప్రారంభించారు. ఇందులో భాగంగా గురువారం అరకులోయలోని చినలబుడు, పాచిపెంట గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం కోండెంపూడి వ్యవసాయ అధికారులు రైతులకు, గ్రామస్తులకు వివిధ వ్యవసాయ ప్రక్రీయలపై అవగాహన కల్పించారు. మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ డిప్యూటి మేనేజర్ టి.కిషోర్‌బాబు నేతృత్వంలో గరుడ ఏరోస్పెస్ సిబ్బంది గ్రామాల్లో డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో రైతులకు డ్రోన్ ద్వారా మందుల పిచకారి, విత్తనాల జల్లడం లాంటి ప్రక్రియలపై అవగాహన కల్పించారు. అరకులోయ వికసిత భారత్ సంకల్ప యాత్ర పర్యవేక్షకులు, ఎంపిడిఓ సిహెచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల విద్యార్థులు వికసిత భారత్ సంకల్ప యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఇందులో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గిరి గ్రామాల్లో విస్తృత ప్రచారం

### వృద్ధులకు పాంగి చిన్నారావు ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ



అరకులోయ, నవంబర్ 16, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని చొంపి పంచాయతీలో గురువారం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం జరిగింది. అలాగే వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ పాంగి చిన్నరావు ఆధ్వర్యంలో చొంపి పంచాయతీ పరిధిలోని పప్పుడువలస, కొత్తవలస, మర్రివలస గ్రామ వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. చలికాలంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారికి రగ్గులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ పాంగి చిన్నరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో గిరిజనులకు పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సమాజంలో ప్రతి కుటుంబం, ప్రతి ఊరు బాగుండాలని కోరుకునే ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని అన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే ప్రతి పేద వాడికి లబ్ధి చేకూర్చుతుందని ఇలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో సేవలందుతున్నాయన్నాయని చెప్పారు. నవరత్నాలు అమలు, మారుమూల గిరిజన గ్రామాలలో సైతం అందుతున్నాయని, పింఛన్ల సొమ్ము పెంపు, జనవరి నుంచి రూ.3 వేల ఇస్తారని తెలిపారు. అంతే కాకుండా వైసిపి హయంలో గిరిజన గ్రామాలు ప్రగతి బాట పడుతున్నట్లు తెలిపారు. ఈ రకంగా సంక్షేమ అభివృద్దే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో మరోసారి సీఎం చేయాలని కోరారు. అరకు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ ఎంపిటిసి సమర్థి భాస్కరరావు, మాజీ సర్పంచ్ గుడివాడ ప్రకాశరావు మాజీ, బుర్జా సుందరరావు, పండొయి అశోక్ కుమార్, గొల్లోరి ప్రసాద్, పొట్టంగి రాంప్రసాద్, కొర్రా సీతారాం, పల్టాసింగి విజయ్ కుమార్, నందెల సుబ్రయ్య, సాకేరి రాజారావు, చిన్నయ్య, అప్పన్న, జగన్నాథం, రమేష్, రాజు, సోములు, వంతల గురునాయుడు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు అరకు స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు

అరకులోయ, నవంబర్ 16, ప్రభాతవార్త




రాజస్థాన్ రాష్ట్రం భరత్‌పూర్‌లో ఈనెల 22వ తేదీ నుండి జరగనున్న 43వ జాతీయ జూనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీల్లో అరకు ఏపీటీడబ్ల్యూఆర్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు పాల్గొంటున్నట్లు స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి తెలిపారు గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో తమ స్పోర్ట్స్ స్కూల్‌కి చెందిన విద్యార్థులు పాల్గొన్న ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ స్కూలు నుండి 10వ తరగతి చదువుతున్న ఆర్ నాగేంద్రబాబు, 9వ తరగతి చదువుతున్న ఎస్.జయప్రసాద్ జాతీయస్థాయి జూనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి, కోచ్ ఎల్ సూరిబాబు, అధ్యాపకులు అభినందించారు.

## వ్యాసరచన పోటీల్లో బంగారు పతకం సాధించిన హేమలత



మాడుగుల, నవంబరు 16, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా సేవ సంస్థల ఆధ్వర్యంలో ఈ ఏడాది సెప్టెంబర్ నాలుగో వారంలో నిర్వహించిన ఆచార్య దేవోభవ రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో మాడుగుల మండలం గాదిరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పాము హేమలత రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం కైవాసం చేసుకుంది. మాడుగుల మండల సత్య సేవ సమితి ఆధ్వర్యంలో మండలం నుంచి మొత్తం 270 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా హేమలత రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలిచి బంగారు పతకం సాధించిందని మాడుగుల సాయి సేవా సమితి ఇన్చార్జి బలరాం గురువారం తెలిపారు. ఈ అమ్మాయికి ఈనెల 21న పుట్టపర్తి బాబా ప్రశాంతి నిలయంలో బహుమతి ప్రధానం చేస్తారన్నారు. సందర్భంగా ఈ అమ్మాయిని మాడుగుల సత్య సేవ సమితి సభ్యులు గాదిరాయి గ్రామస్తులు అభినందించారు.

## గురుకులంలో గ్రంథాలయ వారోత్సవాలు...



నక్కపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నక్కపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గత మూడు రోజులుగా పలు ప్రదర్శనలతోపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ కే.సువర్ణ సారథ్యంలో లైబ్రేరియన్ సూర్యకుమారి ఆధ్వర్యంలో గురువారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.విజయలక్ష్మి ఉన్నారు.

## బూత్ కమిటీలు, ఏజెంట్లు ఎన్నికల నియమావళి పట్ల అవగాహన పెంచుకోవాలి



### వైసిపి నేత మాదిరెడ్డి సత్తిబాబు

వి.ఆర్.పురం, నవంబర్ 16,ప్రభాతవార్త

ఎన్నికల నియమావళి పట్ల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీల సభ్యులు, బూత్ ఏజంట్లు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఆ పార్టీ జె.సి.ఎస్ మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ లు వైసిపి శ్రేణులకు పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని రామవరం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామంలో, రానున్న ఎన్నికలను పురస్కరించుకొని, బూత్ కమిటీల సభ్యులు, బూత్ ఏజెంట్ల సన్నాహక సమావేశం జరిగింది. సత్తిబాబు, సత్యనారాయణలు పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రానున్న ఎన్నికలలో వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చెయ్యటాయనికి పార్టీ శ్రేణులంతా శక్తివాంచ లేకుండా సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలే చూడాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఎస్.సి, ఎస్.టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు, సచివాలయ కన్వీనర్ సోడి రాజబాబు, మాడి ముత్యాలరావు, సోషల్ మీడియా ఇంఛార్జ్ పలివేల పవన్, స్థానిక కార్యకర్తలు సోడి రంగరావు, రామయ్యా, నర్సమ్మ, గోపి, లక్ష్మీ, రాంబాబు, రత్నాకర్, నరసింహారావు, నాగేశ్వరావు,తదితరులు పాల్గొన్నారు.

## 30న సామాజిక సాధికార బస్సుయాత్ర



హుకుంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

సిఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అరుకు నియోజక వర్గంలోని హుకుంపేట మండల కేంద్రం వేదికగా 30న సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహిస్తున్నామని, ఈ బస్సు యాత్రను విజయంతంగా జరిగేల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఆయన బస్సు యాత్ర మరియు బహిరంగ సభ నిర్వహించుటకు ఆయన స్థానిక నాయకులతో కలిసి స్థలపరిశీలిన చేశారు. అనంతరం స్థానిక నాయకులతో మాట్లాడుతు సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహించుటకు ప్రభుత్వం నియోజకవర్గంలో రెండవ విడతగా కేటయించిందని, ఈ బస్సుయాత్రకు సంబందించి నాయకులు, కార్యకర్తలు, కన్వినార్లు, గృహసారధులు బాధ్యతగా పని చేయాలని తెలిపారు. మారుమూల గ్రామల్లో సైతం గిరిజనులు భారీగా తరలి వచ్చి ప్రభుత్వం చేస్తున్న గొప్ప విషయలు తెలుసుకునేలా నాయకులు కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు ఒంటుబు సామ్యేల్, జేసీయస్ మండల ఇంచార్జీ కే.రామకృష్ణా, నాయకులు కే.కోటిబాబు, అనిల్, మురళి, పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మాడుగుల,నవంబర్16, ప్రభాతవార్త



దేవరపల్లి మండలంలో ఆర్యవైశ్య సంఘం వారు గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు ముఖ్యఅతిథి పాల్గొన్నారు. దేవరాపల్లిలో త్వరలో నిర్మాణం కానున్న వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తానని, సుందరమైన ఆలయనిర్మాణం చేసుకోవాలని సభ్యులకు సూచన చేశారు. దైవసంకల్పంతోనే ఏదైనా సాధ్యమవుతుందని, తను కూడ ఈ కుటుంబంలో సభ్యుడేనని అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భాస్కరరావు, కొప్పల వెలమ డైరెక్టర్ డా.వి.సింహాచలం నాయుడు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, లలితా నాయుడు, అప్పలరాజు, గుండు రాంబాబు, ఆర్యవైశ్య సభ్యులు కొల్లూరు పైడిసెట్టి, వెత్సా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 27వ తేదీ నుండి కులగణన : జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



నక్కపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభించే కుల గణనకు సంబంధించి అభిప్రాయాలను తెలుసుకునేందుకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో బీసీ, ఎస్సీ, ఎస్టి సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రారంభోప న్యాసమిస్తూ జిల్లాలోని వివిధ వర్గాలకు చెందిన నాయకులు, ప్రముఖుల నుండి అభిప్రాయాలను తెలుసు కునేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఈనెల 27వ తేదీ నుండి ఇంటి సర్వే నిర్వహిస్తారని చెప్పారు. అంతకు ముందుగా వివిధ కులాలు సామాజిక వర్గాల నాయకులు ప్రముఖుల సలహాలు సూచనలు అభ్యంతరాలను విశాఖపట్నంలో జరిగే రీజనల్ కమిటీ సమావేశానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివిధ కులాలకు సంబంధించి ప్రస్తుత సామాజిక విద్యా ఆర్థిక పురోభివృద్ధి గురించి వాస్తవ పరిస్థితులను తెలియజేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ సంఘాల నాయకుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 17-18 తేదీలలో ఎంపిక చేసిన జిల్లా, డివిజనల్ అధికారులకు శిక్షణ తరగతులు జరుగుతాయని, 20-22 తేదీలలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి మాట్లాడుతూ కుల గణనలో ఎదురయ్యే సమస్యలు, వాటిని ఏ విధంగా నమోదు చేయాలనే విషయం తెలియజేశారు. చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ వెనుకబడిన వర్గాలలో ఉన్న నిరుపేదలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందెందుకు వీలుగా కొత్తగా కుల గణనను చేయాలని సంకల్పించారని తెలిపారు. దీనిపై రాష్ట్ర అసెంబ్లీలో నాలుగు గంటలు చర్చ జరిగిందని చెప్పారు. వెనుకబడిన వర్గాల్లోనే కొంతమంది సామాజి కంగా ఆర్థికంగా చిన్న చూపు చూడబడుతున్నారని చెప్పారు. ఆచారాలు సాంప్రదాయాలపై చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, బీసీ సంక్షేమ అధికారి కే.రాజేశ్వరి సిపిఓ జి.రామారావు జిల్లా పంచాయితీ అధికారి ఆర్.శిరీషరాణి డ్వామా పిడి ఈ.సందీప్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఏటిడబ్ల్యుఓ నాగ శిరీష, జడ్పీ వైస్ చైర్ పర్సన్ బి వరాహ సత్యవతి, గవర యాత నగర నాగవంశం కార్పొరేషన్ల చైర్మన్లు బొడ్డేడ ప్రసాదు వి.అప్పలకొండమ్మ పిల్లి సుజాత బొడ్డు అప్పలకొండమ్మ, కొప్పుల వెలమ పెరికల జంగం కార్పొరేషన్ డైరెక్టర్లు గొర్లె అప్పలనాయుడు జగదీష్ ఏ.సోమేశ్వరరావు డీవీఎంసీ నెంబర్లు ఎం.అప్పలరాజు మధు అప్పారావు వివిధ కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## విద్యార్థినులకు చట్టాల పట్ల అవగాహన..

నక్కపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త



బాల్యవివాహాలను ఎవరు ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పని అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం విద్యార్థినులుగా మీకు ఉందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ కే.లలిత సూచించారు గురువారం కెజిబివి పాఠశాలలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా మిమ్మల్ని ప్రార్థిస్తే తక్షణమే పోలీసులకు గాని సంబంధిత ఐసిడిఎస్ కేంద్రానికి గాని సమాచారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ నుంచి లోవరాజు, అంగన్వాడీ కార్యకర్తలు దుర్గ, జయలక్ష్మి, లక్ష్మి కెజిబివి టీచర్లు పాల్గొన్నారు.

## బొల్లం బాబ్జికి శుభాకాంక్షలు తెలిపిన వైకాపా శ్రేణులు...




నక్కపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

మాజీ ఎంపీపీ విశాఖ డైరీ ప్రతినిధి వైకాపా నాయకులు బొల్లం బాబ్జి జన్మదినోత్సవ సందర్భంగా వైకాపా పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, ఎలమంచిలి తాతబాబు, గొర్ల బాబురావు, సింహాచల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పార్టీ నాయకులు సురకాసుల గోవిందు, కరణం ఈశ్వరరావు, రెడ్డి వరహాలు, కురం దాసు నానాజీ, కర్రీ శ్రీను, ఎంపీటీసీ బచ్చల రాజు, అల్లాడ రమణబాబు, సిద్ధ బత్తుల నూకదాత, నల్లల రామకృష్ణ ఉన్నారు.

## చోడవరంలో తెలుగుదేశం జనసేన ఆత్మీయ సమావేశం

చోడవరం, నవంబర్ 16, ప్రభాతవార్త



చోడవరం లక్ష్మమ్మ గుడి ప్రాంగణంలో గల కళ్యాణ మండపంలో తెలుగుదేశం జనసేన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పి వీఎస్ ఎన్ రాజు, ఆ పార్టీ పరిశీలకుడు మూర్తి యాదవ్, తెలుగుదేశం పార్టీ చోడవరం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, జనసేన నాయకుడు జెర్రిపోతుల నానాజీ, ఇరు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రెండు పార్టీలకు చెందిన అధిష్టానం ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడించి తెలుగుదేశం జనసేన పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా సమన్వయంతో ఉమ్మడి పోరాటం చేయాలని నిర్ణయించారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రణాళికల రూపొందించి సమస్యలపై స్పందించి ప్రజల తరఫున పోరాడాలని నిర్ణయించారు. అలాగే తెలుగుదేశం జనసేన అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని ప్రతి ఇంటికి కరపత్రాలు అందజేయాలని నిర్ణయించారు. నాయకులు వారి వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేస్తే వైసీపీని ఓడించవచ్చని అభిప్రాయపడ్డారు. మొత్తం మీద వచ్చే ఎన్నికల్లో వైసిపిని మట్టి కల్పించేందుకు ఉమ్మడి పోరాటమే శరణ్యమని అభిప్రాయపడ్డారు.

## సమన్వయంతోనే సాధించనిది లేదు : లోకం మాధవి



బొబ్బిలి, నవంబర్ 16, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జన సేన పార్టీ సమన్వయంతో సాధించనిదిలేదని జనసేన పార్టీ రెండు జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ లోకం మాధవి అన్నారు. గురువారం స్థానిక గెస్ట్‌హౌస్‌లో తెలుగు దేశం జనసేన పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంస్థానిక తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన)అధ్యక్షతన, జనసేన తరువు నియోజకవర్గ ఇన్‌చార్జిగిరడ అప్పలస్వామి, రాష్ట్రకార్యక్రమాల కార్యదర్శి పాలూరు బాబురావు అధ్యక్షతవహించారు. ఈసందర్భంగా లోకం మాదవి మాట్లాడుతూ వైఎస్‌ఆర్ పార్టీతో ప్రజలు విసిగి పోయారని, విద్యా, ఉద్యోగ, కార్మిక కర్షకులు వ్యవస్థలను పూర్తిగా భ్రష్టుపటించారని అన్నారు. రెండు జిల్లాలలో ఎక్కడ సాగునీటి కోసం ఏ ప్రోజెక్టుపనులు పూర్తి చేయలేదని తాగునీటి వనరులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రైతు భరోసా కేంద్రాలలో లక్షల రూపాయిలు వెచ్చించిన రైతులుకు వరిగేదిలేదని అన్నారు. సంక్షేమంలేని పాలనతో ఎదురుతిరిగేవాడికి కళ్ళెంవేస్తు భయ భ్రాంతులకు గురు చేస్తేన్న సైకోపాలకు ముగింపు పలకుదామని అన్నారు. జనసేన తెలుగుదేశంపార్టీలు ఒక్కటై మన రాష్ట్రనాయకత్వం చెప్పేవిధంగా గ్రామ స్థాయి నుంచి పార్టీలను బలపరిచి జగన్‌మోహనరెడ్డిని గద్దెదింపేయడమే మన ఉమ్మడి యజంధాఅని అన్నారు. బేబినాయన మాట్లాడుతూ రాష్ట్రనాయకత్వం చెప్పిన విధంగా మనం సంయుక్తంగా పనిచేసి వైఎస్‌ఆర్ పార్టీని కూకటవేళ్ళుతో పెగలిద్దామం కలిసిరండి చేయాచేయా కలపండి అని స్వాగతించారు. జనసేన పార్టీ రాష్ట్రపార్టీ కార్యదర్శి పాలూరు బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాన్ తెలుగుదేశం పార్టీతో కలసి పనిచేద్దామని చెప్పడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. బేబినాయనుతో కలసి పనిచేయడం గ్రామస్థాయి నుంచే పార్టీలను బలపరిచి వైఎస్‌ఆర్‌సిపి వైఫల్యాలపై ఎప్పటికప్పుడు ప్రజలలో తీసుకువెళ్ళి ఎండకట్టం మాముందున్న కర్తవ్యమని అన్నారు. మాయువ జనసేనకులుకు రాజకీయంకంటే ప్రజలకు జరుగుతున్న అన్యాయంను పారదోలడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. మీరు మేము చేయిచేయి కలపితే రాష్ట్ర చరిత్రనే మార్చగలమని మాకు ప్రగాడ విశ్వాసమని అన్నారు. ఇరుపార్టీలు ఒక్కటై మన అబ్యర్థి బేబినాయనను గెలిపించే యందుకు భూత్‌ల వారిగా ఓటర్లు జాబితాను వెరిఫికేషన్,తదితర అంశాలపై కార్యచరణ చేయడం మన ముందున్న కర్తవ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు, రాష్ట్రపార్టీనాయకులు అల్లాడ బాస్కరరావు, పువ్వల శ్రీనివాసరావు, నియోజవర్గ స్థాయి నాయకులు, జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు యంత్రాలకు జిపిఎస్‌లు అమరిక

బొబ్బిలి, నవంబర్ 16, ప్రభాతవార్త

ఈఏడాది ధాన్యం కొనుగోలు వాహానాకులు కచ్చితంగా జిపిఎస్ యంత్రాలు అమర్చాలని ఎడి మజ్జిశ్యామ్‌సుందర్ అన్నారు. ఈ ఏడాది దాన్యం కొనుగోలు కేంద్రం నుండి సంబందిత మిల్లులకు చేరవేసే ప్రతీ వాహానంకు జిపిఎస్ పరికరం ఉండాలన్న ప్రభ్యు నిభందనలను పాటించాలని అన్నారు. నేడు అజంగి, కారాడ గ్రామాల దాన్యం రవాణా చేసే వాహానలకు జిపిఎస్ పరికారాలను అమర్చిమని అన్నారు. ఈపరికరం రైతు సొంతఖర్చులతో పెట్టుకొన్న యడల ఒక పరికరం ఖరీదు2470 రూపాయిలు వస్తుందని అన్నారు. అదే సివిల్ సప్లైవారు అమర్చితే 2920 రూపాయిలు ఖరుదు అవుతుందని అన్నారు. విధిగా ధాన్యం తరలించే వాహానాలు తప్పకుండా జిపిఎస్ పరికరాలు అమర్చాలని అన్నారు. బొబ్బిలి మండలంలో 72వాహానాకులు జిపి ఎస్‌లు అమర్చాలని అన్నారు.

## ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన మాస్టార్ : ఎంఈఓ



సాలూరు, నవంబర్ 16, ప్రభాతవార్త

గిరిజన గ్రామాలలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు కొందరు సరైన సమయానికి వెళ్లకుండా ఉండటం చూశాం. కొందరు పాఠశాలలకు వెళ్ళిన తూతూ మంత్రంగా పాఠాలు చెప్పి ఎంత వేగంగా ఇంటికి వచ్చేద్దామని చూస్తారు. కానీ నెలిపత్తి పంచాయతీ పుల్లేరు గుడ్డువలస పాఠశాల ఉపాధ్యాయుడు మాత్రం పాఠశాల పని వేళలు పూర్తయిన అనంతరం అదనంగా తరగతి చెప్పేందుకు ఏంఈఓ దగ్గర అనుమతి పొంది ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారు. ఓ మాస్టారు ఆ వివరాల్లోకి వెళితే పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల పురోగతి కోసం ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు సాలూరు మండలంలోని పుల్లేరుగుడ్డివలస ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు (98 ఎంటిఎస్) కొల్లి రామకృష్ణ మండల విద్యాశాఖాధికారి రాజకుమార్ నుంచి అనుమతి పొందారు. పాఠశాలలో విద్యార్థులు అందరూ గిరిజన విద్యార్థులు కావడంతో అత్యధికమంది చదువులో వెనుకబడి ఉన్నారని, అందువల్ల వారికోసం పాఠశాల పని దినాలలో పాఠశాల పనివేళ పూర్తయిన అనంతరం ప్రతిరోజు అదనంగా ఒక గంట తరగుతులు నిర్వహించేందుకు మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేసి అనుమతి పొందారు. ఈ సందర్భంగా ఏంఈఓ రాజకుమార్ ఉపాధ్యాయుడు రామకృష్ణను అభినందించారు.

## గౌరమ్మ ఉత్సవాలకు విసినిగిరి పదివేలు విరాళం



గరివిడి, నవంబర్ 16, ప్రభాతవార్త

చీపురుపల్లిలో శుక్రవారం సాయంత్రం జరిగే నందమ్మ, గౌరమ్మ ఉత్సవాలకు చీపురుపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త విసినిగిరి శ్రీనివాసరావు పది వేలు రూపాయల విరాళాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గురువారం తనను కలిసిన ఉత్సవ కమిటీ సభ్యుడు బత్తుల సత్యంనాయుడు, మహంతి ఉమామహేశ్వరరావు, గంట్యాడ బుజ్జి లస్కు పైకాన్ని అందించారు. కాగా శ్రీనివాసరావుకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## శతాభి తంగలాంలో పంటలు పరిశీలన



పాచిపెంట, నవంబర్ 16, ప్రభాతవార్త

ఏజెన్సీ గిరిజన గ్రామాలైన సతాభి తంగలం గిరిజన గ్రామాల్లో గల రైతులు పండిస్తున్న పంటలను మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు పరిశీలించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023ని పురస్కరించుకుని చిరుధాన్యాలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేపడుతుందని రైతులు దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పంపిస్తే మంచి మద్దతు ధర వస్తుందని అన్ని రకాల చిరుధాన్యాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వ్యవసాయ అధికారి రైతులకు తెలిపారు. శతాభి తంగలం, మూటకూడు గ్రామాలలో పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ రాగులకు క్వింటాకు 3846 రూపాయలు, తెల్లజొన్న క్వింటాకు 3225 రూపాయలు మద్దతు ధర ఉందని రతులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్ముకాలు జరిగేటట్లు చూసుకోవాలని గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ ఈ విషయాలను రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శతాభి గ్రామ సర్పంచ్ శిలప జన్ని రామయ్య మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల ఎకరానికి నాలుగు క్వింటాళ్లు రావాల్సిన చోడి దిగుబడి 1.5 క్వింటాళ్ళ మాత్రమే వస్తుందని రాబోయే ఖరీఫ్ సీజన్‌లో చిరుధాన్యాల అధిక సాగు, ఉత్పత్తికి ప్రోత్సహించాలని ప్రకృతి సేద్య సిబ్బంది ద్వారా మరింత ఎక్కువగా ప్రోత్సహాన్ని ఇచ్చేటట్లు చూడాలని ధర కూడా ఎక్కువగా ఉండేటట్లు చూడాలని కోరారు. అలాగే కాపీ పంటల సాగు లాభదాయకంగా ఉందని దీనిని కూడా ప్రోత్సహించే చర్యలు ఇక్కడ అవసరమని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్‌కుమార్ ప్రకృతి సేద్య ఎల్‌టుసి ఆర్‌పి సురేష్‌కుమార్ రైతులు పాల్గొన్నారు.


## గోపాలమిత్రల సమస్యలపై 23 తుది విచారణ



వేపాడ, నవంబర్ 16, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా గోపాలమిత్రుల సమస్యలపై ఈ నెల 23వ తేదీన హైకోర్టులో తుది విచారణ జరుగుతుం దని అతి త్వరలో గోపాలమిత్రుల భద్రతపై తుది తీర్పు వస్తుందని ఎవరూ నిరాశ చెందవద్దని గోపాలమిత్ర యూనియన్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు జి.రాంబాబు విలేకర్లకు తెలిపారు. రెండు దశాబ్దాలకు పైగా నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన పశువైద్య సేవలు అందిస్తున్న గోపాలమిత్రులకు ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పించకపోవడంతో వేరే గత్యంతరం లేక హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. ఈ మేరకు హైకోర్టులో బుధవారం జరిగిన విచారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధికారులు హాజరై వారి వివరణ ఇచ్చారని తెలిపారు. గోపాలమిత్రులకు అపాయింట్‌మెంటు ఆర్డర్ లేకుండా రైతుభరోసా కేంద్రాల్లో ఎలా నియమించారని న్యాయమూర్తి ప్రశ్నించడంతో అధికారులు ఖంగుతిన్నారని వివరించారు. దీనిపై కౌంటర్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని ఇది శుభపరిణామని ఆయన పేర్కొన్నారు. గౌరవ వేతనంతో పని చేస్తున్న గోపాలమిత్రులను అర్బికెల్లో నియమించి, 30 వేల రూపాయలు జీతం తీసుకుంటున్న ఏ హెచ్ ఎలతో పాటుగా విధులను నిర్వహించమనడం ఎంతవరకు సముచితమో అధికారులే పున: సమీక్షించుకోవాలని, సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించినట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా గోపాల మిత్రులు ఆర్‌బికెల్లో పని చేయడానికి సిద్దంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.

## తల్లిదండ్రులు వద్దకు చేరిన బాలుడు : ఎస్‌ఐ సురేంద్రనాయుడు



రామభద్రపురం, నవంబర్ 16, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల గొర్లె వీధికి చెందిన గొర్లె లక్ష్మణరావు కుమారుడు గౌతం సిద్దార్థను తల్లిదండ్రులు స్కూల్‌కు వెళ్లనున్నందుకు ఇంటిలో నుంచి పారిపోయాడు. ఆ బాలుడు స్థానిక స్కూల్‌లో ఆరోతరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు బందువులు చుట్టూ పక్కల వెతకగా ఆచూకీ తెలియలేదు. ఆ బాలుడు తల్లిదండ్రులు వైపిపి నాయకులు డబ్లువిఎల్ఎన్ రాయలు సహాయంతో ఎస్.ఐ బి.సురేంద్ర నాయుడుకి ఫిర్యాదు చేశారు. ఎస్.ఐ బొబ్బిలి విధుల్లో ఉండగా బాలుడి ఆచూకీ తెలుసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. ఆ బాలుడు తల్లిదండ్రులు ఎస్.ఐకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్యాస్ సిలండర్ పేలి అగ్నిప్రమాదం



శృంగవరపుకోట, నవంబర్ 16, ప్రభాతవార్త

గ్యాస్ సిలిండర్ పేల భారీ అగ్నిప్రమాదం సంభవించడంతో నాలుగు పురిపాకలు దగ్ధమైన సంఘటన గురువారం మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ మరుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సోకుల కొండమ్మ, దూరి ఎండమనాయుడు, చింతల మల్లేసు, పునకాల దుర్గారావుల పురిపాలకలో మంటలు చెలరేగాయి. ఆ తరువాత పురిపాకలో ఉన్న గ్యాస్ సిలిండర్ పెద్ద శబ్దంతో ఒక్కసారిగా పేలి ఆ సిలిండర్ ఎదురుగా ఉన్న చింతల మల్లేషు పురిపాకపై పండింది. దీంతో ఆ పక్కనే ఆనుకుని ఉన్న దూరి ఎండమ్మ, పూనకాల దుర్గారావుల పురిపాకలకు వరుసగా మంటలు వ్యాపించడంతో పెద్దఎత్తున అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ మేరకు స్థానికులు వెంటనే ఎస్.కోట ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది వాహానంతో హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే ఫైర్ సిబ్బంది వచ్చేసరికి 90 శాతం పైగా పూర్తిగా పురిపాకలు మంటల్లో దగ్ధమయ్యాయి. ఇక కొంత వరకు ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదంలో సోకుల కొండమ్మ పూరిపాకలో విద్యుత్ మీటరు, బీరువా ఇతర సామాగ్రి కలిపి మొత్తం పది లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తుంది. అలాగే మిగిలిన ముగ్గురు ఎండమనాయుడు, మల్లేషు, దుర్గారావుల పురిపాకలలో కూడా 80 వేల రూపాయల నగదు, గ్యాస్‌సౌటవ్, బట్టలు, కరెంటు మీటర్లు, సర్టిఫికేట్లు ఇతర సామాగ్రి కలిపి మొత్తం 20 లక్షలకు పైగా ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం. మొత్తం మీద నలుగురుకు సంభవించిన 30 లక్షల రూపాయల వరకు ఆస్తినష్టం జరిగినట్లు అంచనా. జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు బాధితుల కుటుంబాలు సర్వం కోల్పోయి నడిరోడ్డుపై పడి బోరు విలపించారు. అయితే ఇంతకీ అగ్నిప్రమాదం ఎలా సంభవించిందో వివరాలు తెలియాల్సి ఉంది. దీనిపై ఫైర్ స్టేషన్ అధికారులు దర్యాప్త చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి సమాచారం అందడంతో గ్రామ సర్పంచ్ దేవాపురపు మీనా, వైసిపి నాయకులు బుద్దరాజు మురళీరాజు, దేవాపురపు దేముడు తదితరులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను ఓదార్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని సర్పంచ్ మీనా తెలిపారు. బాదిత కుటుంబాలకు మద్యాహ్నం, రాత్రి భోజనాలను సర్పంచ్ మీనా ఏర్పాటు చేశారు. ఎస్.కోట అగ్నిమాపక ఎస్.ఐ షేక్ మదీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## నగర అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలి : మేయర్



విజయనగరం అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త

నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మేయర్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం ఆమె అధ్యక్షతన జరిగిన నగర పాలక సంస్థ సాధరణ, అత్యవసర సమావేశాలు జరిగాయి. పలు అంశాలపై సభ్యులు చర్చించారు. సాధారణ సమావేశంలో పొందుపరిచిన 17 అంశాలకు, అత్యవసర సమావేశంలో పొందుపరిచిన ఐదు అంశాలను ఆమోదం తెలిపారు. అలాగే సభ్యులు తీర్మానించిన మూడు అంశాలకు ఆమోదం లభించింది. సమావేశం అనంతరం మేయర్ విజయలక్ష్మి విలేకర్లతో మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికే కొన్ని సుందరీకరణ పనులు పూర్తయ్యాయని, దీంతో నగరం ఆకర్షణీయంగా కనిపిస్తోందన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి నగరంలో జరగనున్న కులగణ నకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన ప్రపంచ క్రికెట్ కప్ మ్యాచ్‌ను మహిళా పార్కుల్లో వద్ద తెరపై మహిళలు తిలకించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు. ఫ్లోర్‌లీడర్ ఎస్.వి.వి రాజేష్ మాట్లాడుతూ నగరాన్ని అభివృద్ధి దిశగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తీర్చిదిద్దుతున్నారన్నారు. రహదారులు విస్తరించడంతో పాటు ప్రధాన జంక్షన్‌లను అభివృద్ధి చేశారన్నారు. అయితే రహదారుల విచ్చలవిడి అక్రమణలు లేకుండా నిరంతరం పర్యవేక్షించే విధంగా అధికారులు శ్రద్ధ చూపాలన్నారు. నిర్దేశిత ప్రధాన మార్గాలలో తోపుడుబల్లుగాని ఇతర అక్రమణలు గాని బస్సులు నిలుపుదల గాని లేకుండా పోలీసులు సహకారంతో నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. కమీషనర్ ఆర్.శ్రీరాములునాయుడు, సహాయ కమీషనర్ ప్రసాదరావు, వైసిపి నగర అధ్యక్షుడు, కోఆప్షన్ సభ్యుడు నాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వైసిపి నగర అధ్యక్షుడు, కోఆప్షన్ సభ్యుడు అశపు వేణు, వివిధ విభాగాల అధికారులు, కార్పొరేటరుల, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, అశోక్ గజపతి ఏం ఉద్ధరించారు?

### విజయనగరం జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, నవంబర్ 16, ప్రభాతవార్త

ఓట్లు దండుకోవడం తప్ప చంద్రబాబు నాయుడు, అశోక్ గజపతి రాజు ఉత్తరాంధ్రా ప్రాంతానికి చేసిందేమీ లేదని, పాలకులుగా వాళ్ళు ఉద్ధరించింది ఏమీ లేదని విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం రాజాం నియోజకవర్గ పరిధిలో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. అంతకు మునుపు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రాలో వెనుకబడిన వర్గాలను చంద్రబాబు నాయుడు చిన్నచూపు చూశారని విమర్శించారు. క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన అశోక్ గజపతి రాజును కేంద్ర మంత్రిగా చేశారని, బీసీ సామాజిక వర్గానికి చెందిన కిమిడి మృణాళినిని మంత్రి పదవి నుంచి తొలగించి అగ్ర కులానికి చెందిన బొబ్బిలి రాజుకి కట్టబెట్టారని దుయ్యబట్టారు. కానీ జగన్ సీఎం అయ్యాక సామాజిక న్యాయాన్ని అనుసరించి ఉత్తరాంధ్రాకు చెందిన పాముల పుష్పశ్రీ వాణి, పీడిక రాజన్నదొర, ధర్మాన కృష్ణదాస్, బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు లాంటి వారిని మంత్రులుగా చేశారని మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గత పాలకులు, వారికి వత్తాసు పలికిన నాయకులు ఉత్తరాంధ్రాకు వచ్చి కబుర్లతో కాలక్షేపం చేసి పేపరు ప్రకటనలకే పరిమితమయ్యారని ఆక్షేపించారు. కానీ జగన్ సీఎం అయిన తర్వాత ఉత్తరాంధ్రా అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. విశాఖను పరిపాలనా రాజధాని చెయ్యడం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని, తద్వారా ఉపాధి అవకాశాలు పెరగాలని జగన్ సంకల్పించారన్నారు. అలాగే భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేసిన, చేస్తున్న ఘనత కూడా జగన్‌కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా ఉద్దానంలోని కిడ్నీ బాధితులను ఆదుకోవడంలోను, ఉత్తరాంధ్రాలో మూలపేట పోర్టు, గిరిజన విశ్వ విద్యాలయం, వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్న ఘనత కూడా జగన్‌కే దకు ్కతుందన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారుడి ఇంటి ముంగిటకే వైసీపీ ప్రభుత్వం అందచేస్తోందన్నారు. వైసీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఇదే తరహాలో 2024లో జరగబోయే ఎన్నికల్లో కూడా ఆశీర్వదించి వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని, జగన్‌ని మరోసారి సీఎం చెయ్యాలని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.


## భవిష్యత్‌ను తీర్చిదిద్దేది చదువు ఒక్కటే



శృంగవరపుకోట, నవంబర్ 16, ప్రభాతవార్త

భవిష్యత్‌ను తీర్చిదిద్దేది చదువు ఒక్కటేనని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ తెలిపారు. గురువారం ఎస్.కోటలో పట్టణానికి చెందిన ఆర్కే ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గొంపకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతో పాటు క్రీడలు ఇలా అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. అలాగే భవిష్యత్‌ను రూపుదిద్దేది చదువు ఒక్కటేనన్నారు. ఈ సందర్భంగా ఆర్కే ఎడ్యుకేషన్ సర్వీసెస్ గుర్తించిన 54 మంది నిరుపేద విద్యార్థులకు గొంప తన సొంత నిధులతో ఒక్కొక్కరికి రెండు జతలు చొప్పున 108 యూనిఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్కే ఎడ్యుకేషన్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు ముక్కా రామకృష్ణను గొంప అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ మహిళా అధ్యక్షుడు గుమ్మడి భారతి, విశాఖ పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్, నియోజకవర్గ టీడీపీ నాయకులు లగుడు రవికుమార్, గొరపల్లి రాము, గొంప వెంకటరావు, గొంప తులిసి, జె.ఈశ్వరరావు, ఎం.మంగరాజు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన బిడ్డ కోసం జాగ్రత్తలు తప్పనిసరి



విజయనగరం అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త

పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీగా ఉండే తల్లి తొమ్మిది నెలలు మంచి ఆహారం తీసుకుని, మానసికంగా సంతోషంగా ఉండాలని ప్రముఖ చిన్న పిల్లలు వైద్యుడు ఎం.వెంకటేశ్వరావు అన్నారు. వెంకటపద్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టబోయే పిల్లలు వారోత్స వాలు కార్యక్రమం స్థానిక వెంకటపద్మ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ అని తెలిసిన దగ్గర నుంచి తల్లి చాలా రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీకి మంచి ఆహారం అందించడం, ఒత్తిడి లేకుండా చూడటం, తగిన విశ్రాంతి ఇవ్వడం ముఖ్యమైనవని ఆయన అన్నారు. పుట్టబోయే బిడ్డ ఎంత ఆరోగ్యంగా పుడితే బిడ్డ ఎదుగుదల అంత ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుప త్రి వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం : గొంపకృష్ణ



శృంగవరపుకోట, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ మరుపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకున్న బారీ అగ్ని ప్రమాదంలో నాలుగు పురిపాకలు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ పరామర్శించారు. ఈ మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన కోరారు. అనంతరం గొంపకృష్ణ అగ్ని ప్రమాద బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి నాలుగు వేల రూపాయలు నగదు, రైస్ ప్యాకెట్, రెండు బెడ్‌షీట్లను ఆర్థిక సహాయం కింద అందజేశారు. విశాఖ పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామ సత్యం, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## పట్టు పట్టి వైసీపీని ఇంటికి సాగనంపాలి : టీడీపీ అగ్రనేత అశోక్ గజపతిరాజు



విజయనగరం, నవంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

ఓ పట్టు పట్టి వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు పిలుపునిచ్చారు. రాజకీయాలు గమ్మత్తుగా ఉన్నాయని, రాజకీయ నాయకులు అంత కంటే గమ్మత్తుగా తయారయ్యారని ఆక్షేపించారు. గురువారం జిల్లా కేంద్రంలో తెలుగుదేశం-జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ ఎన్ఎస్‌జీ తీసేస్తే చంద్రబాబుని ఫినిష్ చేసేస్తామని సాక్షాత్తూ ఒక స్పీకర్ అన్నారంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎలా పరిఢవిల్లుతోందో, ఆ స్పీకర్‌తో పాటు అలాంటి నాయకుల ఆలోచనా ధోరణి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. ఒక దొంగగా పట్టుబడడమే కాకుండా పదహారు నెలలు జైల్లో గడిపి బెయిల్ మీద వచ్చిన వాడిని అందలం ఎక్కించడం దౌర్భాగ్యమని వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వాన్ని సర్కస్ కంపెనీగా అశోక్ గజపతి ఈ సందర్భంగా అభివర్ణించారు. న్యాయస్థానాల్లో వైసీపీ ప్రభుత్వం తిన్నన్ని మొట్టికాయలు దేశంలోని ఇంకే రాష్ట్ర ప్రభుత్వం తినలేదని ఎద్దేవా చేశారు. అధికారులు ఉన్నది చట్టాన్ని అమలు చేయడానికే గానీ రాజకీయ నాయకులకు ఊడిగం చేయడానికి కాదని ఆయనన్నారు, అసలు ఈ రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు ఉన్నారా లేరా అనే సందేహం కలుగుతోందన్నారు. చాలా మంది ప్రజా ప్రతినిధులు వెన్నెముక లేనట్టుగా వ్యవహరిస్తున్నారని అశోక్ గజపతి ఆక్షేపించారు. మెడలు వంచి విభజన హామీలు అమలు చేయిస్తామని బీరాలు పలికారని గుర్తు చేస్తూ ఇప్పుడు ఎవరి మెడలు ఎవరు వంచారో అందరూ చూస్తూనే ఉనా ్నరని అపహాస్యం చేశారు. కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా చంద్రబాబుని జైల్లో ఎన్ని ఇబ్బందులు పెట్టాలో అన్నీ పెట్టారని, హైకోర్టు చివాట్లు పెట్టిన తర్వాత సదుపాయాలు కల్పించారని విమర్శించారు. అయినా, చంద్రబాబుని ఇంకా జైల్లో పెట్టి హింసించాలని చూస్తున్నారని ఆరోపించారు. వాటర్ ఫౌంటెన్లు పెట్టినంత మాత్రాన విజయనగరం అభివృద్ధి చెందిపోదని, సమస్యలు పరిష్కరిస్తేనే అభివృద్ధి జరిగినట్లని అశోక్ గజపతి రాజు ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. టీడీపీ-జనసేన కలిసి పనిచెయ్యాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి మాట్లాడుతూ విజయనగరం నుంచి కోట నుంచి అశోక్ గజపతి రాజు సమక్షంలో వైసీపీపై జనసేన యుద్ధ భేరి మోగిస్తోందన్నారు. టీడీపీ-జనసేన ఉమ్మడి కార్యాచరణను జన సైనికులు, వీర మహిళలు బలంగా ప్రజల్లోకి తీసుకెళుతుందన్నారు. టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### అయ్యలుకి అందని ఆహ్వానం



కాగా, జిల్లా కేంద్రంలో నిర్వహించిన టీడీపీ-జనసేన ఆత్మీయ సమావేశానికి జనసేనలో క్రియాశీలకంగా వ వ్యవహరిస్తున్న గురాన అయ్యలుకి ఆహ్వానం అందలేదు. ఇది తెలుగుదేశం, జనసేన పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ ఆత్మీయ సమావేశానికి టీడీపీ నుంచి కొంతమంది, జనసేన నుంచి మరి కొంతమంది హాజరయ్యారు. జనసేన నుంచి ఎవరెవరు ఈ సమావేశానికి హాజరు కావాలనేది ఆ పార్టీ నాయకులు ముందుగానే జాబితా సిద్ధం చేశారు. ఆ జాబితాలో అయ్యలు పేరు లేదు. దీంతో ఆయన ఈ సమావేశం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. కానీ జనసైనికుల్లో మాత్రం ఇది హాట్ టాపిక్ అయింది. ఎందుకంటే, ఇంతకు మునుపు పార్టీపరంగా నిర్వహించిన కార్యక్రమాలకు కలిసి రావాలని పిలిచిన వాళ్ళు ఇప్పుడెందుకు ఆయన్ని ఈ సమావేశానికి ఎందుకు దూరంగా ఉంచారని, ఉంచాలనే అభిప్రాయం ఆ పార్టీలోనే వ్యక్తమవుతోంది. అంతేకాకుండా, గురాన అయ్యలు వర్గం కూడా ఈ పరిణామంపై గుర్రుగా ఉంది. ఇకపై తాము కూడా ఇలా చూస్తూ ఊరుకునేది లేదని కరాఖండీగా చెబుతోంది. పవన్ కళ్యాణ ్ కోసం, జనసేన పార్టీ కోసం ఏం చెయ్యడానికైనా తాము సిద్ధంగా ఉంటామని స్పష్టం చేస్తూ "సొమ్మొకడిది-సోకొకడిది అనే చందంగా వ్యవహరిస్తూ పెత్తనం చెలాయించాలనుకునే వారి కోసం చేతి చమురు వదిలించుకోబోమని అంతకంటే విస్పష్టంగా అయ్యలు వర్గం చెబుతోంది. ఏది ఏమైనా విజయనగరం జనసేన పార్టీలో గ్రూపు రాజకీయాలు మరోసారి బహిర్గతమ య్యాయి. పాలవలస యశస్వి-గురాన అయ్యలు మధ్య విభేదాలు తేటతెల్లమయ్యాయి. గురువారం నిర్వహించిన ఆత్మీ య సమావేశానికి గురాన అయ్యలుని కూడా పిలిచి ఉంటే బాగుండేదని, ఆయన్ను పిలవకపోవడం ద్వారా చర్చకు తావిచ్చి జనసేన పరువు బజారున పడేశారని అటు టీడీపీ నాయకులతో పాటు జనసేన నాయకులు కూడా వ్యాఖ్యానించడం గమనార్హం.

## నుమోనియాపై అవగాహన కార్యక్రమం



కొత్తకోట, నవంబర్ 16, ప్రభాతవార్త

కొత్తవలస మండలంలోని వియ్యంపేట పరిధిలోలో గల తుమ్మికాపల్లి హెల్త్ సెంటర్ పరిధిలో గల సీతంపేటలో ఫ్యామిలీ డాక్టర్ పొగ్రాంలో భాగంగా 0-5 పిల్లలకి, తల్లులకి న్యూమోనియాపై వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది అవగాహన కల్పించారు. జనవరి 12 నుంచి ఫిబ్రవరి 24 వరకు న్యూమోనియా పిల్లల్లో ఊపిరితిత్తులుకి సంబంధించిన వ్యాధి అని, దగ్గు, జలుబు, ఆయాసం ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ వల్ల జ్వరం వస్తుందని తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం, ఆశ వర్కర్స్ ఇంటింటికి సర్వే చేసి పిల్లలు ఆరోగ్య వివరాలు సేకరించి వా ్యధి లక్షణాలు గుర్తించారని తెలిపారు. న్యూమోనియాకి పిసివి వ్యాక్సిన్ మూడు డోస్‌లు అరవ వారం, 14వ వారం, 9వ నెలలో వ్యాక్సిన్ వేయించాలని, బరువు తక్కువ పిల్లలని, పౌష్టికాహర లోపం గల పిల్లలు, స్లమ్ ఏరియా పిల్లల్ని గుర్తించి వారికి వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్ జగదాంబ, హెచ్.వి పద్మావతి, హెచ్.ఎస్.ఈశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పి కామేశ్వరి, హెల్త్ అసిస్టెంట్స్ సత్యారావు, ఈశ్వరరావు, ఎఎన్ఎం జ్యోతి, ఆశ వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.


## సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌కే ఓటు వేయండి



మెంటాడ, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని ఆంద్ర గ్రామంలో సర్పంచ్ వాకపల్లి లక్ష్మి అధ్యక్షతన వైసిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు సారిక ఈశ్వరరావు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళ పరిపాలనలో జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అర్హతే ప్రామాణికంగా అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి బడుగు, బలహీన వర్గాలు దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందించారని పథకాలు లబ్దిదారులకు సక్రమంగా అందుతున్న విషయం తెలుసుకోవడం కోసం ఇంటింటికి ప్రచారాలు కొనసాగించారు. పలు అభివృద్ధి పథకాలు ప్రభుత్వం నుంచి లబ్ది పొందిన ప్రతి ఒక్కరూ ఓట్లు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాయిపల్లి రామారావు మాట్లాడుతూ సుమారు 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించామన్నారు. జడ్పీటీసీ లెంక రత్నాకర్, బంకుపల్లి ప్రసాద్ మాజీ సర్పంచ్‌లు కుంచు తిరుపతి, పల్లికల అచ్చెంనాయుడు, ఎంపిడివో త్రివిక్రమరావు, గ్రామవాలంటీర్లు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్సీ డా.సురేష్‌బాబు



నెల్లిమర్ల, నవంబర్ 16, ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. నగరపంచాయితీ జరజాపు పేట 2 వార్డు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అధ్యక్షతన జరిగిన సభకు ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను సిఎం జగన్మోహనరెడ్డి ఆదర్శనీయంగా నిలిపారని అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజలకు నేరుగా ఇంటి వద్దకే సేవలు అందుతున్నాయని అన్నారు. తమ వైసిపి ప్రభుత్వం సంక్షేమ రాజ్యం అని ఆయన అభివర్ణించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి కి,ప్రధానంగా సిఎం జగన్మోహనరెడ్డి నాయకత్వాన్ని ఓటు ద్వారా బలపర్చాలని అన్నారు. మళ్లీ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వస్తే మరిన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు. వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, చైర్‌పర్సన్ బంగారు సరోజిని, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, కౌన్సిలర్లు నల్లి కృష్ణవేణి, తుమ్ము భారతి, పాండ్రంకి సత్యవతి, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, మద్దిల శ్రీను, పోలుబోతు నారాయణ మూర్తి నల్లి శేఖర్, సముద్రపు రమణమ్మ, మాత సంధ్య, కనకల హైమావతి, రాష్ట్ర ఆర్ అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, రెవెన్యూ ఇనస్పెక్టర్ రాజ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 6:26 AM Page 1



## పేదవిద్యార్థులకు ఉచిత విద్య, స్కాలర్‌షిప్

# సూపర్‌స్టార్ మరో నిర్ణయం

సూపర్‌స్టార్ మహేష్‌బాబు సేవా భావం గురించి అందరికీ తెలి సిందే. ఇప్పటికే చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లకు ఏటా కోట్లాది రూపాయలను అందుకు వినియో గిస్తున్నారు. ఎంబి ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది చిన్నారుల భావి జీవితా లకు ఆయన అండగా నిలిచారు.



రూ. లక్షల్లో ఖర్చయే ఈ వైద్యాన్ని మహేష్ ఫౌండేషన్ ద్వారా అందించే సేవలు నిరాటం కంగా కొనసాగుతూ వస్తున్నాయి. అలాగే గ్రామా భివృద్ధి ధ్యేయంగా తన సొంత గ్రామం తెనాలికి సమీ పంలోని బుర్రిపాలెం గ్రామాన్ని దత్తతు తీసుకుని అభివృద్ధిలో పాల్పం చుకున్నారు. ఇటీవల సూపర్ స్టార్ కృష్ణ తొలి వర్ధంతి పురస్కరించుకుని మహేష్ మరో మంచి నిర్ణయం తీసు కున్నారు.. కృష్ణ జ్ఞాపకార్థం ఎడ్యుకేషన్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు.. పేదల విద్యా ర్థులకు స్కాలర్ షిప్ అందిస్తూ ఉచిత విద్యను ఆయనఅందించబోతున్నారు. 40 మంది పేద విద్యా ర్థులకు ఉన్నత విద్య అభ్యసించే దాకా ఆ ఖర్చు, బాధ్యతలు మొత్తం ఎడ్యు కేషన్ సొసైటీ చూసుకో నుంది. ఈ ఫౌండేషన్‌కు సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోం ది..ఇలాంటి మంచి కార్యక్రమాలు సూపర్‌స్టార్ మహేష్ బాబు చేయాలని, అందుకు భగవంతుడు ఆ శక్తి ఆయనకు అందిం చాలని అభిమానులు,నెటిజన్లు కోరుకుంటూ పోస్టులు పెడుతున్నారు.



## 'యానిమల్' ఎపిసోడ్ డేట్

నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'భగవంత్ కేసరి' సక్సెస్ అనంతరం ఆయన తన ఓటిటి సెన్సే షనల్ హిట్ షో 'అన్‌స్టాపబుల్' సీజన్ 3 స్టార్ట్‌చేశారు. ఈ సీజన్‌లో మోస్ట్ అవైటెడ్‌గా ఉన్న క్రేజీ ఎపిసోడ్ ఏదన్నా ఉంది అంటేఅది బాలీవుడ్ సూపర్‌స్టార్ రణబీర్‌కపూర్ , రష్మిక మంద న్నా, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగ హాజరుకాన్ను ఎపిసోడ్ అనే చెప్పాలి.. వారు చేసిన'యానిమల్' ప్రమోషన్స్‌లో భాగంగాతాము బాలయ్య షోకు రావటానికి సిద్ధమయ్యారు.. ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ క్రేజీ ఎపిసోడ్‌పై రిలీజ్‌డేట్‌ను స్ట్రీమింగ్ యాప్ ఆహా రివీల్ చేసింది.. ఈనెల 24న స్ట్రీమింగ్‌కు తీసుకొస్తున్నట్టు ఓ ప్రోమో కట్‌తో కన్ఫర్మ్ చేసింది..

## 'రాజు యాదవ్' నుంచి సాంగ్ రిలీజ్

బుల్లితెర కమల్‌హాసన్‌గా పాపులర్ అయిన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్‌టైనర్ రాజు యాదవ్‌తో హీరోగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శ కుడిగా పరిచయం అవుతున్నారు.సాయి వరుణని క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై కె.ప్రశాంత్‌రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్టునునిర్మించారు.. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. యూనిట్ ఫస్ట్ సింగిల్ రాజు యాదవ్ చూడు..ను విడుదల చేశారు. బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ బాబీ ఈ పాటను లాంచ్ చేశారు.



హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం మెలొడీని అందించగా, రామ్ మిరియాల తన అద్భుతమైన వాయిస్‌తోమరింత అందంగా ఆలపించారు. ఆస్కార్ గ్రహీత చంద్రబోస్ సాహిత్యం అందిం చారు.. ఈ అద్భుతమైన మెలొడీ, హీరో తన ప్రేయసి పాత్ర పోషి స్తున్న అంకిత ఖరత్‌పై తన ప్రేమను వ్యక్తపరుస్తున్నట్టు చాలా అందంగా ప్రజెంట్ చేశారు. ఈ పాటలో విజువల్స్ చాలా ప్రజెం ట్‌గా ఉన్నాయి.. పాటకు ఇన్ స్టెంట్‌గా సూపర్ రెస్పాన్స్ వస్తోంది. లవ్, కామెడీతోపాటు సినిమా లో హృద యాన్ని హత్తుకునే భావోద్వేగాలు కూడ ఉన్నాయి.. పోస్ట్‌ప్రొడక్షన్ ఫార్మా లిటీస్ పూర్తి అయ్యాయి.. త్వరలో విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయనున్నారు.



## అందాల భామ ఆనంద క్షణాలు

టాలీవుడ్ సుందరాంగి సారా అలీఖాన్ తాజాగా తన అభిమానులతో ఆనంద క్షణాలను పంచుకోవటంపై దృష్టిపెట్టింది. తన సోషల్ మీడియా ద్వారా, ఆమె తన కుటుంబ సమావేశాలసంగ్రావలోకనం పంచుకుంది.. అంతేకాదు తాజా గా దీపావళి కార్యక్రమాలను కూడ షేర్‌చేసుకుంది.. అద్భుతమైన సంప్ర దాయ దుస్తుల్లో అలరించంది... ఇటీవల కొన్ని ఫొటోల్లో సారా ఒక అందమైన పసుపు రంగు ఘాగ్రాను ఒక నెక్లెస్‌తో జతచేసింది.. అమె జట్టును స్వేచ్ఛగా వదిలేసింది.. ఆమె గాంభీర్యం, వేషధారణతో అందమైన మెరుపులు మెరిపించి ఆమె ఫాలోవర్ల దృష్టి ఆకర్షించింది.. ఈ ఫొటోలోపాటు ఆమె 'జోధాగా నా గత జీవితం గురించి కలలు కంటున్నాను..' అంటూ క్యాప్షన్ పెట్టింది.

'దేశముదురు'. సినిమాతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన హన్సిక అనతికాలంలోనే అగ్రకథానాయికగా గుర్తింపు సొంతం చేసుకుంది.. పలు సూపర్‌హిట్ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన ఆమె హీరోయిన్ నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మై నేమ్ ఈజ్ శృతి'.. శ్రీనివాస్ ఓంకార్ దర్శకత్వంలో వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మించారు. నవంబర్ 17న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హన్సిక మీడియాతో మాట్లాడింది. ఆమె మాటల్లోనే.



## స్కిన్ మాఫియాలో తెలియని కోణాలను బయటపెట్టే చిత్రం:

థ్రిల్లర్ చిత్రాలను చాలా ఎంజాయ్ చేస్తు న్నాను.. స్కిన్ మాఫియా ముప్పును స్పృ సించే డార్క్ థ్రిల్లర్ చిత్రమిది. ఈనేప థ్యంలో సినిమా చేయటం ఇదే తొలిసారి.. నా పాత్ర ఇందులో ఓ ట్రాప్‌లో పడు తుంది.. శృతి యాడ్ ఏజెన్సీలో పని చేస్తుంది.. ఆమె తనకు తానుగా బెయిల్ తెచ్చుకుంటుందా? లేదా? అనేది తెలియా లంటే సినిమా చూడాల్సిందే.. శృతి ఒక పోరాట యోధురాలు.. ఆమెకు ఆత్మ విశ్వాసం ఎక్కువ.. దేనికీ వెనుకడుగు వేయదు.. ఎలాంటి అడ్డంకులు వచ్చినా వాటిని దాటు కుంటూ వెళ్తుంది.. అలాంటి శృతికి ఓ భయంకరమైన అధిగమిం చలేని సమ స్య ఎదరవుతుంది.. దాని నుంచి శృతి ఎలా బయటపడింది అనేదే ఈచిత్ర కాన్సెప్ట్. మా అమ్మ డెర్మటాలజిస్ట్. ఈ సినిమాచేసే క్రమంలో నిజంగా స్కిన్ మాఫియా ఉందా? అని అమ్మను అడి గాను. తను కూడ ఎక్కడో ఇలాంటి ఘటన జరిగినట్టు చదివానని చెప్పింది.. ఈ మాఫి యా ద్వారా సామాన్యుడి జీవితంలోచీకటి వ్యాపిస్తుంది. ఈసినిమా కోసం దర్శకు డు శ్రీనివాస్ ఓంకార్ పరిశోధన చేస్తున్న సమయంలో కొన్ని అనుకోని సంఘట నలను ఫేస్ చేశారు. ఇలాంటి సున్నితమైన అంశాన్ని టచ్ చేస్తూ. సినిమాచేయటం సవాలుతో కూడిన అంశం. ఊహించని ట్విస్టులతో చూస్తున్న ప్రతిఒక్కరికీ థ్రిల్ ఇస్తుందీ సినిమా. ఇలాంటి థ్రిల్లర్ స్పేస్‌లో భాగమైనందుకు చాలా హ్యాపీగా ఉంది..ఫైనల్ అవుట్ పుట్‌తో చూసి చాలా హ్యాపీ.. సాంకేతికంగా ఈసినిమా అందరికీ నచ్చుతుంది. ఈ ఫ్యామిలీ ఫ్రెండ్లీ థ్రిల్లర్ ప్రతి కుటుంబాన్ని కదలి స్తుంది.. కొన్ని ప్రశ్నలను లేవనెత్తుతుంది. ప్రస్తుతం తమిళచిత్రాలతో బిజీగా ఉన్నాను.. అందుకే నా తెలుగు ఫిల్మోగ్రఫీలో కొంత గ్యాప్ వచ్చిది.. నా కెరీర్ విషయంలో ఎపుడూ బాధపడలేదు.. అవకాశా లున్నా లేకున్నా నేనెపుడూ ఇలాగే ఉన్నాను. నటనపరగా మాత్రం నేనింకా సంతృప్తి చెందలేదనే చెబు తాను.. ఇంకా ఎన్నో గొప్ప పాత్రలు చేయాలని ఉంది. నా కెరీర్ ప్రారంభంలో అల్లు అర్జున్, ప్రభాస్‌తో కలిసి పనిచేసినందుకు నేను గర్వపడుతున్నాను.. వారి సినిమాలిపుడు సరిహద్దులను చెరిపేస్తూ పాన్‌ఇండియా రేంజ్‌కు చేరుకున్నాయి.. వారి కష్టానికి ఆ గుర్తింపు అర్హమైనదని నేను భావి స్తాను. ఎంత పెద్దస్టార్స్ అయినప్పటికీ, ఎప్పటిలాగే వినయంగా ఉండటం వారి గొప్పతనానికి నిదర్శనం.. ఈసినిమాను ప్రతి ఒక్క రూ థియేటర్‌లో చూసి మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుం టున్నాను. కచ్చితంగా ఈసినిమా నచ్చటమే కాదు, ఆలోచింప జేస్తుందని మాత్రం కాన్ఫిడెంట్‌గా చెప్పగలను.

## ఆంధ్రాలో అందమైన అవుట్‌డోర్ లొకేషన్లు, నిర్మాణ వ్యయం తక్కువే..

ఆంధ్రప్రదేశ్‌లో సినిమా నిర్మాణాలకు వ్యయం తక్కువ అవుతుం దని,అవుట్‌డోర్ లొకేషన్లు ఎక్కువగా ఉన్నాయని 'మా-ఎపి' వ్యవ స్థాపకుడు, దర్శకుడు దిలీప్‌రాజా పేర్కొన్నారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు.. ఆంధ్రాలో లొకేషన్లు ఉచితంగా అందుబాటులోఉన్నాయని తెలిపారు. లంబసింగ, అరకులోయ, విశాఖ పట్నం, ఎర్రకొండలు, కొండవీడు , నిజాంపట్నం హార్బర్,లో య లు, జలపా తాలు, కొం డలు, అటవీ ప్రాంతాలు, అందమైన లంక గ్రామాలు, పచ్చ ని పంటలు, ఇలా ఎన్నో అవుట్‌డోర్ లొకేషన్లు సినిమాస్థాయిని పెంచటానికి దోహదపడతాయని అన్నారు. అతి తక్కువ బడ్జెట్‌తో సినిమాలు నిర్మించే భోజ్‌పురి నిర్మాతలకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతం ఒకింత వరప్రసాదమని పేర్కొ న్నారు. అందుకే తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళీ, భోజ్‌పురి నిర్మాత లకు ఆంధ్రాలో సినిమాలు నిర్మించటానికి 'మా-ఎపి' ఆహ్వానం అందిస్తోందని అన్నారు.. 'మా-ఎపి' సంయుక్త కార్యదర్శి మిలటరీ ప్రసాద్ మాట్లా డుతూ, ఆయా నిర్మాతలు మా-ఎపిని సంప్రదిస్తే అవ సంబంధమైన సమాచారం, సహాయం అందిస్తున్నామని తెలిపారు. విజయ వాడ లో ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ముందుగా నిర్మాణ సంస్థల వివరాలను నమోదుచేస్తూ రాష్ట్రంలో ఏయే లొకేషన్లు అవసరమో లిఖితపూర్వకంగా కోరితే లొకేషన్‌లకు ఉచిత అనుమతులు ప్రభు త్వం అందజేస్తుందని తెలిపారు. సమావేశంలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన నటుడు అమీర్ చౌదరి తదితరులున్నారు.



'మా-ఎపి' వ్యవస్థాపకుడు దిలీప్ రాజా

## 'అన్వేషి' ప్రేక్షకులను మెప్పిస్తుంది: హీరో విజయ్ చరణ్



విజయ్ చరణ్, సిమ్రాన్ గుప్తా, అనన్యానాగళ్ల హీరో హీరో యిన్లుగా నటించిన హారర్ అండ్‌కామెడీ ఫిల్మ్ అన్వేషి.. అరుణ శ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వీజే ఖన్నా దర్శకత్వం లో టి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు.చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 17న విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరో విజయ్ చరణ్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే. నా తొలి చిత్రం ఓటిటిలో రిలీజ్ అయ్యింది.. పెద్దగా గుర్తింపు రాలేదు.. రెండు,మూడు సినిమాల్లో హీరోగానటించినా, అవి రిలీజ్ కాలేదు.. డైరెక్టర్ విజయ్ ఖన్నా గారు ఆడిషన్స్‌కు పిలవటంతో నా అన్వేషి మూవీ జర్నీ స్టార్ట్ అయ్యింది. కథ విన్నాక, బెస్ట్ ఫిల్మ్ అవు తుందని అన్పించింది.. కథలో కొత్త ఎలిమెంట్స్ ఉన్నాయి. ఫ్రెష్‌గా ఉంటుంది. ఇంతకుముందు చేసిన సినిమా ల్లాగా అన్పించలేదు.. లవ్ స్టోరీతో స్టార్ట్ అవుతుంది. సినిమా హారర్ మిక్స్ ఉంటుందఇ. లవ్ థ్రిల్లర్‌గా అని చెప్పొచ్చు.. మారేడుకోన గ్రామంలో దారి సమస్య ఉంటుంది.. దీనికి మెయిన్‌కారణం.. ఆసుపత్రిలో అనుమానాస్పద ఘటనలు జరగుతుంటాయి. ఎందుకు జరుగుతుంటాయి..అక్కడికి డిటెక్టివ్ అవుదామనుకున్న కుర్రాడు ఎలా వచ్చాడు.. ఆ సమస్యనెలా పరిష్కరించాడు. అనేది కథ.. నన్ను ఫస్ట్‌టైమ్ పిలిచి హీరోగా అవకాశంఇచ్చారు. మాసినిమాకు లక్కీగా థియేటర్లు దొరికాయి.










emtpy file:Layout 1 1/1/02 7:04 AM Page 1



శ్రీకాకుళం వార్త
25 Glorious years



## విద్య, వైద్యం, సేద్యం ఈ మూడు రంగాలకు సీఎం పెద్దపీట వేస్తున్నారు

### ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, నవంబర్ 16, ప్రభాతవార్త

విద్య, వైద్యం, సేద్యం ఈ మూడు రంగాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారన్నారు. సేద్యంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. అదేవిధంగా వైద్య రంగంలో ప్రతి పేదవాడికి వైద్యం అందాలనే ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని తెలియజేశారు. సరుబుజ్జిలి మండలం దకరవలస పంచాయతీ పరిధిలోని సూర్యనారాయణపురం మరియు కొత్తకోట గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కెవిజి సత్యన్నారాయణ, స్థానిక నాయకులు జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, స్థానిక ఎంపీటీసీ సురవరపు సింహాచలం, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ లావేటి అనిల్‌కుమార్, జిల్లా పార్టీ కన్వీనర్ బాన్న రాము, పిఎసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, బీసీ సెల్ డైరెక్టర్ ముదడ్ల రమణ, ఎస్సీ సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పొన్నాడలో 49 రోజుల హరేరామ కీర్తన



ఎచ్చెర్ల, నవంబర్ 16, ప్రభాతవార్త

ఎచ్చెర్ల మండలంలో ఉన్న పొన్నాడ గ్రామంలో 49 రోజుల పాటు హరేరామ సప్త సప్తహ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీరామ ఆలయ కమిటీ హరేరామ భక్త బృందం తెలిపారు. ఈ నెల 16 నుంచి 2024 జనవరి 4 వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనేవారు ఇప్పిలి కృష్ణమూర్తి 7702176 451, సాధు వెంకటరమణ 8297686825, మైలపల్లి నాగరాజు 9989088966, మైలపల్లి రాంబాబు 9849551930 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఉత్తరాంధ్ర సాధు సంతు పరిషత్ చైర్మన్ దుర్గా మహాపీఠం పీఠాధిపతులు మరియు పొన్నాడ గ్రామపెద్దలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అందరూ ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుకుంటామని హరేరామ హరే కృష్ణ భజన బృందం తెలిపింది.

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘనంగా నివాళులు



సంతబొమ్మాళి, నవంబర్ 16, ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో గ్రంథాలయ ఉద్యమకారులకు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. సంతబొమ్మాళి ఎంఈఓలు చిన్నవాడు, అర్జునుడు గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్ఆర్ రంగనాధన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నౌపడ గ్రంథాలయంలో గ్రంథాలయ ప్రముఖుల చిత్రపటాలకు డాక్టర్ మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నౌపడ, సంతబొమ్మాళి గ్రంథాలయ అధికారులు రామకృష్ణ బి.రూపావతి ఆధ్వర్యంలో వారోత్సవాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాస్కర్, అచ్యుత్, నారాయణ, ఉమామహేష్, బాబూరావు, పాపారావు, పాఠకులు పాల్గొన్నారు.

## బేసిక్ కంప్యూటర్ ఆఫీస్ అప్లికేషన్లపై వర్క్‌షాప్



నరసన్నపేట,నవంబర్ 16, ప్రభాతవార్త

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్ మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో బేసిక కంప్యూటర్ అండ్ ఆఫీస్ అప్లికేషన్స్ అనే వన్ వీక్ వర్క్ షాప్‌ను నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.లత తెలిపారు. మంగళవారం ఆమె వర్క్‌షాప్ ప్రారంభిస్తూ కంప్యూటర్ స్కిల్స్ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వాతావరణం మార్పుతో రైతుల్లో ఆందోళన

బూర్జ, నవంబర్ 16, ప్రభాతవార్త



ఆకాశంలో మబ్బులు ఏర్పడి వాతావరణంలో మార్పు కనిపించడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అందరూ కోతలకు సిద్ధమైన ఈ తరుణంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా చేతి కందివచ్చిన పంట ఏ క్షణంలో ఏమవుతుందోనన్న భయం వారిని తీవ్రంగా వేధిస్తుంది. కోతలు ప్రారంభించాలా వద్దా అనే విషయాన్ని వారికి తెలియకపోవడంతో రైతులు పరిస్థితి అగమ్య గోచరంగా మిగిలింది. వరిచేను పూర్తిగా పండిపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో కొంత మంది రైతులు కోతలు కూడా ప్రారంభించారు. చేను పొలాల్లోనే ఉంది. వాతావరణం కారణంగా ఏం చేయాలో తోచని పరిస్థితి నెలకొంది. విత్తనాలు వేసిన నాటి నుంచి నేటి వరకు ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పండించిన పంట దక్కుతుందో లేదోనని భయం వారిని వెంటాడుతుంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో సాగునీరు అందక, సమయానికి ఎరువులు లభించకపోవడంతో బ్లాక్‌లో కొనుగోలు చేసుకుని వడ్డీలకు అప్పులు చేసి అధిక పెట్టుబడులు పెట్టామని ఫలితం అందుతుందో లేదోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి వాతావరణ పరిస్థితులను తెలుసుకుని రైతులకు అవగాహన కల్పించాలని వారు కోరుతున్నారు.

## బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి : డీసీసీబి మేనేజర్ ఉషాశాంతి



సంతబొమ్మాళి, నవంబర్ 16, ప్రభాతవార్త

డీసీసీబీ బ్యాంక్ ద్వారా అందిస్తున్న సేవలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోటబొమ్మాళి బ్రాంచ్ మేనేజర్ ఉషాశాంతి, సూపర్‌వైజర్ కవితా రాణి అన్నారు. గురువారం మండలంలోని బోరుభద్ర, కాపు గోదాయవలస గ్రామాల్లో బ్యాంకు సేవలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంక్ ద్వారా తక్కువ వడ్డీకే మహిళ సంఘాలకు రుణాలు అందిస్తున్నామన్నారు. అలాగే తక్కువ వడ్డీకి బంగారు నగలుపై రుణాలు అందిస్తున్నామని ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌పై అధిక శాతం వడ్డీ అందిస్తున్నామని తెలిపారు.

## ఆర్.హెచ్.పురంలో గ్రామసభ



సంతబొమ్మాళి, నవంబర్ 16, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం ఆర్.హెచ్.పురం గ్రామ పంచాయతీలో గురువారం సర్పంచ్ ఎన్ని మన్మధరావు అధ్యక్షతన గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపుపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేతనదారులు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఉపాధి పనులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఈసీ మునీంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ రోహిణి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు.

## రైతు క్షేత్రంలో ద్రవజీవామృతం తయారీ విధానంపై అవగాహన



కొత్తూరు, నవంబర్ 16, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరుకు చెందిన అల్లు మాధవి రైతు క్షేత్రంలో ఏటిఎం మోడల్‌లో మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో 400 లీటర్ల ద్రవ జీవామృతం తయారు చేసినట్లు ఎంటి సూర్యనారాయణ తెలిపారు. ఈ ఏటిఎం మోడల్‌లో ఎటువంటి రసాయన పురుగు మందులు వాడకుండా పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కూరగాయలు పంటలను వేయడానికి రైతులు ముందుకు రావడం సంతోషకరమైన విషయమన్నారు. ఏటిఎం మోడల్‌లో నిరంతరం కూరగాయల పంటలు ద్వారా ఆదాయం వచ్చే విధంగా నమూనా చేయడం జరిగిందన్నారు. అలాగే అల్లు మాధవి ప్రక్క రైతులకు కూడా ఏటిఎం మోడల్ నమూనాతో పాటు ద్రవ జీవామృతం వల్ల ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేసినట్లు ఎంటి సూర్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు మాధవి, రమణమ్మ, శ్రీలతలతో సహా రైతులు పాల్గొన్నారు.



## అల్పపీడన ప్రభావంతో రైతుల్లో ఆందోళన

సంతకవిటి, నవంబర్ 16, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు రావడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఏ మాత్రం వర్షం పడినా కోత కోసిన వరిచేను నానిపోతుందని కోతలు కోస్తున్న వారు అక్కడికక్కడే కోసిన కోత ఆపేసి వర్షం పడితే వందలాది ఎకరాల్లో పంట నాశనమైపోతుందని సోమన్నపేట, గరికపాడు, తాలాడ, కృష్ణంవలస తదితర గ్రామస్తులు ముమ్మరంగా వరికుప్పలు వేస్తున్నారు. కోత కోసే సమయంలో వర్షం పడితే పంటకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని వాపోతున్నారు. పరిస్థితులు చూసుకుని వరి కోత కోయాలని కోసిన పంటని తడవకుండా వరి దెబ్బలు పెట్టాలని సంతకవిటి వ్యవసాయ శాఖ అధికారి నవీన్ సూచించారు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు.



## కరువు మండలాలుగా ప్రకటించాలి

సోంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

తరచూ వర్షాభావంతో, శాశ్వత నీటి వనరులు లేక, పంటలు పండక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కావున సోంపేట, మందస, పలాస మరియు వజ్రపుకొత్తూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రముఖ సామాజికవేత్త, గ్రూప్ వన్ అధికారి జుత్తు తాతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేసిన తాతారావు పలువురు రైతులతో మాట్లాడుతూ అన్నదాత లను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతుల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. మందస మండలంలో రైతులకు మహేంద్రతనయ నది నీరు రైతులందరికీ అందేలా తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. కళింగదళ్ రిజర్వాయర్ ఛానల్ నీరు మందస మండలం లో ముకుందపురం, సొండిపూడి గ్రామాల రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారుల కు తెలిపారు. అదే విధంగా గిరిజనులకు, మత్స్యకారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సూచించారు. తాతారావుతో పాటు జెటిఆర్ యువసేన, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



వీరఘట్టం, నవంబర్ 16, ప్రభాతవార్త

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఇఓపి ఆర్‌డి ఎం.ఆర్.పి.నాయుడు ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ 2 ఆనందరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని గ్రామ మరియు, మండలస్థాయిలో కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మజ్జి రామకృష్ణ మాట్లాడుతూ ఈ ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ఐదు దశల్లో ఉంటుందని, ఈనెల 21 నుంచి ఆయా గ్రామాల్లో 15 సంవత్సరాలు దాటిన యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఎంఎస్ఓ ఎస్.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీడీఓ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శులు, వాలంటీర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేస్తూ వచ్చే నెల 15వ తేదీ నుంచి జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



వీరఘట్టం, నవంబర్ 16, ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 5వ తరగతి విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రంథాలయ పితామహులను స్మరించుకుని వారికి నివాళులు అర్పించారు. ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు 20వ తేదీ వరకు కొనసాగనున్నట్లు గ్రంథాలయ అధికారి వెంకటేశ్వరరావు విలేకర్లకు తెలిపారు.

## గ్రంథాలయ ఉద్యమకర్తలను స్మరించుకోవాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త

గ్రంథాలయాల స్థాపన కోసం పాటుపడిన ఉద్యమకర్తలను స్మరించుకోవాలని రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాబిన్ కుమార్ పాడి అన్నారు. కళాశాల ఆవరణలో గల గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దుర్యోధన, శివకుమార్, సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, దేవరాజు, శ్రీహరి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు. శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా ఆధ్వర్యంలో ఉద్యమకర్తలు వెంకట రమణయ్య, ఎస్.ఆర్.రంగనాథం, గాడిచర్ల సర్వోత్తమరావు, మాతూరి నాగభూషణం తదితర చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యన్నారాయణ, శారద తదితరుల సమక్షంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

## ప్రైవేటు పాఠశాలల యూనియన్ అధ్యక్షునిగా చిరంజీవి



ఇచ్ఛాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త

ఇచ్ఛాపురం మండల ప్రైవేటు పాఠశాలల యూనియన్ అధ్యక్షునిగా లొద్దపుట్టి సాయి విద్యానికేతన్ చైర్మన్ పల్లంటి చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శాంతినికేతన్ స్కూల్‌లో రాష్ట్ర ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ కార్యదర్శి దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. సెక్రటరీగా శ్రీవిద్యానికేతన్ మార్కండేయులు, వైస్ ప్రెసిడెంట్‌గా నీలకంఠేశ్వర గిన్ని వెంకటరమణ, ట్రెజరర్‌గా వెంకటేశ్వర స్కూల్ గోరు ఢిల్లేస్, డొంకూరు గీతాంజలి తిరుపతి, సంయుక్త కార్యదర్శిగా రత్తకన్న వినాయక విద్యానికేతన్ గుమ్మడి కృష్ణమూర్తిలను ఎన్నుకున్నారు. చాట్ల తులసీదాస్‌రెడ్డి, జోహార్‌ఖాన్, కోట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనకు కమిటీలు



ఇచ్ఛాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త

గ్రామస్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనకు కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అసిస్టెంట్ ఆఫీసర్ వై.లావణ్య చెప్పారు. ఈ మేరకు అంగన్వాడీ కార్యకర్తలు, చైల్డ్‌లైన్ సిబ్బందితో సమావేశాలు నిర్వహించారు. మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో బాల్య వివాహ నిరోధక మరియు పర్యవేక్షణ కమిటీలు, బాలల సంక్షేమ మరియు రక్షణ కమిటీలు ఏర్పాటుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుజాత, పుష్పలత, కృష్ణవేణి, లక్ష్మి, కస్తూర్బా స్కూల్ స్పెషలాఫీసర్ పొన్నాడ శిరీష, ప్రొటెషనరీ ఆఫీసర్ కలే లక్ష్మణరావు, చైల్డ్‌లైన్ జాస్మిన్, సోషల్ వర్కర్ మధుర మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



ఇచ్ఛాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త

మండల విద్యాశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో 46 ప్రాథమిక పాఠశాలలు, 8 ప్రాథమికోన్నత పాఠశాలలు, 16 ఉన్నత పాఠశాలలు, 2 జూనియర్ కళాశాలలకు స్పోర్ట్స్ కిట్లు, లైబ్రరీ పుస్తకాలు, టాయ్‌లెట్‌ల మెటీరియల్‌ను అందజేశారు. ఎంఈఓ కె.అప్పారావు సిఆర్‌పిల చేతుల మీదుగా వీటిని అందజేశారు.

## బూర్జపాడులో జగనే సీఎం కావాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలం బూర్జపాడు గ్రామంలో రాష్ట్రానికి జగనే మరోసారి సిఎం ఎందుకు కావాలి అనే ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, మండల అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ ఆశి పురుషోత్తంరెడ్డి, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, కారంగి మోహనరావు, బొడ్డ ఋషి, నర్తు శివాజీ, నర్తు ప్రసాద్, సీలాపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 9 మరియు 10 వార్డుల సచివాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, పట్టణ అధ్యక్షులు బలివాడ ప్రకాశరావు పట్నాయక్, కమిషనర్ ఎస్.రమేష్, కౌన్సిలర్లు బచ్చు జగన్, పొన్నపువ్వుల తేజేశ్వరరావు, కన్వీనర్ సాలిన ఢిల్లీ, రాంజీ, ధనలక్ష్మి, బుడ్డపు త్రినాధ్, సాలిన గాంధీ, ప్రత్తి అన్వేష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## కిమిడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కోండ్రు

రేగిడి, నవంబర్ 16, ప్రభాతవార్త



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కోండ్రు మురళీమోహన్ గురువారం రేగిడి ఆమదాలవలస మండలంలో కీ.శే. కిమిడి రామినాయుడు భార్య కిమిడి జయలక్ష్మి ఇటీవల కాలంలో మృతి చెందడంతో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు రేగిడి మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిమిడి అశోక్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగిడి మండల మాజీ జెడ్పీటీసీ మంతిన ఉషారాణి, ఉంగరాడ సర్పంచ్ చల్ల భుజంగరావు, వావిలపల్లి నాగభూషణరావు, వంగర మండల పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహనరావు, దూబ ధర్మారావు, కర్నేన మహేశ్వరరావు, రేగిడి మండల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రైడ్స్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిషేధిత పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు



కొత్తూరు, నవంబర్ 16, ప్రభాతవార్త

కొత్తూరు మండల సిరుసువాడ గ్రామ సచివాలయంలో స్థానిక పంచాయతీ సర్పంచ్ వలురౌతు పోలినాయుడు అధ్యక్షతన బాల్య వివాహాల నిషేదిత పర్యవేక్షణ కమిటీని కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో పాతపట్నంకు చెందిన బాపూజీ సేవా సంస్థ బ్రైడ్స్ మండల కోఆర్డినేటర్ జి.జగన్నాధం నేతృత్వంలో నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ జగన్నాధం కమిటీ యొక్క విధులు, బాధ్యతలు గురించి సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా గ్రామంలో బాలికలను వివాహం చేస్తామనే తలంపు తల్లిదండ్రులకు ఉంటే బాలిక వయస్సు ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర పాఠశాలలో బాలిక యొక్క స్కూల్ అడ్మిషన్ రిజిస్టర్ ప్రకారం పుట్టిన తేదీని మన గ్రామ సచివాలయం సిబ్బందికి, స్థానిక సర్పంచ్‌కు సచివాలయం సెక్రటరీకి లేదా మహిళా పోలీస్‌కు చూపించి బాలికకు 18 ఏళ్లు నిండిన తర్వాత వివాహానికి అర్హత అవుతారని తెలిపారు. 18 ఏళ్లు నిండని యెడల ఎన్ని రోజులు, నెలలు ఇంకా చాలవో తెలుసుకుని ఆ తర్వాత మాత్రమే వివాహం జరిగేలా తల్లిదండ్రులు చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బాల్య వివాహాల నిషేద చట్టం 2006 ప్రకారం జిఓఎంఎస్ నెంబర్ 31 ప్రకారం బాల్య వివాహాలు జరిగినా, జరిపించినా లేదా ప్రోత్సహించినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని సర్పంచ్ పోలినాయుడు సభ్యులకు వివరించారు. అనంతరం బాల్య వివాహ నిషేదిత కమిటీ ఏర్పాటు చేయడమైనది. మహిళా పోలీస్ కన్వీనర్‌గా, సెక్రటరీ, విఆర్వో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘం సభ్యురాలు, మహిళా వార్డు మెంబర్, ఆరోగ్య కార్యకర్త, స్వచ్ఛంద సంస్థ సభ్యుడు, యూత్ సభ్యుడు, అంగన్వాడీ కార్యకర్త సభ్యులుగా ఉంటారని ఆయన తెలిపారు. సిరుసువాడ సర్పంచ్ వలురౌతు పోలినాయుడు, మండల కోఆర్డినేటర్ గువ్వాడ జగన్నాధం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల వైకాపా నేతల ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్



కొత్తూరు, నవంబర్ 16, ప్రభాతవార్త

కొత్తూరు మండలం కర్లెమ్మ సచివాలయంలో స్థానిక మండల వైకాపా నేతల ఆధ్వర్యంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక మండల వైకాపా నేతలు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా రాష్ట్రానికి మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎందుకు కావాలో వివరించారు. ఇందులో భాగంగా సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులో వైకాపా ప్రభుత్వ హయాంలో అమలు చేసి ప్రదర్శించిన పథకాల వివరాలను నేతలు ప్రజలకు వివరించారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కార్యక్రమం పారదర్శకంగా జవాబుదారీతనంతో కూడి ఉంటుందని తెలిపారు. జగనన్న పాలనలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగడం విశేషమన్నారు. జగనన్న పాలనలో బడుగు, బలహీన వర్గాలు సంతోషదాయకమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. కావున రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధిపై ముందు చూపున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే మద్ధతు పలకాలని గ్రామస్తులను కోరారు. రాష్ట్రానికి వైఎస్ జగన్ చారిత్రక అవసరంగా మండల నేతలు అన్నారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, వైకాపా మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, ఖురిగాం సర్పంచ్ సీపాన అశోక్, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ,పంకజ్‌దాస్, పాపారావు, ఎల్.తిరుపతిరావులతో పాటు గ్రామస్తులు, మహిళలు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి వార్షికోత్సవం



కంచిలి, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలం కర్తలి గ్రామంలో నెలకొని ఉన్న మహా లక్ష్మి అమ్మవారి 12వ వార్షికోత్సవ ఉత్సవం ఘనంగా జరుపబడింది. ప్రతి ఏటా మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు కర్తలి గ్రామస్తులు, యువకులు, ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. గురువారం ఈ ఉత్సవాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, గ్రామస్తులు దాలయ్యరెడ్డి, మాజీ సర్పంచ్ పైల సూర్యనారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, వైఎస్సార్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియపై గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ



కొత్తూరు, నవంబర్ 16, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరులోని మండల వ్యవసాయ కార్యాలయంలో స్థానిక మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం మండలానికి చెందిన గ్రామ వ్యవసాయ సహాయకులకు ఖరీఫ్ కాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్ 2023 సంవత్సరంలో ధాన్యం కొనుగోలు చేయడానికి 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌరసరఫరాల శాఖ గుర్తించడం జరిగిందన్నారు. కొత్తూరు, పారాపురం, ఓంద్రుజోల, సిరుసువాడ, వసప, నివగాం, కుద్దిగాం, పొన్నుటూరు, గురండి, సోమరాజపురం, దిమిలి, కురిగాం, లబ్బ, నేరడి, బలద, బమ్మిడి, మెట్టూరు బిట్ 3లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటయ్యాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులు వరకు ధాన్యం రవాణా చేయడానికి వాహనాలు గుర్తించి వాటికి జిపిఎస్ పరికరాలు అమర్చడం జరుగుతుందన్నారు. జిపిఎస్ పరికరాలు అమర్చిన వాహనాలు మాత్రమే రవాణా కోసం ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు కొత్తూరు మండలంలో 50 వాహనాలకు ఈ పరికరాలు అమర్చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు, కొనుగోలు కేంద్రాల విఎఎలు పాల్గొన్నారు.

## ఇంటింటా సంక్షేమ పథకాలు గురించి వివరించాలి



కోటబొమ్మాళి, నవంబర్ 16, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు గురించి ప్రజలకు వివరించాలని వైసీపీ టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గురువారం మండలం మహాసాహెబ్‌పేట పంచాయతీలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా మా నమ్మకం నువ్వే జగన్ ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలనే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా పలు సంక్షేమ పథకాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత సంక్షేమ పథకాలు ద్వారా ఆ కుటుంబానికి ఎటువంటి లబ్ధి చేకూరింది వివరించి ఆ కుటుంబ మద్ధతునునమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించిన కరపత్రాలు వారికి అందించి అందులో ఉన్న అంశాలను చదివి వినిపించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమం అందరు సమన్వయంగా పని చేసి విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, మండల జెసిఎస్ కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, కరకవలస పున్నయ్య, కవిటి రామరాజు, ఎస్.జనార్ధన్, అక్కురాడ సురేష్, ఎం.శ్రీను, సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

### సర్పంచ్ ఆధ్వర్యంలో....

పంచాయతీ సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి హేమసుందరరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన కుటంబాలను కలిసి ఎంత వరకు లబ్ధి చేకూరిందన్న విషయాన్ని వారికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, మండల జెసిఎస్ కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, అక్కురాడ సురేష్, ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, ఈఓపిఆర్‌డి బి.రామారావు, ఎంఎల్ఓ తారక్, ఎస్.వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ఆట



# ఉత్కంఠ పోరులో ఆస్ట్రేలియా
# విజయం

## 3 వికెట్ల తేడాతో ఫైనల్‌కు చేరిన ఆసీస్

## సెంచరీతో సఫారీలను ఆదుకున్న మిల్లర్

## తొలి నుండి పేలవంగా దక్షిణాఫ్రికా

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** ప్రపంచ కప్ రెండో సెమీ ఫైనల్‌లో విజయం సాధించిన ఆస్ట్రేలియా ఫైనల్‌కు అర్హత సాధించింది. దీంతో అన్ని జట్లు కంటే వరల్డ్ కప్ టోర్నీలో ఆస్ట్రేలియా అత్యధికంగా 8వ సారి ఫైనల్స్‌కు చేరినట్లయింది. ఇంకా 16 బంతులు మిగిలి ఉండగా 3 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. సఫారీ జట్టు నిర్ధేశించిన 212 పరుగుల లక్ష్యాన్ని ఆసిస్ 47.2 ఓవర్ల తేడాతో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో ఫైనల్ మ్యాచ్ భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనుంది. కోల్‌కత్తాలోని ఈడెన్స్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన రెండో సెమీ పోరులో ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా తలపడింది. టాస్ గెలిసి బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికాకు ఆదిలోనే షాక్‌ల మీద షాకులు తాకాయి. ఈ నేపథ్యంలో సఫారీలు 14 ఓవర్లు ముగిసే సరికి 4 వికెట్లు కోల్పోయి 44 పరుగులు మాత్రమే చేశారు. ఇదే విధంగా దక్షిణాఫ్రికా ఆటతీరులో అంతగా రాణించలేకపోయింది. అయితే మిడిలార్డర్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ సెంచరీతో ఆదుకోవడంతో ఆ జట్టు 212 పరుగులు స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ముందుంచింది. అయితే ఆస్ట్రేలియా చాలా నెమ్మదిగా, ఎటువంటి కంగారూ లేకుండా నిదానంగా ఈ లక్ష్యాన్ని సాధించింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ 48 బంతుల్లో 62 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్స్‌లు కొట్టగా, డేవిడ్ వార్నర్ 18 బంతుల్లో 29 పరుగులు, 1 ఫోర్, 4 సిక్స్‌లు, స్టీవ్ స్మిత్ 62 బంతుల్లో 30 పరుగులు, 2 ఫోర్లు, మార్నస్ లాబుస్‌చగ్నే 31 బంతుల్లో 18 పరుగులు, 2 ఫక్షర్లు, జోష్ ఇంగ్లీస్ 49 బంతుల్లో 28 పరుగులు, 3 ఫోర్లు, మిచెల్ స్టార్క్ 38 బంతుల్లో 16 పరుగులు, 2 ఫోర్లు, పాట్ కమ్మిన్స 29 బంతుల్లో 14 పరుగులు, 2 ఫోర్లుతో ఆస్ట్రేలియా జట్టుకు విజయాన్ని చేకూర్చారు. కాగా తొలి నుండి దక్షిణాఫ్రికా జట్టు పేలవంగానే ఆడటంతో ఆది నుంచే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయారు. మిడిలార్డర్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ 101 బంతుల్లో 116 పరుగులకు 8 ఫోర్లు, 5 సిక్సర్లు చేసి ఆదుకోవడతో స్కోరు ఒకింత పెరిగింది. చివరకు ఆ జట్టు 49.4 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌట్ అయింది. హెన్రిచ్ క్లాసెస్ 48 బంతుల్లో 47 పరుగులు, 4 ఫక్షర్లు, 2 సిక్సర్లు చేసి రాణించాడు. ఆస్ట్రేలియా పేస్ ద్వయం మిచెల్ స్టార్క్, జోష్ హెజిల్‌వుడ్‌లు ఆరంభం నుంచే దక్షిణాఫ్రికా జట్లు పతనాన్ని శాసించారు. ఈ టోర్నీలో అత్యంత పేలవమైన ఆట తీరుతో విసిగించిన కెప్టెన్ తెంబా బవుమా ఒక్క పరుగు కూడా చేయకుండా 4 బంతులతో తొలి ఓవర్‌లోనే ఔట్ అయ్యాడు. అలాగే 14 బంతులాడి 3 పరుగులే చేసిన క్వింటన్ డికాక్ హెజిల్‌వుడ్ వేసిన వేసిన 6వ ఓవర్లో కమిన్స్ చేతికి చిక్కాడు. 31 బాల్స్ ఆడి 6 పరుగులే చేసిన డసెన్‌నూ హెజిల్‌వుడ్ ఔట్ చేయగా, 10 పరుగులు చేసిన మార్కరమ్‌ను స్టార్క్ పెవిలియన్ చేర్చాడు. కాగా 24 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన సఫారీ టీమ్‌ను క్లాసెన్-మిల్లర్‌లు ఆదుకున్నారు. ఈ ఇద్దరూ 5వ వికెట్‌కు 95 పరుగులు జోడించారు. 19 ఓవర్ల పాటు, వికెట్ల పతాన్ని ఆపిన ఈ జోడీ కుదురుకుంటున్న క్రమంలో ఆస్ట్రేలియా పార్ట్‌టైమ్ స్పిన్నర్ ట్రావిస్ హెడ్ దక్షిణాఫ్రికాను మరోసారి దెబ్బతీశాడు. ఒకే ఓవర్లో క్లాసెస్ పాటు, మార్కో జాన్సెన్‌ను ఔట్ చేశాడు. ఈ విధంగా క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతున్నా మిల్లర్ పట్టుదలగా ఆడాడు. క్లాసెన్, జాన్సెన్ నిష్క్రమించిన తర్వాత క్రీజులోకి వచ్చిన డెరాల్డ్ కోయెట్జ్ 39 బంతుల్లో 19 పరుగులు, 2 ఫోర్లుతో కలిసి 7 వికెట్‌కు 76 బంతుల్లో 53 పరుగులు జోడించాడు. కొయెట్జ్‌తో వికెట్ల మధ్య పరిగెత్తుతూనే వీలు చిక్కినప్పుడల్లా బంతిని బౌండరీ లైన్ దాటించాడు. 115 బంతుల్లో మిల్లర్ సెంచరీని పూర్తి చేశాడు. కానీ సెంచరీ తర్వాత మరుసటి బంతికే కమిన్స్ బౌలింగ్‌లో హెడ్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆసిస్ బౌలర్లలో స్టార్క్‌కు 3 వికెట్లు దక్కగా హెజిల్‌వుడ్, కమిన్స్, హెడ్‌లు తలా 2 వికెట్లు తీశారు. హెజిల్‌వుడ్ 8 ఓవరున వేసి ఏకంగా 3 మెయిడిన్లు చేయడమే కాకుండా 12 పరుగులే ఇచ్చి 2 వికెట్లు తీశాడు.




## వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్
# రేస్‌లో భారత్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** ఈ ఏడాది ప్రపంచ పురుషుల అత్యుత్తమ అథ్లెట్ పురస్కారం జాబితాలో భారత్‌కు చోటు దక్కింది. ఈ పురస్కార తుది జాబితాలో భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు స్థానం లభించింది. నెల రోజుల క్రితం ప్రపంచ అథ్లెటిక్స్ ఈ అవార్డుల కోసం 11 మందిని నామినేట్ చేసిది. అక్టోబరు 28వ తేదీతో దీనిపై ఓటింగ్ ముగిసింది. సామాజిక మాధ్యమాల్లో నిర్వహించిన ఓటింగ్‌లో మొత్తం 20 లక్షల మంది పాల్గొన్నారు. ఈ ఓటింగ్ అనంతరం నామినేట్ చేసిన 11 మంది నుండి టాప్ 5 ఆటగాళ్లను ఎంపిక చేశారు. ఈ 5గురిలో ఒకరికి డిసెంబరు 11వ తేదీన వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ద ఇయర్ అవార్డు లభిస్తుంది. ఈ ఏడాది నీరజ్ అద్భుత ప్రదర్శన చేశాడు. ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో తొలి సారి స్వర్ణ పతకం సాధించడంతో పాటు, ఆసియా క్రీడల్లో తన పసిడి పతకాన్ని నిలబెట్టుకున్నాడు. నీరజ్‌తో పాటు, అమెరికాకు చెందిన రియాన్ క్రుసెర్ (షాట్‌పుట్), స్వీడన్‌కు చెందిన డుప్లాంటిస్ (పోల్‌వాల్ట్), కెన్యా ఆటగాడు కిప్టుమ్ (మారథాన్), అమెరికాకు చెందిన నోవా లైల్స్ (100, 200 మీటర్లు) వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ద ఇయర్ పురస్కారం రేసులో న్నారు.

# వరల్డ్ కప్ చరిత్రలో సౌతాఫ్రికా చెత్త స్కోర్

## అత్యల్ప స్కోర్లు చేసిన జట్లలో పాక్, శ్రీలంక, కెనడా, విండీస్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ రెండో సెమీస్ పోరులో భాగంగా కోల్‌కత్తాలోని ఈడెన్స్ గార్డెన్స్ వేదికగా ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా తలపడింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా తొలుత బ్యాటింగ్ మొదలుపెట్టింది. కానీ ఆ జట్టుకు ఆరంభం మాత్రం చాలా పేలవంగా తయారైంది. 14 ఓవర్లు ముగిసే సరికి 4వికెట్లు కోల్పోయి 44పరుగులు మాత్రమే చేసింది. అయితే ఓ దశలో పవర్ ప్లేలో దక్షిణాఫ్రికా జట్టు కేవలం 18 పరుగులు మాత్రమే చేసింది. ఈ దశలో 2 వికెట్లు కోల్పోయింది. దక్షిణాఫ్రికా చేసిన ఈ అత్యల్ప స్కోర్ రెండోదిగా నిలిచింది. అంతకు ముందు శ్రీలంక టీం పవర్ ప్లేలో 6 వికెట్లు కోల్పోయి 14 పరుగులు మాత్రమే చేసింది. అది కూడా భారత్‌మ్యాచ్‌లో కావడ గమనార్హం. 2015లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు 2 వికెట్లు కోల్పోయి 14 పరుగులు చేసింది. అలాగే 2011లో కెనడా, జింబాబ్వే మధ్య జరిగిన పోరులో కెనడా 3 వికెట్ల కోల్పయి 14 పరుగులు చేసింది. ఇక అదే సమయంలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యార్‌లో విండీస్ 3 వికెట్లు కోల్పోయి 18 పరుగులు స్కోరు చేసింది. ఈ విధంగా వన్డ్ ప్రపంచ కప్‌లో పవర్‌ప్లేలో అత్యల్ప ఓపెనింగ్ స్కోరు చేసిన జట్ల వివరాలను పరిశీలిస్తే 2015లో జింబాబ్వేపై జరిగిన పోటీలో పాకిస్థాన్ 2 వికెట్లు కోల్పోయి 14 పరుగులు చేయగా, 2023లో భారత్‌తో తలపడిన శ్రీలంక 6 వికెట్లు నష్టానికి 14 పరుగులు, 2011లో జింబాబ్వేపై కెనడా 3 వికెట్లు నష్టానికి 14 పరుగులు, 2011లో పాకిస్థాన్‌పై వెస్టిండీస్ 3 వికెట్ల నష్టానికి 18 పరుగులు, 2023లో ఆస్ట్రేలియాపై దక్షిణాఫ్రికా 2 వికెట్లు నష్టానికి 18 పరుగులు, 20111లో శ్రీలంకపై కెనడా 3 వికెట్లను కోల్పోయి 20 పరుగులు చేసింది.

# టి20 పాక్ కొత్త కెప్టెన్‌గా షాహీన్ అఫ్రిది

## టెస్ట్ కెప్టెన్‌గా షాన్ మసూద్..

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** వరల్డ్ కప్‌లో పాకిస్థాన్ క్రికెట్ జట్టు పేలవమైన ప్రదర్శనతో కనీసం సెమీస్‌కు కూడా చేరకుండానే ఇంటికి వెళ్లిపోయింది. దీంతో పాక్ క్రికెట్ జట్టు కెప్టెన్‌కు బాబర్ అజామ్ గుడ్ బై చెప్పడంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆ వెనువెంటనే వివిధ సీరీస్‌కు కెప్టెన్‌లను నియమించింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు టెస్ట్, టి 20 ఫార్మాట్‌లలో తమ కొత్త కెప్టెన్లను గురువారం ప్రకటించింది. అయితే వన్డేలకు మాత్రం పాక్ క్రికెట్ బోర్డు కొత్త రథసారధిని మాత్రం ప్రకటించ లేదు. పాకిస్థాన్ టి 20 కెప్టెన్‌గా స్టార్ పెసర్ షాహిన్ షా అఫ్రిదిని ఎంపిక చేసింది. అదేవిధంగా టెస్టు కెప్టెన్‌గా వెటరన్ ఆటగాడు షాన్ మసూద్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నియమించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేసింది. ఇక స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్‌కు వన్డేల్లో సారధ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా వన్డే ప్రపంచ కప్ పోటీల్లో దారుణ పరాభవానికి గురికావడంతో ఇప్పటి వరకూ ఉన్న కెప్టెన్ బాబర్ అజామ్ తన కెప్టెన్సీ పదవి నుండి వైదొలగుతున్నట్లు ప్రకటించాడు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన నిర్ణయాన్ని పేర్కొన్నాడు. అన్ని ఫార్మాట్ల నుండి కెప్టెన్‌గా వైదొలుగుతున్నట్లు వెల్లడించాడు. అయితే ఇక నుండి మూడు ఫార్మాట్లలో ప్లేయర్‌గా మాత్రమే కొనసాగనున్నట్లు తెలిపాడు. జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాలని 2019 సంవత్సరంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) నుండి పిలుపు వచ్చిందన్నాడు. అది తనకు ఇంకా గుర్తుందని చెప్పాడు. గడచిన 4 ఏళ్లుగా ఫీల్డ్ లోపల, బయటా అనేక ఎత్తు పల్లాలు చూశానని వివరించాడు. ప్రపంచ క్రికెట్‌లో పాకిస్థాన్ గౌరవాన్ని నిలబెట్టాలని నిజాయితీగా ప్రయత్నించానని వెల్లడించాడు. ఇది కఠినమైన నిర్ణయమే అయినా, ఇక నుండి అన్ని ఫార్మాట్లలో కెప్టెన్సీ బాధ్యతల నుండి తప్పుకుంటున్నానని స్పష్టం చేశాడు. ఇందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నానని, తదుపరి పాకిస్థాన్ క్రికెట్ జట్టు కెప్టెన్‌కు, ఇతర సభ్యులకు అన్ని విధాలుగాను సహకరిస్తానని అజామ్ ట్విట్టర్‌లో పేర్కొన్నాడు.

# వాంఖడే పిచ్ మార్పు ఆరోపణలపై ఐసిసి సీరియస్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే వరల్డ్ కప్ సెమీస్ మ్యాచ్ జరిగిన వేదిక వాంఖడే విషయమై వస్తున్న వ్యాఖ్యలపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సీరియస్ అయింది. భారత్, న్యూజిలాండ్ సెమీ ఫైనల్ మ్యాచ్ జరగక ముందు ముంబై వాంఖడే పిచ్‌ను మార్చడంపై స్పందించింది. స్వతంత్ర సలహాదారు ఆండీ అంట్కిన్సన్‌కు సమాచారం ఇచ్చిన తర్వాతే పిచ్ మార్పుపై నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. సుదీర్ఘంగా సాగే మెగా టోర్నీలో పిచ్ మార్పు సర్వ సాధారణమని పేర్కొంది. పిచ్ బాగా లేదనడానికి ఎలాంటి కారణం లేదని తెలిపింది. పిచ్ ఎంపిక, తయారీ బాధ్యత ఆతిధ్య సంఘానిదేనని వెల్లడించింది. కాగా భరత్, న్యూజిలాండ్ సెమీ ఫైనల్ కోసం వాంఖడే స్టేడియంలో కొత్త పిచ్‌ను రూపొందించారు. అయితే భారత స్పిన్నర్లకు అనుకూలించేలా మ్యాచ్‌ను పాత పిచ్ మీదకు మార్చినట్లు విమర్శలు వచ్చాయి. దీనిపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ స్పందించింది. కాగా



భారత్, న్యూజిలాండ్ సెమీ ఫైనల్ కోసం వాంఖడే స్టేడియంలో కొత్త పిచ్‌ను రూపొందించారు. అయితే భారత స్పిన్నర్లకు అనుకూలించేలా మ్యాచ్‌ను పాత పిచ్ మీదకు మార్చారనే ఆరోపణలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో దీనిపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఆ ఆరోపణలకు ధీటుగా సమాధానమిచ్చింది. మరోపక్క పిచ్ మార్చారంటూ వచ్చిన వ్యాఖ్యలపై మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. పిచ్ మార్చారంటూ వాగిన మూర్ఖులు నోళ్ల మూసుకోవాలంటూ మండిపడ్డారు. భారత్ క్రికెట్‌పై విమర్శలు చేయడం మానుకోవాలిన వార్నింగ్ ఇచ్చారు. ఒక వేళ పిచ్ మార్చినప్పటికీ టాస్‌కు ముందే రెండు జట్లకు అందుబాటులో ఉందని అన్నారు.

# బ్యాంకు అకౌంట్లలోకి పొరపాటున రూ.820 కోట్లు..

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ప్రభుత్వ రంగానికి చెందిన యూకో బ్యాంకు ఖాతాదారుల అకౌంట్లలోకి రూ.820 కోట్లు పొరపాటున జమ అయ్యాయి. ఇమిడియేట్ పేమెంట్ సర్వీస్‌లో సాంకేతిక లోపం కారణంగా ఈ పరిణామం చోటు చేసుకుంది. సత్వరమే బ్యాంకు చర్యలు చేపట్టి, జమ అయిన ఖాతాలను బ్లాక్‌లో పెట్టింది. ఆయా ఖాతాల నుంచి రూ.649 కోట్లు రికవరీ చేసింది. ఇప్పటి వరకు 79శాతం సొమ్ము వెనక్కి రప్పించినట్లు యూకో బ్యాంకు గురువారం తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఇంకా 171 కోట్లు మొత్తం వెనక్కి రావాల్సి ఉందని తెలిపింది. అయితే ఈ పొరపాటు మానవ తప్పిదమా? హ్యాకింగ్ ఏమైనా జరిగిందా? అనే దానిపై బ్యాంకు స్పష్టతను ఇవ్వలేదు. యూకో బ్యాంకులో జరిగిన ఈ పొరపాటు నవంబరు 15న బుధవారం వెలుగులోకి వచ్చింది. వేరే బ్యాంకులకు చెందిన




వినియోగదారులు చేసిన పేమెంట్ తమ బ్యాంకుల కు చెందిన ఖాతాదారుల ఖాతాల్లో జమఅయినట్లు యూకో బ్యాంకు ఓ ప్రకటనలో తెలిపింది. నవంబరు 10-13 తేదీల మధ్య ఐఎంపిఎస్‌లో సాంకేతిక లోపంవల్ల ఈ పొరపాటు జరిగినట్లు బ్యాంకు వెల్లడించింది. అయితే తమ బ్యాంకుల ఖాతాల్లోకి జమ అయినప్పటికీ, వాస్తవంగా ఆయా ఖాతాల నుంచి సొమ్ము తమ బ్యాంకుకు రాలేదని పేర్కొంది. దీంతో సత్వరమే ఐఎంపిఎస్ ఛానెల్‌ను ఆఫ్‌లైన్ చేశామని యూకో బ్యాంకు తెలిపింది. ఈ వ్యవహారంలో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల సహాయం కూడా తీసుకుంటున్నామని పేర్కొంది. ఈ నేపథ్యంలో గురువారం యూకో బ్యాంకు షేర్లు ఎన్ఎస్ఇలో ఒకశాతం నష్టంతో రూ.39.35 వద్ద ట్రేడవుతున్నాయి.

# 'సహారాపై కేసు కొనసాగిస్తున్నాం: సెబి

**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశంలో సహారా గ్రూప్ అంటే దాదాపు అందరికీ తెలిసే ఉంటుంది. దశాబ్దం కిందట అనేక మంది సామాన్య కుటుంబాలు సైతం చిన్న మొత్తంలో తమ డబ్బును దాచుకున్న వేల కోట్ల విలువైన కంపెనీ ఇది. ఫైనాన్స్ నుంచి రియల్టీ వరకు అనేక వ్యాపారాలను ఇది నిర్వహించింది. తాజాగా కంపెనీ వ్యవస్థాపకుడు సుబ్రతా రాయ్ చాలా కాలం ఆరోగ్య సమస్యలతో బాధపడి ఇటీవల మరణించిన విషయం విదితమే. అయితే సుబ్రతా రాయ్ మరణ తర్వాత కేపిటల్ మార్కెట్ల రెగ్యులేటరీ సంస్థ సెబి సహారా గ్రూప్‌పై కేసును కొనసాగిస్తోంది. ఈ కేసు ఒక ఎంటిటి ప్రవర్తనకు సంబంధించినదంటూ ఫిక్కీ ఈవెంట్‌లో విలేకరులతో మాట్లాడుతూ సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ మాధబి పూరీ బుచ్ స్పష్టం చేశారు. ఎవరైనా జీవించి ఉన్నా లేక మరణించినా కేసు కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. సెప్టెంబర్ 30, 2009న సహారాగ్రూప్ కంపెనీ ప్రైమ్ సిటీ ఐపిఒ కోసం సెబి వద్ద ముసాయిదాను దాఖలు చేసింది. అయితే ఇందులో రియల్‌ఎస్టేట్, హౌసింగ్ కంపెనీల నిధుల సేకరణ ప్రక్రియలో సెబి లోపాలను



గుర్తించింది.

ఇదే క్రమంలో డిసెంబరు 25, 2009, జనవరి 2010న రెండు కంపెనీలు పూర్తిగా కన్వర్టబుల్ డిబెంచర్ల ద్వారా డబ్బును సేకరిస్తున్నట్లు సెబి ఫిర్యాదులను అందుకుంది. దీని ద్వారా కంపెనీ దేశవ్యాప్తంగా 2.5 కోట్ల మంది నుంచి సుమారు రూ.24వేల కోట్లను సేకరించినట్లు సెబీకి తెలిసింది. అసలు బాండ్లను జారీచేసేందుకు సహారా సంస్థ సెబి నుంచి తగిన అనుమతులు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించింది. విషయం సుప్రీంకోర్టుకు చేరుకోవడంతో 2012లో ఇన్వెస్టర్ల వివరాలను సెబీకి ఇవ్వాలని అలాగే ప్రజల నుంచి సేకరించిన మొత్తాన్ని 15శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలని కోర్టు సహారా యాజమాన్యాన్ని ఆదేశించింది. దీంతో 2013లో సహారా మొత్తం 127 ట్రక్కుల్లో ఒఎఫ్‌సిడి పత్రాలను సెబీకి పంపింది. దీంతో అప్పట్లో ముంబైలో శివార్లలో ట్రాఫిక్ జామ్ అయింది. ఆ తర్వాత ఫిబ్రవరి 28, 2014లో ఇన్వెస్టర్లకు రూ.24,400 కోట్లను తిరిగిచెల్లించాలని సుప్రీంకోర్టు సుబ్రతారాయ్‌కి సూచించింది. అప్పటి నుంచి కేసు కొనసాగుతూనే ఉంది.

# వాణిజ్యం

## టాటా టెక్ ఐపిఒ వివరాలు..

**ముంబై, నవంబరు 16:** ఇన్వెస్టర్లు ఆసక్తి ఎదురు చూస్తున్న టాటా టెక్ ఐపిఒ పూర్తి వివరాలు వెల్లడయ్యాయి. నవంబరు 22న ప్రారంభం కానున్న ఈ పబ్లిక్ ఇష్యూ 24న ముగియనున్నట్లు ఆ కంపెనీ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా ధరల శ్రేణి, కనీస పెట్టుబడి సహా ఇతర కీలక సమాచారాన్ని వెల్లడించింది. ఐపిఒలో ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.475-500గా నిర్ణయించింది. ఈ లెక్కన అత్యధిక ధర వద్ద కంపెనీ రూ.3,042 కోట్లు సమీకరించింది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 30 షేర్లను కొనాలని నిబంధన విధించింది. దీని ప్రకారం గరిష్ఠ ధర కనీసం రూ.15వేలు పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో 6.08కోట్ల షేర్లను టాటా టెక్ అందుబాటులో ఉంచుతోంది. ఇది కంపెనీ పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ కేపిటల్‌లో 15శాతానికి సమానం. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా టాటా మోటార్స్ తమ వాటాలో 11.4శాతాన్ని ఉపసంహరించుకుంటోంది. అదనంగా ఆల్ఫా టిసి హోల్డింగ్స్ 2.4శాతం, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్-1 1.2శాతం వాటాలను విక్రయిస్తున్నాయి. ఐపిఒ పరిమాణాన్ని గణనీయంగా తగ్గించారు. తొలుత 9.57కోట్ల షేర్లను విక్రయించాలనుకున్నారు. కానీ దాన్ని తాజాగా 6.08కోట్లకు కుదించారు. ఈ ఐపిఒ పూర్తిగా 'ఆఫర్ ఫర్ సేల్ ప్రాతిపదికన జరుగుతున్న నేపథ్యంలో సమీకరించిన నిధులు కంపెనీకి చెందబోవు. ఈ ఐపిఒలో 10శాతం వాటాను ప్రత్యేకంగా టాటా మోటార్స్ వాటాదారుల కోసం రిజర్వ్ చేశారు. 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ను పబ్లిక్ ఇష్యూకు తీసుకొచ్చిన టాటా గ్రూప్ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ మరో సంస్థను ఐపిఒకు తీసుకురావడం ఇదే. కంపెనీకి 18 అంతర్జాతీయ డెలివరీ కేంద్రాలున్నాయి. దాదాపు 11 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇంజినీరింగ్, పరిశోధన-అభివృద్ధి సేవలు, డిజిటల్ ఎంటర్‌ప్రైజ్ సర్వీసెస్(డిఇఎస్), ఎడ్యుకేషన్ ఆఫరింగ్స్, వాల్యూ యాడెడ్ రీసెల్లింగ్ అండ్ ఐప్రోడక్ట్స్ ఆఫరింగ్స్ విభాగాల్లో వ్యాపారాలున్నాయి. టాటా మోటార్స్, జాగ్వార్ ల్యాండ్ రోవర్ సహా టాటా గ్రూప్‌లోని ఇతర సంస్థలకు ఇది ప్రధానంగా సేవలందిస్తోంది. టిపిజి క్లైమేట్ తొమ్మిది శాతం వాటా కొనుగోలు చేసిన సమయంలో టాటా టెక్ విలువను చివరిసారి రూ.16,300 కోట్లుగా అంచనా వేశారు. 2022 డిసెంబరుతో ముగిసిన తొమ్మిది నెలల వ్యవధిలో వార్షిక ప్రాతిపదికన కంపెనీ ఆదాయం 15శాతం పెరిగి రూ.3,052 కోట్లకు చేరింది. నికర లాభం రూ.407 కోట్లుగా నమోదైంది.


# తగ్గిన కమర్షియల్ సిలిండర్ ధర

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ఢిల్లీతో సహా నాలుగు మెట్రో నగరాల్లో వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధరల్లో ప్రభుత్వ చమురు కంపెనీలు పెద్ద కోత విధించాయి. దీంతో నవంబరు 16 నుంచి దేశవ్యాప్తంగా తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలు అమల్లోకి వచ్చాయి. దేశంలోని చమురు కంపెనీలు కమర్షియల్ 19 కేజీల సిలిండర్ ధరను రూ.57.50 మేర తగ్గించాయి. ఢిల్లీలో రూ.1775.50, కోల్‌కతాలో రూ.1885.50, ముంబైలో రూ.1728, చెన్నైలో రూ.1942గా కొనసాగుతున్నాయి. తాజా గ్యాస్ ధరల తగ్గింపు కొన్ని కంపెనీల షేర్లను పెంచాయి. వీటిని పరిశీలిస్తే, జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్, రెస్టారెంట్ బ్రాండ్స్, దేవయాని ఇంటర్నేషనల్, సఫైర్ ఫుడ్స్, స్పెషాలిటీ రెస్టారెంట్స్, కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ షేర్లు 3-20 శాతం వరకు లాభపడ్డాయి. ఇదే క్రమంలో చాలెట్ హోటల్స్, హెచ్‌ఎల్‌వి, టిజిబి బాంక్వెట్స్, ఒరియంటల్ హోటల్స్ వంటి హోటల్ స్టాక్‌లు 1-2 శాతం పెరగ్గా, ఇఐసి, మహీంద్రా హాలిడేస్, లెమన్ ట్రీ, ఇండియన్ హోటల్స్ 0.9శాతం వరకు క్షీణించాయి. తాజా నిర్ణయం తర్వాత చమురుకంపెనీల షేర్లు హెచ్‌పిసిఎల్2.1శాతం పెరిగి రూ.400.5కి చేరగా, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ స్టాక్ ధర 4.1శాతం పెరిగి 52 రూపాయలకి చేరుకుంది.




# రోక్స్ హైటెక్ లిమిటెడ్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, నవంబరు 16:** రోక్స్ హైటెక్ లిమిటెడ్ కంపెనీ ఐపిఒ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలోఒక్కో షేరు రూ.135ధర వద్ద మార్కెట్లోకి అరంగేట్రం చేసింది. వాస్తవానికి సబ్‌స్క్రిప్షన్ కోసం కంపెనీ షేర్ ప్రైస్ బ్యాండ్ రూ.80.83గా ప్రకటించింది. అయితే ప్రీమియం రేటు వద్ద ఐపిఒ లిస్టింగ్ జరగటంతో ఒక్కో షేరుపై ఇన్వెస్టర్లు 62.65శాతం లాభాన్ని క్షణాల్లో అందుకున్నారు. ఐపిఒ లిస్టింగ్ జరిగిన కొన్ని నిమిషాల్లోనే షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌కు చేరాయి. ఆ తర్వాత కంపెనీ షేరు ధర రూ.141.75 స్థాయికి చేరుకుంది. ఐపిఒ మూడు రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో 292 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. మూడవ రోజుల అంటే నవంబరు 9న రాక్స్ హైటెక్ లిమిటెడ్ ఐపిఒ మొత్తం 214.44 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది. ఈ క్రమంలో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల విభాగంలో 366.86 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. నవంబరు 7 నుంచి 9 వరకు తెరచి ఉన్న ఐపిఒలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి పరిమాణాన్ని 1600 షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. దీని కోసం ఇన్వెస్టర్లు కనీసం రూ.1,32,800 వెచ్చించారు. అలాగే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.13.12 కోట్లను సమీకరించింది. ఐపిఒలో కంపెనీ 60.18లక్షల తాజా ఈక్విటీ షేర్లతో పాటు 5.47 లక్షల ఆఫర్ ఫర్ సేల్ షేర్లను విక్రయించింది.



# రెండో రోజూ స్టాక్ సూచీలకు లాభాలే..

**ముంబై, నవంబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ మొదలు పెట్టిన మార్కెట్లు, కాసేపటికే పుంజుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 306.55 పాయింట్లు లాభపడి 65,982.48 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89.75 పాయింట్లు లాభపడి 19,765.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.23 వద్ద నిలిచింది. టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, టాటా మోటార్స్, టైటాన్‌కంపెనీ, సన్‌ఫార్మా, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ, జెఎస్ డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి.



# టిసిఎస్ అనైతిక పద్ధతులపై 'నైట్స్' ఫైర్

**ముంబై, నవంబరు 16:** దేశంలో టిసిఎస్ అత్యధిక సంఖ్యలో ఉద్యోగులకు ఉపాధిని కల్పిస్తూ అతిపెద్ద టెక్ సేవల కంపెనీగా అవతరించిన విషయం విదితమే. అయితే కంపెనీ అనైతిక పద్ధతులను అవలంభిస్తోందంటూ ఐటి ఉద్యోగుల సంఘం (నైట్స్) ఆరోపిస్తోంది. టెక్ దిగ్గజం టిసిఎస్ 2వేల మందికిపైగా ఉద్యోగులను సరైన నోటీసులు లేదా సంప్రదింపులు లేకుండానే వివిధ నగరాలకు బదిలీ చేసిందంటూ ఐటి ఉద్యోగుల సంఘం పేర్కొంది. వారిని బలవంతం చేస్తోందని, దీనివల్ల ఉద్యోగుల కుటుంబాలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని 180కి పైగా ఫిర్యాదులు అందుకున్నట్లు నైట్స్ ప్రకటించింది. ఇది సరైన పద్ధతి కాదని అనైతిక బదిలీ పద్ధతులను టిసిఎస్ అవలంభిస్తోందంటూ కార్మిక మంత్రిత్వ శాఖను ఆశ్రయించింది. బదిలీ ఆదేశాలను పాటించడంలో వైఫల్యం క్రమశిక్షణా చర్యలకు దారితీస్తుందని నైట్స్ ఆందోళన వ్యక్తం చేసింది. టిసిఎస్ చర్యలపై దర్యాప్తు చేయాలని, అటువంటి అనైతిక పద్ధతుల నుంచి టెక్ ఉద్యోగులను రక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక అండ్ ఉపాధి మంత్రిత్వ శాఖను నైట్స్ అధ్యక్షుడు హర్‌ప్రీత్ సింగ్ సలుజా కోరారు. టిసిఎస్ తన ఉద్యోగులను అనవసర ఇబ్బందులకు గురిచేస్తోందని, వారి హక్కులను ఉల్లంఘిస్తోందని పేర్కొంది. టిసిఎస్ బదిలీ విధానాలు కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నాయో లేదో కార్మిక మంత్రిత్వ శాఖ నిర్ధారించాలని ఐటి ఉద్యోగుల సంఘం కోరింది. అలాగే అనైతిక బదిలీ పద్ధతుల నుంచి ఐటి ఉద్యోగులను రక్షించడానికి కొత్త విధానాలు, నిబంధనలను రూపొందించాలని మేము మంత్రిత్వ శాఖను అభ్యర్థించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.